జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

94402 31967



రంగారెడ్డి | మంగళవారం 8 సెప్టెంబర్ 2026 | సంపుటి : 17 | సంచిక : 64 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail : prajajyothidaily@gmail.com


## కేటీఆర్, హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డిల అరెస్టులపై షాబాద్‌లో భగ్గుమన్న బీఆర్ఎస్



అవినాష్‌రెడ్డి ఆధ్వర్యంలో మహా ధర్నా.. రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో

అవినాష్‌రెడ్డి ఆధ్వర్యంలో కదం తొక్కిన బీఆర్ఎస్ శ్రేణులు

## నేర్చుకోవడం ఎప్పుడూ నిత్య నూతనంగా ఉంటుంది




శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 07 (ప్రజాజ్యోతి): భారత్ లోని వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన మిమ్మల్ని చూస్తుంటే భిన్నత్వంలోనే ఏకత్వం లాగా,భాషలు వేరైనప్పటికీ భారత్ ఒక్కటే అనే గొప్ప భావం కలుగుతుందని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ కల్నల్ హర్ పాల్ సింగ్ గ్రేవల్ అన్నారు.కాలేజ్ లోని సివిల్ ట్రాన్స్ పోర్టేషన్,పవర్ అండ్ ఎనర్జీ, మేనేజిమెంట్ అండ్ టెక్నాలజీ,ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ,వాటర్ రిసోర్సెస్ డెవలప్మెంట్, ఫాకల్టీ డెవలప్మెంట్ విభాగాలు ఏర్పాటు చేసిన వివిధ ఇంజనీరింగ్ సంబంధింత ట్రైనింగ్ కార్యక్రమాల శిక్షణ కోసం ఉత్తర,దక్షిణ రాష్ట్రాల అభర్థులే కాకుండా,మధ్య, తూర్పు,పడమర,నార్త్ ఈస్టర్న్ స్టేట్స్ నుండి వచ్చిన 235 మంది అభ్యర్థుల శిక్షణ కార్యక్రమాన్ని కల్నల్ హెచ్.ఎస్.గ్రేవల్ సోమవారం 7

## ప్రజాపాలన పేరు తో రాక్షస పాలన

కాంగ్రెస్ సర్కారు గద్దె దిగాలి

ఉప్పల్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు

ప్రజావాణిలో ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కు నిరసన పత్రం




కాంగ్రెస్ సర్కారు గద్దె దిగాలి

ఉప్పల్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు

ప్రజావాణిలో ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కు నిరసన పత్రం




## తెలంగాణలో 1000 రోజుల కాంగ్రెస్ ప్రజా పాలన

సంక్షేమం -- అభివృద్ధి -- సామాజిక న్యాయం

గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 1000 రోజుల పాలనను విజయవంతంగా పూర్తి చేసుకుంది. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, రైతులు, మహిళలు, యువత, పేదలు మరియు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రజా పాలన కొనసాగుతోంది.

ఈ 1000 రోజులలో ముఖ్యమైన విజయాలు: మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం --- 335 కోట్లకు పైగా ప్రయాణాలు 53 లక్షలకు పైగా కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ దాదాపు 43 లక్షల కుటుంబాలకు ?500కే గ్యాస్ సిలిండర్ 25 లక్షలకు పైగా రైతు కుటుంబాలకు ?2 లక్షల వరకు రుణమాఫీ రైతు భరోసా కింద ?36 వేల కోట్లకు పైగా పెట్టుబడి సహాయం సన్నబియ్యానికి క్వింటాల్‌కు ?500 బోనస్ పేదలకు కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఆరోగ్యశ్రీ వైద్యసాయ పరిమితి ?10 లక్షలకు పెంపు యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు, ఉపాధి అవకాశాల కల్పనమహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, ఆర్థిక ప్రోత్సాహం ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42% రిజర్వేషన్ల సాధనకు చర్యలు

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు

మూసీ పునరుజ్జీవనం, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్, ఫ్యూచర్ సిటీ వంటి భారీ అభివృద్ధి ప్రణాళికలు

రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షిస్తూ ఉపాధి, పారిశ్రామిక అభివృద్ధికి బలమైన పునాది

ఇవి కేవలం 1000 రోజుల విజయాలు మాత్రమే కాదు...

ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ఇందిరమ్మ రాజ్యానికి బలమైన అడుగులు.

ప్రజల కోసం -- ప్రజల మధ్య -- ప్రజల పాలన

ఇదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంకల్పం!




## నార్సింగి సర్కిల్ పరిధిలో అక్రమ వెంచర్‌పై మున్సిపల్ కొరడా

111 జీవో కు విరుద్ధంగా వెలిసిన అక్రమ వెంచర్ ను బిసిబిలతో కూల్చివేత

నిబంధనలకు విరుద్ధంగా వెంచర్ నిర్మాణం చేస్తే చర్యలు కఠిన చర్యలు తప్పవు

నార్సింగి సర్కిల్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ ప్రసీద



రాజేంద్రనగర్, సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి) 111 జీవో పరిధిలో అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన భారీ వెంచర్ను నార్సింగి టౌన్ ప్లానింగ్ అధికారులు సోమవారం జెసిబి లతో కూల్చివేశారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నార్సింగ్ సర్కిల్ సర్కిల్ పరిధిలోని జన్వాడ గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా, నాలా కన్వర్షన్ చేయకుండా కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు వెంచర్ ఏర్పాటు చేసి అందులో నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ కనెక్షన్లు తీసుకొని వీధి దీపాలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా భారీగా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను పొందుపరిచారు. చాలా నెలలుగా ఈ తతంగం నడుస్తున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. సోమవారం సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నార్సింగి టౌన్ ప్లానింగ్ అధికారులు జేసీబీలతో వెంచర్ను ధ్వంసం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా తిరిగి పనులు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఏసీపీ ప్రసీద, టౌన్ ప్లానింగ్ టీపీఎస్ రమేష్ హెచ్చరించారు.

# క్యాన్సర్ చికిత్సలో విప్లవాత్మక మార్పులు

**రోబోటిక్ ఫ్లోరోసిన్స్ గైడెడ్ టెక్నాలజీ తో క్యాన్సర్‌కు చెక్**

**యశోద హాస్పిటల్ అంకాలజిస్ట్ డాక్టర్ రాజేష్ గౌడ్**




**రాజేంద్రనగర్ సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి)** ఈ మధ్యకాలంలో క్యాన్సర్ అందరిని పట్టిపీడిస్తున్న మహమ్మారిగా మారిందని, అయితే ప్రస్తుతం క్యాన్సర్ చికిత్సలో అనేక మార్పులు వచ్చాయని ప్రముఖ ఆంకాలజిస్ట్ యశోద హాస్పిటల్ డాక్టర్ రాజేష్ గౌడ్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ జిహెచ్ఎంసి పరిధిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో క్యాన్సర్ పై ప్రజలకు అవగాహన బాగా పెరిగిందని, ఇప్పుడు వచ్చిన అడ్వాన్స్డ్ టెక్నాలజీతో క్యాన్సర్ వచ్చినా పూర్తిగా నయం చేయవచ్చు అన్నారు. అలాంటి టెక్నాలజీని రోబోటిక్ క్లోరోసెన్స్ గైడెడ్ అంటారు. రోబోటిక్ సర్జరీ అంటే అందరూ రోబోనే సర్జరీ చేస్తుందని అనుకుంటారు. కానీ రోబో సహాయంతో డాక్టర్ చేసే సర్జరీ నే రోబోటిక్ సర్జరీ అంటారు. గతంలో ఆపరేషన్ అంటే పెద్ద కటింగ్ ఉండేది కానీ ఇప్పుడు 8 మిల్లి మీటర్ రంధ్రం వేసి ఇన్‌ట్రూమెంట్‌ను లోపలికి పంపి కెమెరా ద్వారా చూస్తూ సర్జరీ చేస్తున్నాం. దీనివల్ల ట్యూమర్ ఎక్కడ వరకు స్ప్రెడ్ అయ్యిందో స్పష్టంగా తెలుస్తుంది.

గర్భాశయ క్యాన్సర్ గతంలో సర్జరీ తర్వాత వారం రోజులు విశ్రాంతి నెల రోజులు బరువు ఎత్తకూడదని నిబంధన ఉండేది. ఇప్పుడు ఉదయం సర్జరీ చేస్తే సాయంత్రానికి డిశ్చార్జ్ చేస్తున్నాం అన్నారు. పెద్దపేగు క్యాన్సర్ గతంలో పేగును బయటకు తీసి డైవర్షన్ పైప్ వేసేవారు ఇప్పుడు ఎక్కడి వరకు స్ప్రెడ్ అయిందో అక్కడ మాత్రమే సర్జరీ చేస్తే సరిపోతుంది. కిడ్నీ క్యాన్సర్ గతంలో క్యాన్సర్ వస్తే కిడ్నీ మొత్తం తీసేవారు ఇప్పుడు అల్ట్రాసౌండ్ సహాయంతో ఎక్కడ వరకు స్ప్రెడ్ అయిందో గుర్తించి రోబోటిక్ సర్జరీ ద్వారా ఆ భాగాన్ని మాత్రమే తొలగిస్తున్నాం. శరీరంలోని ఇతర భాగాలకు ఇబ్బంది కలగకుండా ఎక్కడైతే క్యాన్సర్ ఉందో దాన్ని మాత్రమే తొలగించే అవకాశం రోబోటిక్ సర్జరీతో ఉందని డాక్టర్ రాజేష్ గౌడ్ వివరించారు.

# సుల్తాన్ పల్లి గ్రామ అభివృద్ధికి కృషి

**సుల్తాన్ పల్లి సర్పంచ్ ఎలుగని ప్రభాకర్ గౌడ్**

**సుల్తాన్ పల్లి కెబి దొడ్డి గ్రామంలో కోటి రూపాయల నిధితో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్ పనులను ప్రారంభించిన సర్పంచ్ ఎలుగని ప్రభాకర్ గౌడ్**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి)** సుల్తాన్ పల్లి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని సుల్తాన్ పల్లి గ్రామ సర్పంచ్ ఎలుగుని ప్రభాకర్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం సుల్తాన్ పల్లి కెబి దొడ్డి గ్రామంలో కోటి రూపాయల నిధులతో నూతనంగా ఏర్పాటు చేసే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్డుపరులకు సోమవారం గ్రామ సర్పంచ్ ఎలుగని ప్రభాకర్ గౌడ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారం తో గ్రామంలో కోటి రూపాయలతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేసి పారిశుధ్య నిర్వహణకు బలోపేతం చేయడం, ప్రజలకు మెరుగైన అర్హత సౌకర్యాలు కల్పించాలని లక్ష్యంగా ఈ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ గ్రామ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామని, ఇంకా గ్రామంలో మిగిలి ఉన్న పనులను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో మరిన్ని నిధులు తీసుకువచ్చి అంచలంచలుగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ దండు ఇస్తారి, ఉప సర్పంచ్ దండు శివకుమార్, వార్డు సభ్యులు మనీషా, జనార్ధన్, బలవంత రెడ్డి,బెగరి జగన్, నర్సింగ్, స్వప్న సిద్దయ్య, సుమిత్ర మల్లికార్జున్, గ్రామ నాయకులు ఆగిరెడ్డి, సిద్ధిక్, రాజు, నరసింహ, పోచయ్య, బాలరాజ్, శీను, సాయి, రవి, పంచాయతీ కార్యదర్శి, కారోబార్ తదితరులు పాల్గొన్నారు.సుల్తాన్ పల్లి గ్రామ అభివృద్ధికి కృషి

సుల్తాన్ పల్లి సర్పంచ్ ఎలుగని ప్రభాకర్ గౌడ్
సుల్తాన్ పల్లి కెబి దొడ్డి గ్రామంలో కోటి రూపాయల నిధితో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్ పనులను ప్రారంభించిన సర్పంచ్ ఎలుగని ప్రభాకర్ గౌడ్
రాజేంద్రనగర్, సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి) సుల్తాన్ పల్లి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని సుల్తాన్ పల్లి గ్రామ సర్పంచ్ ఎలుగుని ప్రభాకర్ గౌడ్ అన్నారు.
రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం సుల్తాన్ పల్లి కెబి దొడ్డి గ్రామంలో కోటి రూపాయల నిధులతో నూతనంగా ఏర్పాటు చేసే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్డుపరులకు సోమవారం గ్రామ సర్పంచ్ ఎలుగని ప్రభాకర్ గౌడ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారం తో గ్రామంలో కోటి రూపాయలతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేసి పారిశుధ్య నిర్వహణకు బలోపేతం చేయడం, ప్రజలకు మెరుగైన అర్హత సౌకర్యాలు కల్పించాలని లక్ష్యంగా ఈ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ గ్రామ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామని, ఇంకా గ్రామంలో మిగిలి ఉన్న పనులను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో మరిన్ని నిధులు తీసుకువచ్చి అంచలంచలుగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ దండు ఇస్తారి, ఉప సర్పంచ్ దండు శివకుమార్, వార్డు సభ్యులు మనీషా, జనార్ధన్, బలవంత రెడ్డి,బెగరి జగన్, నర్సింగ్, స్వప్న సిద్దయ్య, సుమిత్ర మల్లికార్జున్, గ్రామ నాయకులు ఆగిరెడ్డి, సిద్ధిక్, రాజు, నరసింహ, పోచయ్య, బాలరాజ్, శీను, సాయి, రవి, పంచాయతీ కార్యదర్శి, కారోబార్ తదితరులు పాల్గొన్నారు.

# నేర్చుకోవడం ఎప్పుడూ నిత్య నూతనంగా ఉంటుంది

**శిక్షణార్థులకు ఎస్కీ డైరెక్టర్ కల్నల్ హర్ పాల్ సింగ్ ఉద్బోధ**





**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 07 (ప్రజాజ్యోతి):** భారత్ లోని వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన మిమ్మల్ని చూస్తుంటే భిన్నత్వంలోనే ఏకత్వం లాగా,భాషలు వేరైనప్పటికీ భారత్ ఒక్కటే అనే గొప్ప భావం కలుగుతుందని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ కల్నల్ హర్ పాల్ సింగ్ గ్రేవల్ అన్నారు.కాలేజ్ లోని సివిల్ ట్రాన్స్ పోర్టేషన్,పవర్ అండ్ ఎనర్జీ, మేనేజిమెంట్ అండ్ టెక్నాలజీ,ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ,వాటర్ రిసోర్సెస్ డెవలప్మెంట్, ఫాకల్టీ డెవలప్మెంట్ విభాగాలు ఏర్పాటు చేసిన వివిధ ఇంజనీరింగ్ సంబంధింత ట్రైనింగ్ కార్యక్రమాల శిక్షణ కోసం ఉత్తర,దక్షిణ రాష్ట్రాల అభ్యర్థులే కాకుండా,మధ్య, తూర్పు,పడమర,నార్త్ ఈస్టర్న్ స్టేట్స్ నుండి వచ్చిన 235 మంది అభ్యర్థుల శిక్షణ కార్యక్రమాన్ని కల్నల్ హెచ్.ఎస్.గ్రేవల్ సోమవారం 7 సెప్టెంబర్, 2026న ఎస్కీలో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ట్రైనింగ్ అనేది నిత్య నూతనంగా ఉంటుందన్నారు. సర్వీసులో ఎంత నేర్చుకున్నప్పటికీ, నేర్చుకోవాల్సింది ఇంకా ఎంతో మిగిలి ఉంటుందని,సుదూర ప్రాంతాల నుండి వచ్చిన మీ అందరికీ బోధనలో మూడు నాలుగు దశాబ్దాల అనుభవం వున్న సుశిక్షితులైన ఫ్యాకల్టీ అందించే పాఠాలు మీ భవిష్యత్ సర్వీసులో బాగా తోడ్పడతాయన్నారు.ఎస్కీ గత నలభై అయిదేళ్లుగా నడుస్తున్న ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ గా ఏసియా లోనే గుర్తింపు పొందిన సంస్థ అన్నారు.ట్రైనింగ్ సమయం కాకుండా, శిక్షణార్థులు మిగితా సమయంలో హైదరాబాద్ నగర వైభవాన్ని చూడవచ్చున్నారు కల్నల్ గ్రేవల్. భారతదేశంలో వందల ఏళ్ల చరిత్ర కలిగిన హైదరాబాద్ నగరంలో గోల్కొండ,చార్మినార్ తో పాటుగా చూడాల్సిన ప్రదేశాలు మరెన్నో ఉన్నాయని,టెక్నాలజీ, బ్యాంకింగ్,ఫైనాన్స్, హెల్త్ లైఫ్ సైన్సెస్ కు సంబంధిశీచి సుమారు అయిదువందల గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్స్ హైదరాబాద్ లోవున్నాయని,లక్షలాది మంది ఉద్యోగులు పనిచేస్తున్న ఈ కంపనీలను సందర్శించడం లేదా తెలుసుకోవడం చేయవచ్చున్నారు.ముత్యాల నగరంగా ప్రసిద్ధి చెందిన హైదరాబాద్ నగరం బిరియాని వంటకాలకు కూడా ప్రసిద్ధి చెందిన నగరమని, అద్భుతమైన హోటల్స్ అండ్ రెస్టారెంట్స్,సైట్ సీయింగ్స్ హైదరాబాద్ లో ఉన్నాయని, కుటుంబాలతో వచ్చినవారు ఎంజాయ్ చేయవచ్చున్నారు. సోమవారం ప్రారంభమైన శిక్షణ కార్యక్రమాలు శుక్రవారం వరకు కొనసాగుతాయి. ఢిల్లీలోని నేషనల్ రూరల్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవెలప్మెంట్ ఏజన్సీ నుండి హాజరైన అభ్యర్థులకు కనస్ట్రక్షన్ ఆఫ్ లాంగ్ స్పాన్ బ్రిడ్జెస్ ప్లానింగ్ అండ్ డిజైన్స్,కొండప్రాంతాలైన మిజోరాం,నాగాలాండ్ రాష్ట్రాల నుండి హాజరైన అభ్యర్థులకు కనస్ట్రక్షన్ ఆఫ్ బ్రిడ్జెస్ ఇన్ హిల్ ఎరియాస్ అండ్ ఛాలెంజెస్,మధ్య ప్రదేశ్ పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంట్ నుండి హాజరైన వారికీ మెడికల్ గ్యాస్ పైప్ లైన్ సిస్టమ్,క్వాలిటీ ఆఫ్ పవర్ అండ్ హార్మోనిక్స్ తో పాటుగా, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుండి హాజరైన అభ్యర్థులకు అడ్వాన్సడ్ మీటరింగ్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ పవర్ సిస్టం ప్రొటెక్షన్,ఢిల్లీలోని డిపార్టుమెంటు ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ నుండి హాజరైన అభ్యర్థులకు క్వాంటమ్ కంప్యూటింగ్ అప్లికేషన్స్, కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ కార్యాలయాల్లో పనిచేస్తున్న వారికి ప్రాజెక్ట్ పనుల్లో ప్రిపరేషన్ ఆఫ్ ఎస్టిమేట్స్ అండ్ డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్ ప్రాధాన్యత,ఐటీ రంగంలోని వారికి రిపోర్ట్ జనరేషన్ లో అడ్వాన్సుడ్ ఎక్సెల్ అండ్ ఎనలైటిక్స్ పై ఈ శిక్షణా కార్యక్రమాలు వచ్చే అయిదురోజులుంటాయని ఇక్కడ నేర్చుకున్న అడ్వాన్సుడ్ లెర్నీశీ గ్ బాగా ఉపయోగించుకోవని కల్నల్ హర్ పాల సింగ్ అభ్యర్థులను కోరారు.కార్యక్రమంలో ప్రిన్సిపల్ డైరెక్టర్ ఆఫ్ కమర్షియల్ ఆడిట్, ఇండియన్ ఆడిట్ అండ్ అకౌంట్స్ సర్వీసెస్ కు చెందిన వి.ఎం.వి.నావెల్ కిషోర్ తో పాటుగా,ఎస్కీ వివిధ డివిజన్లకు చెందిన హెడ్స్ ఆఫ్ ది డిపార్టుమెంట్స్ డాక్టర్ వెంకట్ రెడ్డి, డాక్టర్ జ్యోతి,సాయి కోశోర్, డాక్టర్ భరత్,జి.నరేష్, ఎస్.ఏ కవిత,ఎం.సునీత, శ్రీకాంత్, కె.సరస్వతి,ఎం.భార్గవి,పి.జ్యోతి, కె. సౌమ్య,డాక్టర్ పి రాజారావు వివిధ ఫ్యాకల్టీలు, పలువురు అధికారులు హాజరైనారు.

## హెర్బల్‌లైఫ్ వెల్‌నెస్ సెంటర్ ప్రారంభించిన కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబరు 7 (ప్రజాజ్యోతి)** తుర్కయంజాల్ డివిజన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన హెర్బల్‌లైఫ్ న్యూట్రిషన్ వెల్‌నెస్ సెంటర్‌ను టీపీసీసీ ప్రచార కార్యదర్శి కొత్త కురుమ శివకుమార్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ వైస్ ప్రెసిడెంట్, తుర్కయంజాల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ, మేనేజింగ్ డైరెక్టర్ రావుల లింగంతో కలిసి ఆయన సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సెంటర్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మెరుగైన పోషకాహార, ఆరోగ్య అవగాహన సేవలు అందిస్తూ సెంటర్ విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నిర్వాహకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగి సర్కిల్ పరిధిలో అక్రమ వెంచర్ పై మున్సిపల్ కొరడా

**111 జీవో కు విరుద్ధంగా వెలిసిన అక్రమ వెంచర్ ను బిసిబిలతో కూల్చివేత**

**నిబంధనలకు విరుద్ధంగా వెంచర్ నిర్మాణం చేస్తే చర్యలు కఠిన చర్యలు తప్పవు**

**నార్సింగి సర్కిల్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ ప్రసీద**






**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి)** 111 జీవో పరిధిలో అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన భారీ వెంచర్ను నార్సింగి టౌన్ ప్లానింగ్ అధికారులు సోమవారం జెసిబి లతో కూల్చివేశారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నార్సింగ్ సర్కిల్ సర్కిల్ పరిధిలోని జన్వాడ గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా, నాలా కన్వర్షన్ చేయకుండా కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు వెంచర్ ఏర్పాటు చేసి అందులో నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ కనెక్షన్లు తీసుకొని వీధి దీపాలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా భారీగా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను పొందుపరిచారు. చాలా నెలలుగా ఈ తతంగం నడుస్తున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. సోమవారం సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నార్సింగి టౌన్ ప్లానింగ్ అధికారులు జేసీబీలతో వెంచర్ను ధ్వంసం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా తిరిగి పనులు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఏసీపీ ప్రసీద, టౌన్ ప్లానింగ్ టీపీఎస్ రమేష్ హెచ్చరించారు.

## కేఎల్‌హెచ్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం




**హైదరాబాద్, సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి) :** బాచుపల్లిలోని కేఎల్‌హెచ్ ప్రాంగణంలో కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయం నిర్వహించిన 'హైదరాబాద్ విభాగం, సంస్థల రంగ పూర్వ విద్యార్థుల సమ్మేళనం-2026'లో సుమారు 300 మంది పూర్వ విద్యార్థులు, సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి, పరిశోధనలు, ఆవిష్కరణలకు పూర్వ విద్యార్థులు సహకరించాలని నిఖిల కోనేరు పిలుపునిచ్చారు. వీసీ డా.జి.పార్థసారథి వర్మ, సహ వీసీ డా.ఎన్.వెంకటరామ్, అదనపు విద్యా విభాగ అధిపతి ఆచార్య హరి కిరణ్ వేగే, పూర్వ విద్యార్థుల సంబంధాల సంచాలకురాలు డా.కావ్య, కేఎల్‌హెచ్ బాచుపల్లి ప్రధానాచార్యులు డా.ఎల్.కోటేశ్వరరావు పరిశ్రమ-విద్యా అనుసంధానం, మార్గదర్శకత్వం, పరిశోధనలు, నియామకాలు, నైపుణ్యాభివృద్ధిపై వివరించారు. ఈ కార్యక్రమంలో కేఎల్‌హెచ్ అజీజ్‌నగర్ ప్రధానాచార్యులు డా.ఎ.రామకృష్ణ, ప్రపంచ వ్యాపార విద్యాలయ విభాగాధిపతి ఆచార్య ఆనంద్ బెతపూడి, పూర్వ విద్యార్థుల సంబంధాల సహాయ సంచాలకురాలు డా.కె.సోనీ, అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉప్పల్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అక్రమ అరెస్ట్

**ప్రజా సమస్యలపై నిరసన ప్రతిపక్ష పార్టీ నాయకుల అక్రమ అరెస్టులు**

**ఉప్పల్,సెప్టెంబర్7,ప్రజాజ్యోతి:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు "6" గ్యారెంటీలని "420" ఇచ్చి వెయ్యి రోజులైనా హామీలను నెరవేర్చకుండా ఈ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని నిరసన వ్యక్తం చేస్తే ప్రతిపక్ష పార్టీ నాయకులను అక్రమ అరెస్టులు చేసి కక్ష రాజకీయాలు చేస్తున్న ప్రభుత్వం. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి నిజమైన ప్రజాపాలన చేయాలి కానీ ఇలా ప్రజల పక్షాన, ప్రజా సమస్యలపై గలమెత్తిన నాయకులను అనగదొక్కాలనే ప్రయత్నం చేస్తే త్వరలోనే ప్రజలు తగిన బుద్ధి చెప్తారు .



# జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించిన

## తాడిబోయిన రామస్వామి





**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 07 (ప్రజాజ్యోతి):** జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి జ్యోతి ప్రదీపనం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య పిల్లలమర్రి రాములు,అధ్యక్షులు,తెలుగుశాఖ, హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం వారు విచ్చేసి శేరిలింగంపల్లి మండల పరిధిలో గల ప్రభుత్వ డిగ్రీ, జూనియర్,గురుకుల కళాశాలల మరియు జవహర్ నవోదయ విద్యాలయం, యూనివర్సిటీ ఆచార్యులు, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలు, ప్రాథమికోన్నత మరియు ప్రాథమిక పాఠశాలలలో పనిచేస్తున్న 35 మంది అధ్యాపకులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను (శాలువ, జ్ఞాపిక, పగిడి, తాంబూలాలు) వేదమంత్రాల నడుమ సాంప్రదాయ బద్ధంగా ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం బిల్డర్,సోషల్ వర్కర్ అయిన తూనిక రాఘవేంద్రరావు యు.వి రమణమూర్తి సౌజన్యంతో నిర్వహించడం జరిగింది. తదనంతరం ఆచార్య పిల్లలమర్రి రాములు మాట్లాడుతూ...ఈ సమాజంలో అత్యంత గౌరవప్రదమైన వృత్తి అధ్యాపక వృత్తి అని అన్నారు. అందుకే జన్మనిచ్చిన తల్లిదండ్రుల తరవాతి స్థానం గురువుదే అని పేర్కొన్నారు. గురువు తన శిష్యులలో చీకటి అనే అజ్ఞానాన్ని పారద్రోలి, జ్ఞానమనే జ్యోతిని వెలిగించి వారి ఉజ్వల భవిష్యత్తుకై నిరంతరం శ్రమిస్తుంటారు. మనిషి జీవించడానికి గాలి,నీరు,ఆహారం ఎంత అవసరమో విద్య కూడా అంతే ముఖ్యం అని పేర్కొన్నారు. దేశం అభివృద్ధి పథంలో పయనించడానికి,ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడటానికి విద్యయే ప్రధాన కారణం. ఈనాడు సమాజంలో వివిధ రంగాలలో ఉన్న ప్రముఖులందరూ కూడా గురువు అడుగుజాడలలో నడిచిన వారే. కేవలం పాఠ్య పుస్తకాలలోని పాఠాలే కాకుండా క్రమశిక్షణ, మానవతా,నైతిక విలువలు పెంపొందించడం, ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించి వారి సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం పాటు పడతాడు గురువు. ప్రతి సంవత్సరం మన దేశంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటాము. సెప్టెంబరు 5వ తేదీన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం. రాధాకృష్ణన్ రాజకీయ వేత్త, తత్వవేత్త,గొప్ప రాజనీతిజ్ఞుడు, రచయిత విద్యావేత్త అని కొనియాడారు. ఆయన భారతీయ తాత్విక చింతనలో పాశ్చాత్య తత్వాన్ని ప్రవేశపెట్టారని ప్రతీతి. ఆయన గౌరవార్థం ఆయన జన్మదినమైన సెప్టెంబరు 5న భారత ప్రభుత్వం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహిస్తూ ఉంది అని తెలిపారు. నేటి యువ అధ్యాపకులు రాధాకృష్ణన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని నూతన విద్యా విధానంలో వస్తున్నటువంటి మార్పులను క్షుణ్ణంగా అధ్యాయనం చేసి, ఆకళింపు చేసుకొని,సమాజంలో క్షేత్రస్థాయిలో వస్తున్న మార్పులను నిశితంగా గమనిస్తూ నూతన సాంకేతికతను అందిపుచ్చుకుని భావి భారత పౌరులు కాబోయే విద్యార్థిని, విద్యార్థులకు విలువలతో కూడిన గుణాత్మక విద్యను అందించి వారి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేసే సామాజిక బాధ్యత అధ్యాపకులదే. భారతీయ సనాతన విధానంలో గురుశిష్య బంధంలోని నైతికతను పరంపరాగతంగా కాపాడుకుంటూ రావాలి అని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్రరెడ్డి, మండల విద్యాధికారి వెంకటయ్య,రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు బసవలింగం, అధ్యాపకులు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అమ్మయ్య చౌదరి, వాణి సాంబశివరావు,ఉమా చంద్రశేఖర్, జి వి.రావు, బాలన్న, సుజాత, వీణ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలపై పోలీసుల దాడి అప్రజాస్వామికం

**కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల ఆగ్రహాన్ని ఆపలేరు**

**శేరిలింగంపల్లి ఉద్యమ నేత చిర్రా రవీందర్ యాదవ్ ధ్వజం**






**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 07 (ప్రజాజ్యోతి):** శాసనసభకు నల్లచొక్కాలతో హాజరైన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని శేరిలింగంపల్లి ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ తీవ్రంగా విమర్శించారు. పార్లమెంటుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నల్ల టీషర్ట్‌తో వెళ్లవచ్చని,రాష్ట్ర శాసనసభకు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నల్ల అంగీలతో వెళ్లకూడదా అని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై నిరసన తెలిపే ప్రతిపక్ష హక్కును ప్రభుత్వం అడ్డుకోవడం ప్రజాస్వామ్య విలువలను అవమానించడమేనన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడం చేతకాక బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అడ్డుకోవడం ద్వారా ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ముఖ్యంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి చీరను పోలీసులు లాగడం అత్యంత శోచనీయమని,పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు గాయాలు కావడం,వారు కిందపడే పరిస్థితి రావడం బాధాకరమన్నారు. పోలీసుల అత్యుత్సాహంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇది కేవలం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలపై జరిగిన అణచివేత కాదని, ప్రజాస్వామ్య విలువలు, ప్రతిపక్షాల హక్కులు, స్వేచ్ఛగా నిరసన తెలిపే రాజ్యాంగబద్ధ హక్కులపై జరిగిన దాడిగా చిర్రా రవీందర్ యాదవ్ అభివర్ణించారు. అధికారంలో ఉన్నప్పుడు ఒక న్యాయం,ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరో న్యాయం అనే ధోరణిని కాంగ్రెస్ ప్రభుత్వం విడనాడాలని హితవు పలికారు. నల్లచొక్కాలను పోలీసులు అడ్డుకోగలరేమో కానీ ప్రజల్లో పెరుగుతున్న ఆగ్రహాన్ని మాత్రం ఈ ప్రభుత్వం అడ్డుకోలేదని ఆయన హెచ్చరించారు. ప్రజా సమస్యలపై ప్రతిపక్షం చేసే నిరసనలను అణచివేయడం కాకుండా,ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజలకు సమాధానం చెప్పాలని చిర్రా రవీందర్ యాదవ్ డిమాండ్ చేశారు.

# బిఆర్ఎస్ ఎమ్మెల్యేల అరెస్ట్‌కు నిరసనగా నార్సింగిలో ధర్నా

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం**

**ఇచ్చిన హామీలు అమలు చేయలేక ప్రతిపక్ష ఎమ్మెల్యేపై దాడులు చేయడం హేయమైన చర్య**

**బిఆర్ఎస్ పార్టీ నార్సింగి సర్కిల్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి**





**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి)** ఇచ్చిన హామీలు అమలు చేయలేక ప్రతిపక్ష ఎమ్మెల్యేపై దాడులు చేయడం హేయమైన చర్య అని బిఆర్ఎస్ పార్టీ నార్సింగి సర్కిల్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ నార్సింగ్ సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా నియోజకవర్గం నార్సింగ్ చౌరస్తాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. అందులో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులను పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు బ్లాక్ టీ-షర్టులు ధరించి అసెంబ్లీ సమావేశాలకు హాజరైతే ప్రభుత్వానికి ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ పార్లమెంట్ సమావేశాలకు బ్లాక్ టీ-షర్ట్ ధరించి వెళితే ఒక నిబంధన, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు మరో నిబంధనా? అని ప్రభుత్వాన్ని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు, 420 హామీల పేరుతో ప్రజలను మోసం చేసిందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని, రాబోయే రోజుల్లో ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గుణపాఠం తప్పదు అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాజేందర్, మైనారిటీ అధ్యక్షుడు ముక్తార్, గణేష్ ముదిరాజ్, రవి యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, జె.సి. మహాలక్ష్మి, గణేష్ రెడ్డి, మైపాల్, అనిషా బేగం, అరుణ, కవితతో పాటు పలువురు మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారుల భవిష్యత్తుకు అండగా ఉంటా



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 7 ( ప్రజాజ్యోతి):** క్రీడాకారుల భవిష్యత్తుకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా తనవంతు సహకారం అందిస్తానని ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి హామీ ఇచ్చారు. వనస్థలిపురం స్కేటింగ్ రింక్‌కు చెందిన రోలర్ హాకీ, ఇన్‌లైన్ హాకీ క్రీడాకారుల తల్లిదండ్రులు సోమవారం ఎమ్మెల్యేను కలిసి తెలంగాణ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ల అఫిలియేషన్ సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. రెండు అసోసియేషన్లకు అఫిలియేషన్ నిలిచిపోవడంతో జాతీయ స్థాయి ఎంపికలు ఆలస్యమవుతున్నాయని, దీనివల్ల తమ పిల్లల క్రీడా భవిష్యత్తుపై ప్రభావం పడుతోందని తల్లిదండ్రులు ఎమ్మెల్యేకు వివరించారు. సమస్యను పరిష్కరించి క్రీడాకారులకు న్యాయం చేయాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఈ విషయాన్ని క్రీడల శాఖ మంత్రి శ్రీ హరి దృష్టికి తీసుకెళ్లి, రెండు అసోసియేషన్లను ఒకే వేదికపైకి తీసుకువచ్చి సమస్యకు పరిష్కారం చూపేందుకు కృషి చేస్తానని తెలిపారు. అసోసియేషన్లు ఏకతాటిపైకి రాకపోయినా, రాబోయే 64వ జాతీయ స్థాయి పోటీల్లో క్రీడాకారులకు ఎలాంటి నష్టం కలగకుండా ఆధ్వర్యంలో ట్రయల్స్ నిర్వహించేలా చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. క్రీడాకారుల భవిష్యత్తే తనకు మొదటి ప్రాధాన్యత అని, వారికి ఎలాంటి అన్యాయం జరగకుండా అండగా ఉంటానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. దీంతో తమ పిల్లల భవిష్యత్తుపై భరోసా కల్పించిన ఎమ్మెల్యేకు రోలర్ హాకీ, ఇన్‌లైన్ హాకీ క్రీడాకారుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టంగుటూరి నాగరాజు, కిరణ్‌కుమార్, సునీల్, ప్రియదర్శిని, దర్శిని, సుమ, స్నేహ, దీప్తి, హరిత, రజని, శివ, నరేష్, హరీష్, బాలరాజు, లింగారెడ్డి, మధు, హరి, చందన్, శరత్, రాఘవేంద్ర, సీనియర్ ప్లేయర్ ముస్తఫా, అహ్మద్, శివం, సౌరవ్ మాలిక్, సంతోష్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు శాపంగా మారిన కాంగ్రెస్ ప్రభుత్వం కైతాపురం జితేందర్




**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 07 (ప్రజాజ్యోతి):** సీఎం రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలన విద్యార్థులకు శాపంగా మారింది అని బీజేపీ అధ్యక్షులు హఫీజ్ పేట్ డివిజన్, కైతాపురం జితేందర్ అన్నారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడి చేయడం జరిగింది,పోలీసులు అరెస్ట్ చేసి బండ్లగూడ మరియు శాలిబండ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది,ఈ సందర్భంగా,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అజిత్ కుమార్ సేనాపతి ,హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ మాట్లాడుతూ...?15000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకుండా 40 లక్షల మంది తెలంగాణ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలి,ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి,ప్రశ్నించే గొంతులను నొక్కేయాలని చూస్తే ఊరుకునేది లేదు, విద్యార్థుల పక్షాన బిజెపి పోరాటం ఆగదు,అని అన్నారు.
ఈ అహంకార ప్రభుత్వ మెడలు వంచేదాకా వదిలిపెట్టే ప్రసక్తే లేదు,అని తెలిపారు.
అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ మదీనాగూడ డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, మాజీ కౌన్సిలర్ రమణయ్య,డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి మారెళ్ల వెంకటేశ్వర్లు ,బీజేపీ నాయకులు మోహన్ ముదిరాజ్,హరీష్ , గిరీష్,కరణ్,నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# 6 గ్యారంటీలు అమలు చేయాలని మున్సిపల్ కమిషనర్ సృజన కి వినతి పత్రం

## గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమ్మిరి శెట్టి సాయిబాబా





**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 07 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వ 6 గ్యారంటీలను ప్రజలకు వెంటనే అందేలా చర్యలు తీసుకోవాలని సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన కి వినతి పత్రం అందజేసిన గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా. నేడు సైబరాబాద్ మున్సిపల్ కమిషనరేట్ లో సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ శ్రీమతి శ్రీజన గారిని బిఆర్ఎస్ పార్టీ తరపున శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు,గచ్చిబౌలి డివిజన్ 105 మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు మహాలక్ష్మి, రైతు భరోసా,గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత పథకాలను శేరిలింగంపల్లి పరిధిలోని పేద, మధ్యతరగతి ప్రజలకు వెంటనే అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందడం లేదని, అధికారులు చొరవ తీసుకుని గ్రామ సభలు, వార్డు సభల ద్వారా అర్హులను గుర్తించి లబ్ధి చేకూర్చాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కమిషనర్ గారు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు,మాజీ కార్పొరేటర్ బొంబ నవత రెడ్డి,మారబోయిన రవి యాదవ్, సంగారెడ్డి,రోజా,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన పేరు తో రాక్షస పాలన

**కాంగ్రెస్ సర్కారు గద్దె దిగాలి**
**ఉప్పల్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు**
**ప్రజావాణిలో ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కు నిరసన పత్రం**





**ఉప్పల్,సెప్టెంబర్7,ప్రజాజ్యోతి** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచనల మేరకు సోమవారం ఉప్పల్ సర్కిల్ కార్యాలయం లో ఉప్పల్ చిల్కానగర్, రామంతపూర్,హబ్సిగూడ డివిజన్ ల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల తో కలిసి ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆనంద్ కు కాంగ్రెస్ ప్రభుత్వపు అమలు కానీ 420 హామీలను 6 గ్యారంటీలను (1000) వెయ్యి రోజుల దగా పై ప్రజావాణిలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం చిల్కానగర్ డివిజన్ జిహెచ్ఎంసి మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి, కాలేరు జై నవీన్,పిల్లి నాగరాజ్, జితేందర్ రెడ్డి మొదలగువారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 420 హామీలతో గద్దెనెక్కి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను మోసం చేయడమే కాకుండా ప్రజా పాలన పేరుతో నిరంకుశ పాలనను రాష్ట్రంలో కొనసాగిస్తూ పుట్టిన బిడ్డ నుండి ముసలి అవ్వ వరకు కెసిఆర్ ప్రభుత్వంలో ప్రజలకు లబ్ధి చేకూరిందో, రేవంత్ రెడ్డి అరాచక పాలనలో ప్రతి వర్గం ప్రతి ఒక్క రంగం నిరంకుశ పాలనకు అతలాకుతలం అవుతున్నారని అన్నారు, 420 హామీలతో 6 గ్యారంటీ ల పేరుతో గద్దెనెక్కిన అరాచక రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ రైతు బీమా, రైతు భరోసా ఎగ్గొట్టి రైతులను మోసం చేసిందని విద్యార్థులకు రెండు లక్షల ఉద్యోగాలు ప్రతి సంవత్సరం ఇస్తానని మోసం చేసి విద్యార్థులను మోసగించిందని, ఆడబిడ్డలకు నిరుద్యోగ భృతి 2500 ఇస్తానని విద్యార్థులకు ఉచితంగా స్కూటీలు ఇస్తామని, రూ 500 కే సిలిండర్ ఇస్తామని, 200 యూనిట్ల కరెంటు ఉచితంగా ఇస్తామని, కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ తో పాటు తులం బంగారం ఆడపడుచులకు ఇస్తానని, పెన్షన్ ని 2 వేల నుండి 4 వేల కు పెంచుతానని, వికలాంగులకు 4000 నుండి 6000 పెన్షన్ పెంచుతానని, కోటి మంది మహిళలను కోటేశ్వరులను చేస్తానని ,హైడ్రాతో హైదరాబాదు ను దోచుకు తిన్నారా అని, కొత్తగా 22ఖ జీవో తో రూపాయి రూపాయి కూడా పెట్టి కట్టుకున్న ఇండ్లను ఇండ్ల స్థలాలను ఆక్రమించు కునే యోచనతో పాలన ను సాగిస్తు న్నారని, ఎద్దేవా చేశారు,నోటికి వచ్చినన్ని హామీలను ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని 100 రోజులలో పూర్తి చేస్తానన్న చార్సోబీస్ హామీల ల్లో వెయ్యి రోజులు పూర్తయిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని తొందరలో ప్రజలు ప్రజాపాలన పేరుతో మోసం చేస్తున్న రాక్షస పాలన కాంగ్రెస్ సర్కారుని ప్రజలు తరిమి తరిమి కొట్టే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు,అనంతరం అసెంబ్లీ ప్రాంగణంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను అరెస్టుకు నిరసనగా ఉప్పల్ చౌరస్తాలో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించి.అరెస్ట్ అయిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను వెంటనే విడుదల చేయాలని నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఉప్పల్ చిల్కానగర్ ,రామంతపూర్ హబ్సిగూడ డివిజన్ ల సీనియర్ నాయకులు బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# లుక్ అవుట్ నోటీసుపై శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ప్రముఖ యూట్యూబర్ నందన అరెస్ట్

**శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లో అదుపులోకి తీసుకున్న ఇమిగ్రేషన్ అధికారులు**





**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి)** శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లో ప్రముఖ యూట్యూబర్ రామానందం అలియాస్ నందనను శంషాబాద్ ఎయిర్పోర్ట్ ఇమిగ్రేషన్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అమెరికా నుండి ఇమిరెట్స్ విమానం ఈకే-520 విమానంలో శంషాబాద్ విమానాశ్రయం వచ్చిన ఆమెపై లుక్ అవుట్ నోటీసు ఉండడంతో ఇమిగ్రేషన్ అధికారులు అప్రమత్తమయ్యారు. వెంటనే ఆమెను అదుపులోకి తీసుకుని ఆర్జీఐ ఎయిర్ పోర్ట్ ఔట్ పోస్ట్‌లో ఉంచారు. ఆమెపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడ జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో 22-11-2025న కేసు నమోదయింది. లండన్ లో ఉద్యోగాల పేరుతో భారీగా డబ్బులు వసూలు చేసి మోసం చేశారన్న ఆరోపణలపై నందన దంపతులపై ఈ కేసు నమోదు అయినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఇమిగ్రేషన్ అధికారులు,ఎయిర్పోర్ట్ పోలీసులు ఆమెను ఇబ్రహీంపట్నం పోలీసులకు అప్పగించారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ నుండి మహిళ ఎస్సై మరియు ఓ అడ్వకేట్ ఆమెను శంషాబాద్ ఎయిర్ పోర్ట్ ఔట్ పోస్ట్ నుండి ప్రత్యేక వాహనంలో తీసుకొని వెళ్లారు.

# కాంగ్రెస్ వెయ్యి రోజుల విఫల పాలనపై బీఆర్ఎస్ సమరభేరి

**బోడుప్పల్ సర్కిల్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసిన మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి**



మేడిపల్లి (ప్రజా జ్యోతి) : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైందని పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ, ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ శైలజకు బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలు, 13 డిక్లరేషన్లు, 420 హామీల పేరుతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిందన్నారు. కేవలం 100 రోజుల్లోనే హామీలన్నీ నెరవేరుస్తామని ప్రగల్భాలు పలికిన పాలకులు, వెయ్యి రోజులు పూర్తయినా ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు చేయలేకపోయారని ధ్వజమెత్తారు.

**బీఆర్ఎస్ ముఖ్య డిమాండ్లు:**

లి మహాలక్ష్మి పథకం: మహిళలకు నెలకు రూ. 2,500 ఆర్థిక సాయం, తులం బంగారం, స్కూటీలను తక్షణమే పంపిణీ చేయాలి. ఆడబిడ్డలకు పూర్తి రక్షణ కల్పించాలి.

లి రైతాంగానికి భరోసా: ప్రతి పంటకు రైతు భరోసా, బోనస్ అందించాలి. కొరత లేకుండా ఎరువులు పంపిణీ చేయడంతో పాటు 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి. రైతు కూలీలకు ఏడాదికి రూ. 12,000 సాయం అందించాలి.

లి నిరుద్యోగులు, విద్యార్థులు: అర్హులైన యువతకు జాబ్ క్యాలెండర్, ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి చెల్లించాలి. విద్యార్థులకు విద్యా భరోసా పథకాన్ని వర్తింపజేసి, పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి.

సంక్షేమ పథకాలు: వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, బీడీ కార్మికులకు పెంచిన పింఛన్ రూ. 4,000 తక్షణమే అమలు చేయాలి. ఆటో కార్మికులకు ఏడాదికి రూ. 12,000 అందించాలి. నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లతో పాటు స్థలాలు ఇవ్వాలి. పారిశుద్ధ్యం, పాలన: పట్టణాలు, గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ పూర్తిగా పడకేసిందని, వెంటనే చర్యలు చేపట్టి సమస్యలను పరిష్కరించాలని కోరారు. హామీలపై ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టడం మానుకోవాలని హెచ్చరించారు.?

ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన 420 హామీలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందించేవరకు ప్రజల పక్షాన బీఆర్ఎస్ పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్, కొల్తూరి మహేష్, లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి, కౌడే పోచయ్య, మధుసూదన్ రెడ్డి, యూత్ అధ్యక్షులు ప్రభు, శ్యామల శ్రీనివాస్, ఖదీూ అధ్యక్షులు ఆకుల సత్యనారాయణ, బుల్లెట్ శంకర్, జిలాని పాషా, కిరణ్ నాయక్, అమర్ పటేల్, చిరంజీవి, ప్రవీణ్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పర్యావరణహిత మట్టి వినాయక విగ్రహాల పై అవగాహన



**ఉప్పల్,సెప్టెంబర్7,ప్రజాజ్యోతి:** తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యం లో మట్టి వినాయక విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహించి ప్రతి సంవత్సరం రాష్ట్రవ్యాప్తం గా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ,పర్యావరణ హిత మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు ఈ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 14వ తేదీన వినాయక చవితిని పురస్కరించుకుని, మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరీ, ఐ.ఏ.ఎస్., జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్, ఐ.ఏ.ఎస్., తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం, మేడ్చల్ పర్యావరణ ఇంజనీర్ నోడల్ అధికారి బి. రాజేందర్,ఇతర అధికారులతో కలిసి పర్యావరణ హిత మట్టి వినాయక విగ్రహాల వినియోగంపై అవగాహన గోడ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం పర్యావరణ హిత మట్టి వినాయక విగ్రహాల స్టాల్‌ను ప్రారంభించి, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది సాధారణ ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. “మట్టి గణపతిని ప్రతిష్ఠిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం” అనే సందేశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, మేడ్చల్‌కు చెందిన పర్యావరణ ఇంజనీర్ నోడల్ అధికారి బి. రాజేందర్ పాల్గొన్నారు.

# గురువు చేతిలోనే రేపటి తరం భవిష్యత్తు”

**మాజీ ఎంపీటీసీ రవీందర్ రెడ్డి**
**కోడిచెర్ల తాండలో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు**
**ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ వెంకట్రాం రెడ్డి**



**కొత్తూరు సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మండలంలోని కొడిచెర్ల గ్రామపంచాయతీ పరిధిలో మాజీ ఎంపీటీసీ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్ఈఓ వెంకట్రామిరెడ్డి హాజరయ్యారు.ఖాజీగూడ తండా,కోడిచెర్ల తాండ,కోడిచెర్ల ఉపాధ్యాయులను పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో మాజీ ఎంపిటిసి రవీందర్ రెడ్డి సన్మానించారు.ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత విశేషాలను వివరిస్తూ, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ వెంకట్రాంరెడ్డి..మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలను మాత్రమే కాకుండా,క్రమశిక్షణ, నైతిక విలువలు,సమాజం పట్ల బాధ్యతను నేర్పాలని అన్నారు.విద్యార్థులు కూడా చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, ఉపాధ్యాయులను గౌరవిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.ఈ సందర్భంగామాజీ ఎంపీటీసీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఒక విద్యార్థి జీవితాన్ని తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని అన్నారు.గురువు చేతిలో ఉన్నది కేవలం చాక్ ముక్క కాదు..ఒక తరం భవిష్యత్తులి” అని పేర్కొన్నారు.విద్యార్థులు ఉపాధ్యాయుల సూచనలు, సలహాలను పాటిస్తూ మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పెంజర్ల హెడ్మాస్టర్ రఘుపతి రెడ్డి, ఉపాధ్యాయులు కోడిచెర్ల తాండ ఉపాధ్యాయురాలు సుహాసిని,శ్రీలత,యశోద, అంగన్వాడి టీచర్ లక్ష్మి, కాచిగూడ తాండ ఉపాధ్యాయులు కృష్ణ,లక్ష్మీ, వరలక్ష్మి,నాగలక్ష్మి,సర్పంచ్ శాంతి విష్ణు నాయక్,డిప్యూటీ సర్పంచ్ స్వప్నరాందాస్ నాయక్ వార్డు సభ్యులు బిచ్యా నాయక్,శాంతి రవి నాయక్, శాంతి శ్రీను నాయక్,గోపాల్ నాయక్,జైపాల్ నాయక్, రాము నాయుక్, సామ్య నాయక్,కుమార్ నాయక్, లాల్ సింగ్ నాయక్,శ్రీను నాయక్, వినోద్ నాయక్, సందీప్ నాయక్, బాబు నాయక్,మోహన్ నాయక్ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు.

# ఉదయం 4 గంటలకు జరిగిన అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం!

**గుండె గణేష్ ముదిరాజ్**



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 07 (ప్రజాజ్యోతి):** జిల్లా కౌన్సిల్ సభ్యులు గుండె గణేష్ ముదిరాజ్ మాట్లాడుతూ...ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడి హక్కులు, గౌరవం, స్వేచ్ఛను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అయితే తెల్లవారుజామున 4 గంటలకు ఒక పౌరుడిని అరెస్ట్ చేయడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని అన్నారు.చట్టం అందరికీ సమానంగా ఉండాలని, అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రజలను భయపెట్టడం, వారి గొంతును అణచివేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు.ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను అధికారులు వెంటనే ప్రజలకు వెల్లడించాలని, చట్టబద్ధమైన ప్రక్రియను పారదర్శకంగా పాటించాలని డిమాండ్ చేశారు.అన్యాయం ఎక్కడ జరిగినా ప్రశ్నిస్తామని, ప్రజల హక్కుల కోసం ఎల్లప్పుడూ అండగా నిలబడతామని గుండె గణేష్ ముదిరాజ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నాగేశ్వర్ గౌడ్ మియాపూర్ డివిజన్ అధ్యక్షులు ఏ. లక్ష్మణ్,నాగేశ్వర్ గౌడ్, మక్తా డివిజన్ అధ్యక్షులు జె. శ్రీను,ఆర్.ఆర్.జిల్లా ఎస్.టి. మోర్చా అధ్యక్షులు జి.విజేందర్, జిల్లా ఎస్.సి. మోర్చా ఉపాధ్యక్షులు ప్రభాకర్, జిల్లా దివ్యాంగుల కన్వీనర్ పి.నాగులు,సీనియర్ నాయకులు పాపయ్య, కె.ప్రసాద్, బాలరాజ్ పాల్గొన్నారు.

# సభాపతి పీఠాన్ని అవమానిస్తే ఊరుకునే ప్రసక్తే లేదు

**రాజ్యాంగ వ్యవస్థల గౌరవాన్ని కాపాడాలి: చిలుక మధుసూదన్ రెడ్డి**



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి):** తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగం కల్పించిన అత్యున్నతమైన పవిత్ర పీఠంపై ఉన్న స్పీకర్‌ను, ఆయన కుటుంబ సభ్యులను అవమానించేలా మాట్లాడటం తీవ్రంగా అభ్యంతరకరమని పేర్కొన్నారు.దళిత నాయకత్వం ఎదుగుతుంటే ఓర్వలేకే ఇలాంటి వ్యాఖ్యలు చేయడం బీఆర్ఎస్ పార్టీ దళిత వ్యతిరేక వైఖరికి, అహంకారానికి నిదర్శనమని ఆరోపించారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఇలాంటి వ్యాఖ్యలను ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. సభ ప్రాంగణంలో సభాపతిపై అభ్యంతరకర భాషను ఉపయోగించడం సభా మర్యాదలను, రాజ్యాంగ వ్యవస్థల గౌరవాన్ని కించపరచడమేనన్నారు.ఇది కేవలం స్పీకర్‌కు లేదా దళిత వర్గాలకు జరిగిన అవమానం కాదని, తెలంగాణలోని నాలుగు కోట్ల ప్రజల ఆత్మగౌరవానికి సంబంధించిన విషయమని చిలుక మధుసూదన్‌రెడ్డి అన్నారు. చట్టసభల గౌరవానికి భంగం కలిగించే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సభా మర్యాదలను కించపరిచేలా వ్యవహరించిన సభ్యుడిపై తగిన చర్యలు తీసుకోవాలని, ప్రతిపక్ష నాయకులు సభకు క్షమాపణ చెప్పాలని కోరారు. అలాగే అసెంబ్లీకి హాజరుకాకుండా ఎమ్మెల్యేలను ప్రోత్సహిస్తున్నారంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై విమర్శలు చేస్తూ, ఆయన తక్షణమే క్షమాపణ చెప్పాలని చిలుక మధుసూదన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

# సభకు రాని కేసీఆర్.. సభను అడ్డుకుంటున్న బీఆర్ఎస్ సభ్యులు

**ప్రజా సమస్యలపై చర్చకు దూరం.. గందరగోళమే బీఆర్ఎస్ లక్ష్యం**

**దళిత స్పీకర్‌పై దూషణలు బీఆర్ఎస్ దొరతనానికి నిదర్శనం**

**అసెంబ్లీలో చర్చించకుండా బయట హడావుడి ఎందుకు - వజ్రేష్ యాదవ్**

**మేడిపల్లి(ప్రజా జ్యోతి):** అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ప్రతిపక్ష నాయకుడి హోదా ఎందుకని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై చర్చించేందుకు ధైర్యం లేకనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీ కార్యకలాపాలను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు.తెలంగాణ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సోమవారం అసెంబ్లీ ప్రాంగణం వద్ద బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు చేపట్టిన నిరసనలు, ఆందోళనలపై వజ్రేష్ యాదవ్ తీవ్రస్థాయిలో స్పందించారు. ప్రజలు చెల్లించే పన్నుల సొమ్ముతో ప్రతి నెలా వేతనాలు, భత్యాలు పొందుతూ ప్రతిపక్ష నాయకుడి హోదాను అనుభవిస్తున్న కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని విమర్శించారు.ప్రజా సమస్యలపై చట్టసభలో ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన బాధ్యతను విస్మరించి, బయట ఆందోళనలతో రాజకీయ ప్రయోజనం పొందాలని చూడడం సమంజసం కాదన్నారు.“మీ అధినేత సభకు రారు.. మీరు సభను సజావుగా సాగనివ్వరు. ప్రజల సమస్యలపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి. కానీ ప్రజాస్వామ్య వేదికను అడ్డుకోవడమే లక్ష్యంగా వ్యవహరించడం బీఆర్ఎస్ వైఖరికి నిదర్శనం” అని వజ్రేష్ యాదవ్ అన్నారు.

అసెంబ్లీ వద్ద నిరసన పేరిట బీఆర్ఎస్ సభ్యులు వ్యవహరించిన తీరు బాధ్యతాయుత ప్రజాప్రతినిధులకు తగదని పేర్కొన్నారు. విధులు నిర్వహిస్తున్న పోలీసులతో ఘర్షణకు దిగడం, మహిళా పోలీసుల సమక్షంలో అర్ధనగ్న ప్రదర్శనలకు పాల్పడడం అత్యంత బాధ్యతారాహిత్యమని విమర్శించారు.ప్రజాప్రతినిధులు సంయమనం పాటిస్తూ ప్రజాస్వామ్య పద్ధతుల్లో తమ అభిప్రాయాలను వెల్లడించాల్సి ఉంటుందని ఆయన అన్నారు. అయితే బీఆర్ఎస్ నేతలు వీధి రౌడీల మాదిరిగా వ్యవహరించడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టసభల గౌరవాన్ని కాపాడాల్సిన వారే నిబంధనలను ఉల్లంఘించేలా ప్రవర్తించడం ప్రజలకు తప్పుడు సందేశం ఇస్తోందన్నారు.

దళిత స్పీకర్‌పై వ్యాఖ్యలు ఖండనీయం

స్పీకర్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు ఉపయోగించిన పరుష పదజాలాన్ని వజ్రేష్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. దళిత వర్గానికి చెందిన స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం ద్వారా బీఆర్ఎస్ నాయకులు తమ దొరతనపు ధోరణిని మరోసారి బయటపెట్టుకున్నారని ఆరోపించారు.స్పీకర్ పదవికి రాజ్యాంగబద్ధమైన గౌరవం ఉంటుందని, సభ నిర్వహణ బాధ్యతలు చేపట్టే వ్యక్తిపై వ్యక్తిగత దూషణలకు దిగడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. రాజకీయ భేదాభిప్రాయాలు ఉండవచ్చని, కానీ



రాజ్యాంగ పదవుల పట్ల ప్రతి ఒక్కరూ గౌరవం చూపాల్సిందేనని స్పష్టం చేశారు.ప్రజా సమస్యలపై చర్చించేందుకు అసెంబ్లీ వంటి అత్యున్నత వేదిక ఉన్నప్పటికీ, బీఆర్ఎస్ సభ్యులు చర్చను పక్కనపెట్టి గందరగోళానికే ప్రాధాన్యం ఇస్తుండడం దురదృష్టకరమని వజ్రేష్ యాదవ్ వ్యాఖ్యానించారు. ప్రజల సమస్యలపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే సభలో పాల్గొని నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషించాలని బీఆర్ఎస్ నాయకులను ఆయన డిమాండ్ చేశారు.

# అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో శంకర్‌పల్లి మండల బిజెపి అధ్యక్షురాలు లీలావతి బయానంద్ ముందస్తు అరెస్ట్..

**శంకర్ పల్లి: సెప్టెంబర్ 07( ప్రజా జ్యోతి)** విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం బీజేపీ చేపట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నేపథ్యంలో శంకర్‌పల్లి మండల బీజేపీ అధ్యక్షురాలు లీలావతి బయానంద్ ని పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. సెప్టెంబర్ 7న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బీజేపీ పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు ముందస్తు చర్యల్లో భాగంగా ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలతో పాటు విద్యార్థులకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పెండింగ్‌లో ఉన్న నిధులను విడుదల చేయాలని, విద్యా రంగ సమస్యలపై ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాలని పార్టీ నాయకులు కోరుతున్నారు.




# ప్రతిపక్ష ఎమ్మెల్యేలను అడ్డుకోవడం కాదు, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

మైలార్దేవుపల్లి కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు

రాజేంద్రనగర్ ఆరంగర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిఆర్ఎస్ నాయకులు



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి)** ప్రతిపక్ష ఎమ్మెల్యేలను అడ్డుకోవడం కాదు, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మైలార్దేవుపల్లి, కాటేదాన్ డివిజన్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. అసెంబ్లీ వద్ద బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలను అడ్డుకొని దాడి చేసి అక్రమంగా అరెస్టు చేయడం నిరసిస్తూ సోమవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఆరంగర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బిఆర్ఎస్ నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలు ఎన్నుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అసెంబ్లీకి రాకుండా అడ్డుకోవడం అత్యంత హేయమైన చర్య అని మండిపడ్డారు. ప్రజల సమస్యలను అసెంబ్లీలో ప్రశ్నించే ప్రతిపక్ష గొంతును నొక్కేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశంగా కనిపిస్తోందన్నారు. ప్రజా స్వామ్యానికి రాజ్యాంగం ద్వారా బలమైన పునాది వేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన చేపట్టడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వ అప్రజాస్వామిక వైఖరిని ప్రజలకు తెలియజేస్తున్నామని అన్నారు. ప్రజల తరఫున ప్రశ్నించే గొంతులను ఎన్ని విధాలుగా అడ్డుకున్నా బీఆర్ఎస్ వెనక్కి తగ్గదని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గుమ్మడి కుమార్, యూత్ అధ్యక్షులు అక్కెం రఘు యాదవ్, నాయకులు రాజేష్ యాదవ్,మహేష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ప్రవీణ్ గౌడ్, సురేష్ ముదిరాజ్, జగన్ ముదిరాజ్, శ్రీనాథ్ యాదవ్, ఈశ్వర్, వెంకటేష్, ప్రవీణ్, శ్రీకాంత్, నరేష్, శేఖర్, క్రాంతి యాదవ్,ప్రదీప్,రాఘవేందర్, మహేష్, వినోద్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అక్రమ అరెస్టులపై బోడుప్పల్‌లో బీఆర్ఎస్ ధర్నా

హామీల అమలుపై ప్రశ్నిస్తే నిర్బంధాల కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డా మంద సంజీవరెడ్డి

మేడిపల్లి (ప్రజా జ్యోతి) : బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అక్రమ అరెస్టులు, నిర్బంధాలకు నిరసనగా బోడుప్పల్‌లోని అంబేద్కర్ సర్కిల్ వద్ద సోమవారం బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. మాజీ జెడ్పీటీసీ, బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై నాయకులు విమర్శలు గుప్పించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్న నేపథ్యంలో ఎన్నికల హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ గత వారం రోజులుగా నిరసన కార్యక్రమాలు చేపడుతోందని మంద సంజీవరెడ్డి తెలిపారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించి, ప్రజా సమస్యలను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభలో ప్రస్తావిస్తారనే ఉద్దేశంతోనే వారిని అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధాలకు గురిచేస్తున్నారని



ఆరోపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరు గ్యారంటీలు, 420 హామీల పేరుతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రస్తుతం వాటి అమలును గాలికొదిలేసిందని విమర్శించారు. వెయ్యి రోజుల పాలనపై ప్రతిపక్షం ప్రశ్నిస్తుందనే భయంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను నిర్బంధిస్తూ వేధింపులకు పాల్పడుతోందని మండిపడ్డారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పాలనకు నిదర్శనమన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అక్రమ అరెస్టులు, నిర్బంధాలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశాలను కనీసం 30 రోజుల పాటు నిర్వహించి, ప్రజల సమస్యలు, ఎన్నికల హామీల అమలుపై సమగ్రంగా చర్చించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం ప్రజలు ప్రజావాణిలో పెద్ద ఎత్తున ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ, ప్రభుత్వం స్పందించడం లేదని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, సీనియర్ నాయకులు కొత్త రవిగౌడ్, కాటపల్లి రామచంద్రారెడ్డి, బందారపు శ్రీధర్‌గౌడ్, తాల్క శత్రజ్ఞ, బొడగల్ల సదానంద్, కృష్ణగౌడ్, యువజన నాయకులు ఉప్పరి విజయ్, మైసగల్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ సహకారంతో “ఏఐ” శిక్షణ

**ఉప్పల్ ప్రభుత్వ కళాశాలలో శిక్షణ కార్యక్రమాలు**

**బిఏ,బీకాం,బీఎస్సీ,ఫైనల్ ఇయర్ విద్యార్థులకు అవకాశం**







**ఉప్పల్,సెప్టెంబర్7,ప్రజాజ్యోతి:** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో కంప్యూటర్ సైన్స్- అప్లికేషన్స్ విభాగం,మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ సహకారం తో రెండు వారాల శిక్షణ ఉపాధి నైపుణ్యాల కార్యక్రమం”ను సెప్టెంబర్ 7,న ప్రారంభించింది.ఈ కార్యక్రమం ద్వారా ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, డిజిటల్ నైపుణ్యాలు ఉద్యోగానికి అవసరమైన నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వనున్నారు. కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. విజయ్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భం గాఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు విభాగాధిపతి డా.ఎస్.యమునా రాణి మాట్లాడుతూ విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలను అందించడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యమని తెలిపారు కెరీర్ గైడెన్స్ సెల్ కన్వీనర్ డా. తిరుపతయ్య కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి కెరీర్ అవకాశాల కోసం కళాశాల ఇటువంటి కార్యక్రమాల ను నిర్వహిస్తోందని తెలిపారు.మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ తరఫున శిక్షకులు సాయి స్వరూప్, అఖిల్ పాల్గొన్నారు. వారు రెండు వారాల పాటు విద్యార్థులకు శిక్షణ అందించనున్నారు. శిక్షణ లోని అంశాలుఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ( ఏఐ)వెబ్‌సైట్ డెవలప్‌మెంట్ మెషిన్ లెర్నింగ్(ఎం ఎల్),డీప్ లెర్నింగ్ (డి ఎల్)ఉద్యోగానికి అవసరమైన నైపుణ్యాలు శిక్షణ తరగతులు ప్రతిరోజూ మధ్యాహ్నం 12:00 గంటలకు కళాశాలలో జరుగుతాయి. సైద్ధాంతిక బోధనతో పాటు ప్రాక్టికల్ శిక్షణ కూడా ఉంటుంది.ఈ కార్యక్రమం బి ఏ, బి కామ్, బీఎస్సీ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు అందుబాటులో ఉంది. రెండు వారాల శిక్షణను విజయవంతం గా పూర్తి చేసిన విద్యార్థులకు ప్లేస్‌మెంట్ సహాయం అందించనున్నారు. తద్వారా విద్యార్థులు నేర్చుకున్న నైపుణ్యాలను ఉద్యోగ అవకాశాలుగా మార్చుకునే అవకాశం పొందుతారు.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం, ఉద్యోగ సామర్థ్యాన్ని పెంపొందించడంలో సహాయ పడుతుంది.

# ప్రొ.పుప్పాల అనిల్ కుమార్‌కు ‘బెస్ట్ ఇంజనీరింగ్ టీచర్ ఆఫ్ ది ఇయర్-26’ అవార్డు



**హైదరాబాద్, సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి) :** 35 ఏళ్లుగా సివిల్ ఇంజనీరింగ్ రంగంలో సేవలందిస్తున్న కమలానెహ్రూ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.డాక్టర్ పుప్పాల అనిల్ కుమార్‌కు ‘బెస్ట్ ఇంజనీరింగ్ టీచర్ ఆఫ్ ది ఇయర్-2026’ అవార్డు లభించింది. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఖైరతాబాద్ విశ్వేశ్వరయ్య భవన్‌లో ద ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజినీర్స్ ఇండియా-తెలంగాణ స్టేట్ సెంటర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎం.పద్మావతి, తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొ.వి.బాలకృష్ణారెడ్డి, ప్రొ.ఏ.శ్యామ్ మోహన్, ప్రొ.ఎన్.యాదయ్య, ప్రొ.పి.నాగరాణి, ఇంజనీరింగ్ అకాడమిషియన్లు పాల్గొన్నారు. తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డా.రాజనారాయణ ముదిరాజ్ అనిల్ కుమార్‌ను అభినందించారు. ఓయూలో సివిల్ ఇంజనీరింగ్, జేఎన్‌యూలో ఎంటెక్, పీహెచ్‌డీ పూర్తి చేసిన ఆయన 1989 నుంచి అధ్యాపకుడిగా సేవలందిస్తున్నారు.

# కక్ష సాధింపులో భాగంగానే బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై దాడి

అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

బీఆర్ఎస్ పార్టీ శంషాబాద్ డివిజన్ అధ్యక్షులు కోలన్ ప్రదీప్ రెడ్డి

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి)** కక్ష సాధింపులో భాగంగానే బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై దాడి చేశారని బీఆర్ఎస్ పార్టీ శంషాబాద్ డివిజన్ అధ్యక్షులు కోలన్ ప్రదీప్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ శాసనసభ ప్రాంగణంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై, ముఖ్యంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తోపాటు ఇతర బీఆర్ఎస్ శాసనసభ్యులపై జరిగిన అమానుష ప్రవర్తనను బీఆర్ఎస్ పార్టీ శంషాబాద్ డివిజన్ అధ్యక్షులు కోలన్ ప్రదీప్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా కోలన్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ శాసనసభ ప్రజాస్వామ్యానికి ప్రతీక అని, అలాంటి పవిత్ర వేదికను రాజకీయ కక్ష సాధింపులకు ఉపయోగించడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ అహంకార, నియంతృత్వ పాలనకు నిదర్శనమని మండిపడ్డారు.ప్రజల తరఫున ప్రశ్నించే ప్రతిపక్ష ఎమ్మెల్యేల గొంతును అణిచివేసే ప్రయత్నం ఎంత మాత్రం సహించబోమన్నారు. మహిళా ఎమ్మెల్యేలతో పాటు ప్రతిపక్ష సభ్యులపై జరిగిన దురుసు ప్రవర్తన ప్రజాస్వామ్య విలువలను అవమానించడమేనని అన్నారు.బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ప్రతి చర్యకు ప్రజాస్వామ్య పద్ధతిలోనే గట్టి సమాధానం ఇస్తామని హెచ్చరించారు. తెలంగాణ ప్రజలు ఈ అహంకార పాలనకు తగిన గుణపాఠం చెప్పే



రోజు ఎంతో దూరంలో లేదని అన్నారు.జరిగిన ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని, బాధ్యులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు, తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కోలన్ ప్రదీప్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పోరాటం మరింత ఉధృతంగా కొనసాగుతుందని తెలిపారు.

# బద్లావ్ జరూరీ హై' సభ విజయవంతం సీపీఐ కేంద్ర కార్యాలయంలో సంబరాలు

**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి):** సీపీఐ జాతీయ సమితి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న న్యూఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో 'బద్లావ్ జరూరీ హై' నినాదంతో నిర్వహించిన భారీ బహిరంగ సభ విజయవంతమైన సందర్భంగా సీపీఐ కేంద్ర కార్యాలయం అజయ్ భవన్‌లో సంబరాలు నిర్వహించారు. ఉస్మానియా యూనివర్సిటీ మాజీ జాయింట్ రిజిస్ట్రార్ ఉప్పరి ఎల్లేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య, సీపీఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శులు ఈటీ నరసింహ, తక్కలపల్లి శ్రీనివాసరావు సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉప్పరి ఎల్లేష్ మాట్లాడుతూ, 'బద్లావ్ జరూరీ హై' నినాదంతో సీపీఐ జాతీయ సమితి ఆధ్వర్యంలో ఢిల్లీలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు దేశవ్యాప్తంగా ప్రజలు, కార్మికులు, రైతులు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయడం అభినందనీయమన్నారు. దేశంలో ప్రజా సమస్యలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయని, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. ప్రజల హక్కులు, సామాజిక న్యాయం, ఉపాధి, విద్య, వైద్యం, రైతులు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సమూల మార్పు అవసరమని పేర్కొన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను పరిరక్షించేందుకు వామపక్ష శక్తులు మరింత ఐక్యంగా ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. 'బద్లావ్ జరూరీ హై' నినాదం కేవలం ఒక సభకు పరిమితం



కాకుండా, ప్రజల సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా కొనసాగాల్సిన ప్రజా ఉద్యమానికి నాంది కావాలని ఉప్పరి ఎల్లేష్ ఆకాంక్షించారు. సెప్టెంబర్ 1న ఢిల్లీలో జరిగిన భారీ బహిరంగ సభను విజయవంతం చేసిన సీపీఐ జాతీయ నాయకత్వానికి, దేశవ్యాప్తంగా తరలివచ్చిన పార్టీ శ్రేణులకు, ప్రజలకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవైన శంకర్, హేమంతరావు, సీపీఐ కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్ పాషా, ఏఐఎస్ఎఫ్ నాయకులు రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 10న "చలో హైదరాబాద్ మహా ధర్నా"ను విజయవంతం చేయాలి

హైదరాబాద్ సిటీ ఆధ్వర్యంలో వివిధ శాఖల్లో సన్నాహక సభలు చైర్మన్ కట్టూరి శ్రీకాంత్

**హైదరాబాద్, సెప్టెంబర్ 7,** 2026: తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న న్యాయమైన డిమాండ్ల సాధన కోసం తెలంగాణ గవర్నమెంట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (ఉ+జుజూాజ) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10, 2026న నిర్వహించనున్న "చలో హైదరాబాద్ -- మహా ధర్నా" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ౦+జుజూాజ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది.

ఈ పిలుపు మేరకు హైదరాబాద్ సిటీ చైర్మన్ కట్టూరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నగరంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో సన్నాహక సభలు నిర్వహించారు.

**సన్నాహక సభలు నిర్వహించిన శాఖలు:**

1. నీటిపారుదల శాఖ
2. వాణిజ్య పన్నుల శాఖ -- ౧శీణ
3. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్
4. మీడియా అకాడమీ

ఈ సన్నాహక సభల్లో ఉద్యోగులకు సెప్టెంబర్ 10న నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమం యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చలో హైదరాబాద్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

**ఉద్యోగుల హక్కుల సాధన కోసమే పోరాటం**





ఈ సందర్భంగా హైదరాబాద్ సిటీ చైర్మన్ కట్టూరి శ్రీకాంత్ మాట్లాడుతూ, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపడుతున్న ఈ నిరసన కార్యక్రమం ప్రభుత్వానికి, ప్రజలకు లేదా మరే ఇతర వర్గానికి వ్యతిరేకంగా కాదని, ఉద్యోగుల హక్కులు, న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహిస్తున్న పోరాటమని తెలిపారు.

సెప్టెంబర్ 10న నిర్వహించనున్న భారీ "చలో హైదరాబాద్ -- మహా ధర్నా" కార్యక్రమానికి ఈ సన్నాహక సభలు ఒక ముందడుగని పేర్కొన్నారు. ఉద్యోగులంతా ఐక్యంగా, సంఘటితంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉద్యోగుల ఐక్యత, సంఘటిత పోరాటంతోనే న్యాయమైన డిమాండ్లను సాధించుకోగలమని శ్రీకాంత్ తెలిపారు.

**ఉద్యోగులంతా ఐక్యంగా పాల్గొనాలి -- గందూరి వెంకట్**

హైదరాబాద్ సిటీ కన్వీనర్ గందూరి వెంకట్ మాట్లాడుతూ, రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ నాయకత్వంలో ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా పనిచేయాలని కోరారు. సెప్టెంబర్ 10న నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమంలో ఉద్యోగులు, కార్మికులు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కన్వీనర్ కృష్ణ యాదవ్, నజీర్ అహ్మద్ వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ సెక్రెటరీ టీఎన్జీఎస్ భీమ్ సింగ్, అర్జున రాజు, నీటిపారుదల శాఖ అధ్యక్షులు మన సెక్రెటరీ శీరీష గణేష్ వాణిజ్య పనుల శాఖ అధ్యక్షులు చిన్నన్న కార్యదర్శి, సర్వీస్ కమిషన్ శివకుమార్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. వివిధ శాఖలకు చెందిన గెజిటెడ్ అధికారులు ( నాన్-గెజిటెడ్ అధికారులు ఇజూం మరియు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం సెప్టెంబర్ 10న నిర్వహించనున్న "చలో హైదరాబాద్" కార్యక్రమానికి సంబంధించిన "ఉద్యోగ పోరుబాట" గీతాన్ని ఆలపించి ఉద్యోగులు ఉత్తేజం పొందారు.

హైదరాబాద్ సిటీ ఒ హైదరాబాద్ జిల్లా

# ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

ప్రజావాణిలో మొత్తం 56 ఫిర్యాదుల స్వీకరణ

అర్జీలపై నిర్లక్ష్యం వీడి నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలి

ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

జిల్లా ప్రజలు మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించాలి

పర్యావరణం పై అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్

**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి):** సోమవారం సమీకృత జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 56 ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి దృష్టికి తీసుకువచ్చి వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజల నుంచి అందుతున్న ప్రతి వినతిని సంబంధిత శాఖల అధికారులు అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, ఎలాంటి జాప్యం లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్‌లో



ఉంచకుండా నిరంతరం సమీక్షిస్తూ, నిర్దేశిత గడువులోగా పరిష్కారం చూపాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి, ప్రజలకు సత్వర సేవలు అందించాలని తెలిపారు. ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 27, ఇతర శాఖలకు సంబంధించిన 29, మొత్తం 56 వినతులు అందినట్లు అధికారులు తెలిపారు. ప్రజావాణి అనంతరం కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో రూపొందించిన "మట్టి గణపతిని పూజిద్దాం -- పర్యావరణాన్ని పరిరక్షిద్దాం" అనే సందేశంతో రూపొందించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ నెల 14న వినాయక చవితి సందర్భంగా జిల్లాలోని ప్రజలు పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి



గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి, పర్యావరణహితంగా వేడుకలను నిర్వహించాలని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీఓపీ) విగ్రహాలకు బదులుగా మట్టి గణపతులను ప్రతిష్ఠించాలని, సహజసిద్ధమైన రంగులు, పర్యావరణహిత అలంకరణలను వినియోగించాలని కలెక్టర్ సూచించారు. ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు సంబంధిత శాఖలు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి శారద, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# చేగూర్ లో నూతన డ్రైనేజీ ప్రారంభోత్సవం

గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం ముదిరాజ్.

**కొత్తూరు సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి)** నందిగామ మండల పరిధిలో చేగూర్ గ్రామంలో 4 వార్డులో గ్రామ పంచాయతీ నిధులు రూ1.5 లక్షల రూపాయలతో నూతన డ్రైనేజీ పనులను గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం ప్రారంభించారు. ఈ కార్యక్రమంల్లో గ్రామ ఉప సర్పంచ్ ఆవుల శివ శంకర్, వార్డు సభ్యులు మాన్క సురేష్ యాదవ్,కావలి భీమయ్య, మంచంపల్లి బాస్కర్ గౌడ్, సోలిపేట శ్రీను గౌడ్,పబ్బె ప్రవీణ్,గునుగుర్తి రాజశేఖర్, డైరెక్టర్స్ పబ్బె శ్రీశైలం,అన్నారం నర్సింహ,మాజీ డైరెక్టర్ మ(్రెడ్డి, విలేజ్ ప్రెసిడెంట్ పబ్బె సుధాకర్,నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు మంగలి నరేష్,నందిగామ మండల్ యూత్ వైస్ ప్రెసిడెంట్ మంగలి మహేష్, చేగూర్ విలేజ్ యూత్ ప్రెసిడెంట్ మంగలి శ్రీను,గ్రామ పెద్దలు,యువకులు, తదితరులు పాల్గొన్నారు.



# పంట నమోదు తప్పనిసరిగా చేయించాలి

శంషాబాద్ మండల వ్యవసాయ అధికారి శ్వేత

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి)** డిజిటల్ క్రాప్ సర్వేలో భాగంగా రైతులు తాము సాగు చేస్తున్న పంటల వివరాలను వ్యవసాయ శాఖ సిబ్బందికి తెలియజేయాలని ఆన్ లైన్లో నమోదు చేయించాలని శంషాబాద్ మండల వ్యవసాయ అధికారి శ్వేత సూచించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని 29 రెవెన్యూ గ్రామాల్లో ప్రభుత్వం నియమించిన వాలంటీర్లు , వ్యవసాయ సిబ్బంది క్షేత్రస్థాయిలో పంటల వివరాలను సేకరించి ఆన్ లైన్లో నమోదు చేస్తున్నారని తెలిపారు. పంటల నమోదు ఆధారంగానే ప్రభుత్వం వరి, పత్తి, మొక్కజొన్న, కంది ఉత్పత్తులను కొనుగోలు చేస్తుందని పేర్కొన్నారు. రైతులు పంట నమోదు సిబ్బందికి గ్రామాలకు వచ్చినప్పుడు తమతమ పొలాల్లో అందుబాటులో ఉండి సరైన పంట వివరాలను తెలియజేయాలని సూచించారు. పంట నమోదు విషయంలో ఏవైనా సందేహాలు లేదా సమస్యలు ఉంటే సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులను హమీదుల్లానగర్ మరియు మల్కారం రైతు వేదికల్లో సంప్రదించాలని కోరారు. మండలంలో కొంతమేర వాలంటీర్ల కొరత కారణంగా 11 గ్రామాల్లో వాలంటీర్లు నియామకం జరగలేదని, రైతులు సహకారం అందక డిజిటల్ క్రాప్ సర్వే మందకొడిగా సాగుతోందని, చదువుకున్న యువత, వ్యవసాయం మరియు గ్రామంపై అవగాహన ఉన్నవారు వాలంటీర్లుగా ముందుకు రావాలని, వారికి ఆర్థిక ప్రోత్సాహం సైతం ఉంటుందని, వారు పంటల నమోదుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. డిజిటల్ క్రాప్ సర్వేను త్వరితగతిన పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని వెల్లడించారు.ం

# రుద్ర ఈవి స్పోర్ట్స్" తెలంగాణ డిస్ట్రిబ్యూటర్స్ నూతన కార్యాలయం ప్రారంభం

అతిథిగా కాంగ్రెస్ నాయకులు తుంగతుర్తి రవి

**ఉప్పల్,సెప్టెంబర్ 7,ప్రజాజ్యోతి** రుద్ర ఈవి స్పోర్ట్స్ తెలంగాణ డిస్ట్రిబ్యూటర్స్ నూతన కార్యాలయాన్ని సోమవారం ఆవుశాపూర్ లో ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి సుదర్శన్ రెడ్డి ఆహ్వానం మేరకు మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ 9a డివిజన్ మేడిపల్లి



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ముఖ్యఅతిథిగాహాజరయ్యారు ఈ సందర్భంగా నూతన కార్యాలయ నిర్వాహకులకు తుంగతుర్తి రవి శుభాకాంక్షలు తెలియజేస్తూ,"రుద్ర ఈవి స్పోర్ట్స్ "తెలంగాణ డిస్ట్రిబ్యూటర్స్ వ్యాపారం మరింత అభివృద్ధి చెందాలని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ఏ.సుదర్శన్ రెడ్డితో పాటు వారి వ్యాపార భాగస్వాములు ఎన్.విశ్వనాథ్ గౌడ్,కె.సత్యం గౌడ్,సైది రెడ్డి,ప్రణయ్,వారి స్నేహితులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ భరత్ నగర్ శ్రీ భవాని శంకర దేవాలయంలో శిఖర ప్రతిష్టా మహోత్సవాలు



**ఉప్పల్,సెప్టెంబర్7,ప్రజాజ్యోతి:** ఉప్పల్ భరత్ నగర్ లో శ్రీ భవాని శంకర దేవాలయంలో ధ్వజస్తంభం,నవగ్రహాలు, ఆంజనేయ స్వామి, భ్రమరాంబిక,నందీశ్వర శిఖర ప్రతిష్ఠ మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ మహోత్సవాలలో భాగంగా నేడు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగవంతుడి ఆశీస్సులు కృపా కటాక్షాలు, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు రజిత పరమేశ్వర్ రెడ్డి ని పరమేశ్వర్ రెడ్డి ని శాలువాతో సత్కరించి ఆ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమం లోవెంకటరమణ శర్మ,(కన్నయ్య పంతులు) దేవాలయ కమిటీ సభ్యులు భరత్ నగర్ కాలనీవాసులు భక్తులు పాల్గొన్నారు.

# పల్గుట్టలో కాంగ్రెస్‌కు కొత్త జోష్

**5వ వార్డులో నూతన కమిటీ ఎన్నిక..**
**యూత్ కమిటీ ఏర్పాటు**
**నూతన కమిటీని సన్మానించిన ఎమ్మెల్యే**






**చేవెళ్ల, సెప్టెంబర్ 07(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు పలుగుట్టలో కాంగ్రెస్ పార్టీ నూతన వార్డు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి. శ్రీనివాస్ గౌడ్, పీసీసీ కార్యదర్శి ఎం. జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో వార్డు సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎంపిక చేశారు. నూతన కమిటీ సభ్యులను చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వార్డు అధ్యక్షుడిగా మల్లారి బుచ్చిరెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎర్ర శ్రీపాల్, నారెగూడెం అశోక్, చాకలి చంద్రయ్య, ప్రధాన కార్యదర్శులుగా వడ్డే శేఖర్, వనం మధుసూదన్, శివకుమార్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా బుల్కాపురం శేఖర్‌రెడ్డి, కార్యదర్శులుగా పూలగుర్ల మల్లారెడ్డి, గంగారం రవి, సంగం జంగారెడ్డి, గంగిడి శేఖర్‌రెడ్డి ఎన్నికయ్యారు. సలహాదారులుగా పలువురిని, బీఎల్ఏగా గంగిడి మధుసూదన్‌రెడ్డిని ఎంపిక చేశారు.

**యూత్ కాంగ్రెస్ కమిటీ**

5వ వార్డు యూత్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా దేవులపల్లి సురేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా బీళ్ల సురేందర్, ప్రధాన కార్యదర్శులుగా పోతుగంటి శ్రీకాంత్, మల్లారి ప్రవీణ్‌రెడ్డి, బండామిది మదన్ ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా సాలా సందీప్‌కుమార్, గంగిడి కొండల్‌రెడ్డి, పోలీస్ విష్ణునాథ్‌రెడ్డి, నంగం ప్రణీత్‌రెడ్డి, సంగం జితేందర్‌రెడ్డి, కవ్వర్ శరత్‌లను ఎంపిక చేశారు. యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్లుగా మహమ్మద్ ముజీబ్, రాళ్లగూడెం ప్రభాకర్‌రెడ్డిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ సమతా వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ రాము గౌడ్, కౌన్సిలర్లు శైలజ ఆగిరెడ్డి, బల్వంత్‌రెడ్డి, యాదిరెడ్డి, శంకర్, రాళ్లగూడెం రామ్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గిరిధర్‌రెడ్డి, ముడిమ్యాల సొసైటీ వైస్ చైర్మన్ మల్లేష్, చేవెళ్ల మండల మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, మాజీ సర్పంచులు మల్గారి మోహన్‌రెడ్డి, ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కార్తీక్‌రెడ్డి తదితర నాయకులు

# మేడిపల్లి హెచ్ఎండి లేఔట్ లో నిబంధనల ప్రకారం ఇండ్ల నిర్మాణం జరిగేలా చర్యలు చేపట్టాలి

**ప్రజావాణిలో బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శైలజ కు వినతిపత్రం సమర్పించి న వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు**




**ఉప్పల్,సెప్టెంబర్7,ప్రజాజ్యోతి:** మేడిపల్లి హెచ్ఎండిఏ లేఔట్ లో నిబంధనల ప్రకారం ఇంటి నిర్మాణాలు జరిగేలా చర్యలు చేపట్టాలని బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శైలజ కు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ నుంచి అనుమతులు పొందిన ప్రకారం ఇండ్ల నిర్మాణాలు జరిగేలా చూడాలని కోరుతూ సోమవారం బోడుప్పల్ సర్కిల్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి లో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎంపల్లి పద్మారెడ్డి ఈదునూరి హేమంత్ కుమార్ల ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషన్ శైలజ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు రాజిరెడ్డి, డిఎస్ నాయక్, సాంబయ్య, సంతోష్ రెడ్డి, హనుమాన్ రెడ్డి, శ్రీనివాస్, వెంకటేష్, సతీష్, నవీన్, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్, హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డిల అరెస్టులపై షాబాద్‌లో భగ్గుమన్న బీఆర్ఎస్

**అవినాష్‌రెడ్డి ఆధ్వర్యంలో మహా ధర్నా..**
**రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం**
**రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో**
**అవినాష్‌రెడ్డి ఆధ్వర్యంలో కదం తొక్కిన బీఆర్ఎస్ శ్రేణులు**







**షాబాద్: సెప్టెంబర్ 7 (ప్రజాజ్యోతి)** కేటీఆర్, హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డిల అరెస్టులను నిరసిస్తూ షాబాద్‌లో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనకు దిగాయి. అవినాష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మహా ధర్నాలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.పట్నం అవినాష్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా పట్నం అవినాష్ రెడ్డి మాట్లాడుతూ... రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే కేటీఆర్, హరీశ్‌రావులను అరెస్టు చేశారని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నాయకులపై ఇలాంటి చర్యలు సరికాదని అన్నారు. అరెస్టులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు

అనంతరం కేటీఆర్, హరీశ్‌రావు తదితర బీఆర్ఎస్ నేతలను అసెంబ్లీ వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని షాబాద్ మండల బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నాయకులపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కును కాలరాయొద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గూడూరు నర్సింగరావు, నక్క శ్రీనివాస్‌గౌడ్, శ్రీరామ్‌రెడ్డి, తొంట వెంకటయ్య, ఈదుల కృష్ణగౌడ్, ఇమ్రాన్, గణేష్, ఆరిఫ్, నర్సింలు, సుధాకర్‌తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేటీఆర్, హరీశ్‌రావు అరెస్టులకు నిరసనగా షాబాద్‌లో ధర్నా
పట్నం అవినాష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిరసన
సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డిలపై
షాబాద్, సెప్టెంబర్ 07(విజన్ ఆంధ్ర):
కేటీఆర్, హరీశ్‌రావు అరెస్టులను నిరసిస్తూ షాబాద్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. .

# బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల మధు సూధన్ రెడ్డి రెడ్డి ఇతర నాయకుల అరెస్టుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్,సెప్టెంబర్7,ప్రజాజ్యోతి:** బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల మధు సుధన్ రెడ్డి అక్రమ అరెస్టులపై అలాగే బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల మీద అక్రమ కేసుల మీద ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తీవ్ర ఆగ్రహం,ప్రజా సమస్యలపై ప్రశ్నించినందుకు, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై నిరసన వ్యక్తం చేసినందుకు బీఆర్ఎస్ సీనియర్ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తీవ్రంగా ఖండించారు"ప్రజాపాలన అంటే ప్రజల గొంతు నొక్కడం కాదు.. ప్రజల సమస్యలను పరిష్కరించడం. ప్రజల తరఫున ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం"అని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో 6 గ్యారెంటీలు,420 హామీలు ఇచ్చి ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం,హామీల అమలుపై ప్రశ్నిస్తే సమాధానం చెప్పకుండా పోలీసులతో అక్రమ అరెస్టులు చేయించడం కక్షపూరిత రాజకీయాలకు నిదర్శనమని ఆయన మండిపడ్డారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రతిపక్ష నాయకులపై నిర్బంధాలు, అరెస్టులతో ఉద్యమాలను అణచివేయాలని చూస్తే అది సాధ్యం కాదని స్పష్టం చేశారు. "నాయకులను అరెస్టు చేయగలరు.. కానీ ప్రజల గొంతును అరెస్టు చేయలేరు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజా సమస్యలపై పోరాటం చేయడాన్ని ఆపే ప్రసక్తే లేదు"అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హెచ్చరించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కును గౌరవించాలని, అక్రమ అరెస్టులకు స్వస్తి పలికి ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.ప్రజల కోసం ప్రశ్నిస్తాం.ప్రజల కోసం పోరాడుతాం.అక్రమ అరెస్టు లకు భయపడేది లేదని అన్నారు

# 420 హామీలపై సమాధానం చెప్పలేక కాంగ్రెస్ దౌర్జన్యాలు..

**జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి**
**ఎమ్మెల్యేలపై దాడి భగ్గుమన్న బిఆర్ఎస్ శ్రేణులు**
**నాగార్జున సాగర్ రహదారి దిగ్బంధం**
**కిలోమీటర్ల మేర నిలిచిన ట్రాఫిక్**
**రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం**





**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 7 ప్రజాజ్యోతి:** తెలంగాణ ప్రజలకు తామిచ్చిన 420 బూటకపు హామీలపై బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిలదీస్తారనే భయంతో వారిని అసెంబ్లీకి రానీయకుండా కాంగ్రెస్ పాలకులు పోలీసులతో దౌర్జన్యం చేయించారని జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు , మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మండిపడ్డారు. సోమవారం ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాలకు తొలిరోజునే బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను రానివ్వకుండా బయటే పోలీసులతో అడ్డుకుని , వారిపై దౌర్జన్యానికి దిగడానికి నిరసనగా బిఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి. ఎమ్మెల్యేలపై దాడి విషయం తెలిసిన వెంటనే యువ నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మంగల్ పల్లి గేట్ వద్ద సాగర్ రహదారిపై పార్టీ కార్యకర్తలు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. గంటపాటు సాగర్ రహదారిని బిఆర్ఎస్ కార్యకర్తలు దిగ్బంధించడంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. వందల సంఖ్యలో పార్టీ కార్యకర్తలు హఠాత్తుగా రోడ్లపైకి రావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. కార్యకర్తలను నెట్టివేసి ట్రాఫిక్ ను క్లియర్ చేయడానికి పోలీసులు ప్రయత్నించగా బిఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకున్నారు. ఆగ్రహించిన బిఆర్ఎస్ కార్యకర్తలు సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి , ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. అప్పుడే అక్కడికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి కార్యకర్తలను సముదాయించి ట్రాఫిక్ క్లియర్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వంద రోజుల్లో నెరవేరుస్తామని ఇచ్చిన హామీలను వెయ్యి రోజులైనా అమలు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ హామీలపై , మోసాలపై బిఆర్ఎస్ పార్టీ గత వారం రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపట్టడంతో అధికార పార్టీకి వెన్నులో వణుకు మొదలైందని చెప్పారు. బిఆర్ఎస్ ఉద్యమంలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని కాంగ్రెస్ పార్టీని ఎండగడుతున్నారని , దీంతో కాంగ్రెస్ దిక్కుతోచని స్థితిలో పడిపోయిందని అన్నారు. అసెంబ్లీలో కేటీఆర్ , హరీశ్ రావు , సబితమ్మ బృందాన్ని ఎదుర్కోవడం తమవల్ల కాదని తెలిసే పోలీసులుతో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై దౌర్జన్యం చేయించి , అసెంబ్లీకి రాకుండా అడ్డుకున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. 22ఎ పేరుతో కాంగ్రెస్ భూ దోపిడీ , కాంగ్రెస్ 420 హామీలు , రెండు లక్షల ఉద్యోగాల భర్తీ , ఉపాధ్యాయ , ఉద్యోగుల , రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు , పాలిటెక్నిక్ విద్యార్థుల ఉద్యమం , ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల తదితర అంశాలపై బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు సమాధానం చెప్పలేక కాంగ్రెస్ అరాచక పద్ధతులను ఎంచుకుందని ఆయన మండిపడ్డారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు అగౌరవంగా వ్యవహరించిన సంఘటన యావత్ తెలంగాణ సమాజాన్ని తీవ్రంగా కలచివేసిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఎంత అణచివేయాలని ప్రయత్నించినా తెలంగాణ ప్రజలు అంతకు మించి తిరగబడతారనే వాస్తవాన్ని కాంగ్రెస్ పాలకులు గమనించాలని ఆయన సూచించారు. అణచివేతలు మానుకుని హామీల అమలు , ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని ఆయన పాలకులకు హితవు పలికారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు , జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి , రైతుబంధు మాజీ అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్ , చిలుకల బుగ్గరాములు , చీరాల రమేష్ , మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ ఏర్పుల చంద్రయ్య , మాజీ ఎంపిపి కృపేష్ , బూడిద రాంరెడ్డి , మహిళా నాయకురాలు నీలం శ్వేత , మాధవి , మున్సిపల్ అధ్యక్షులు కొప్పు జంగయ్య , గౌతంరెడ్డి , కళ్యాణ్ నాయక్ , కందాడి లక్ష్మారెడ్డి , ఏనుగు నరేందర్ రెడ్డి , సీనియర్ నాయకులు కోరె జంగయ్య , కాలె గణేష్ , సుల్తాన్ , పొట్టి శ్రీకాంత్ , కొంగ్రు ప్రవీణ్ , వనం శ్రీనివాస్ , సామ రవీందర్ రెడ్డి , మేడ్చల్ రాంరెడ్డి , మల్లేష్ యాదవ్ , వెంకటేష్ , శ్రీశైలం , యువత నాయకులు జెర్కోని రాజు , తిరుమల్ రెడ్డి , భద్రీనాథ్ , కాజ మహమ్మద్ , కలకొండ బాష , సొహాయిల్ , ఆనంద్ రెడ్డి , బాలకృష్ణ గౌడ్ , విద్యార్థి నాయకులు నిట్టు జగదీష్ , బొట్టు ప్రవీణ్ , నర్సగల్ల ప్రవీణ్ , ప్రసాద్ గౌడ్ , మధు , పవన్ గౌడ్ , తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలి

**రాష్ట్ర ఎస్సీ మోర్చా కోశాధికారి తాండ్ర రవీందర్**
**అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న బిజెపి నేతల ముందస్తు అరెస్ట్**



**యాచారం, సెప్టెంబర్ 07 (ప్రజాజ్యోతి):** పోలీసుల జులుం నశించాలని బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున నినదించారు. విద్యార్థులకు వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలన్న బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల బిజెపి శ్రేణులంతా అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతున్న వారిని పోలీసులు మందస్తుగా అరెస్టు చేసి డబిర్ పూర్ పోలీస్ స్టేషన్కు తరలించారు. అరెస్టుల నేపథ్యంలో నాయకుల ఆందోళనలు మిన్నంటాయి. సీఎం డౌన్ డౌన్ అంటూనే కాంగ్రెస్ పాలనలో పోలీసుల జులుం నశించాలి అంటూ కాంగ్రెస్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ మోర్చా కోశాధికారి, మండల బిజెపి మాజీ అధ్యక్షులు తాండ్ర రవీందర్ మాట్లాడారు. శాంతియుతంగా అసెంబ్లీ ముట్టడికి వెళ్తుంటే పోలీసులు అక్రమ నిర్బంధాలకు పాల్పడ్డారని ఆరోపించారు. నిర్బంధాలతో ఉద్యమాలకు అడ్డుకట్ట వేయలేరని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ ఫీజుల రియంబర్స్మెంట్ తో విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనకు రోజులు దగ్గర పడ్డాయని తెలంగాణలో రానున్నది బిజెపి ప్రభుత్వమేనని చెప్పారు. అరెస్ట్ అయిన వారిలో పలువురు నాయకులు ఉన్నారు.

# హామీలు 420.. అమలు ఏదీ?

## మాజీ డిసిఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి

## ఆర్డీవోకు వినతిపత్రం.. సబితా ఇంద్రారెడ్డి అరెస్టుపై చేవెళ్లలో మెరుపు ధర్నా





**చేవెళ్ల సెప్టెంబర్ 07(ప్రజా జ్యోతి):** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశాయి. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు కాలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ అధిష్ఠానం ఇచ్చిన ఏడు రోజుల నిరసన పిలుపులో భాగంగా ఆరో రోజు చేవెళ్లలో ఆందోళనలు నిర్వహించారు. చేవెళ్ల మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయంలోని ప్రజావాణి కేంద్రానికి చేరుకున్న నాయకులు కాంగ్రెస్ ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలని కోరుతూ ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డీసీఎంఎస్ మాజీ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, వాటిలో ఒక్కదానినీ పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. రైతు రుణమాఫీ, రైతుబంధు పెంపు, మహిళలకు ఆర్థిక సాయం, నిరుద్యోగ భృతి వంటి ప్రధాన హామీలను ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అమలైన సంక్షేమ పథకాలను నిలిపి వేయడంతో పేద, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దాకా ప్రజల తరఫున పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

**సబిత అరెస్టుపై బీఆర్ఎస్ మెరుపు ధర్నా**

మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అరెస్టును నిరసిస్తూ చేవెళ్లలో బీఆర్ఎస్ శ్రేణులు మెరుపు ధర్నా చేపట్టాయి. కేటీఆర్, హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డిలను పోలీసులు అరెస్టు చేశారంటూ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజాపూర్ ప్రధాన రహదారిపై బైఠాయించి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, ప్రజల సమస్యలపై ప్రశ్నించే గొంతులను అణిచివేయడం సరికాదని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. ఈ కార్యక్రమాల్లో నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ దేశమల్ల ఆంజనేయులు, మున్సిపల్ కౌన్సిలర్లు దూత మల్లేష్, డప్పు సువర్ణచందు, కురువ మంగమ్మ మల్లేష్, దేవులపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు శేరి శివారెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్ భాస్కర్‌రెడ్డి, యువజన అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, గోనె కరుణాకర్ రెడ్డి, నరేందర్, బ్యాగరి నర్సింలు, బ్యాగరి సుదర్శన్, ఎన్.కృష్ణారెడ్డి, దండు సత్యం, ఊరడి రాంప్రసాద్, బ్యాగరి అనిల్, కడమంచి ఆనంద్, మాధవ రెడ్డి, తలారి యాదయ్య, ఎండి.జహీద్, సర్పంచ్ మల్లారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, మండల ఉపాధ్యక్షులు రామగౌడ్, మాజీ సర్పంచ్ నర్సింలు, రామస్వామి, శ్యామ్ రావు, శంకరయ్య, చాకలి కృష్ణ, భాస్కర్ రెడ్డి, ఆసిఫ్, ఉపేందర్, సోషల్ మీడియా ఇన్చార్జ్ రవికుమార్, రఘు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# భగ్గుమన్న శంకర్ పల్లి సబితా ఇంద్రారెడ్డి అవమానంపై పార్టీ శ్రేణుల నిరసనలు....

## అసెంబ్లీ సాక్షిగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు పరాభవం - కాంగ్రెస్ తీరుపై నిరసన

## తెలంగాణ తొలి మహిళా మంత్రి సబితా ఇంద్రారెడ్డికి మద్దతుగా శంకర్ పల్లిలో ఆందోళన

**శంకర్ పల్లి: సెప్టెంబర్ 07( ప్రజా జ్యోతి )** అసెంబ్లీ సాక్షిగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు జరిగిన పరాభవాన్ని నిరసిస్తూ, తెలంగాణ తొలి మహిళా మంత్రి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి, మహేశ్వరం శాసనసభ్యురాలు పి. సబితా ఇంద్రారెడ్డి గారిపై కాంగ్రెస్ ప్రభుత్వం, పోలీసులు అనుచితంగా ప్రవర్తించిన తీరును ఖండిస్తూ శంకర్ పల్లిలో బి ఆర్ ఎస్ పార్టీ భారీ నిరసన కార్యక్రమం చేపట్టింది. శంకర్ పల్లి మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున రోడ్డుపైకి వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మహిళా నాయకురాలిని అవమానించడం దారుణమని, ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే క్షమాపణ చెప్పాలని, బాధ్యులైన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని బి ఆర్ ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను ంఈ నిరసనలో శంకర్ పల్లి దీ=ా మండల నాయకులు, కార్యకర్తలు



పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వచ్ఛ వాయు దివస్--2026 సందర్భంగా 14 సర్కిళ్లలో అవగాహన కార్యక్రమాలు

## బహిరంగంగా చెత్త దహనం చేయవద్దు-శాస్త్రీయ పద్ధతిలో వ్యర్థాల నిర్వహణకు సహకరించాలి



**ఉప్పల్,సెప్టెంబర్7,ప్రజాజ్యోతి:** స్వచ్ఛ వాయు దివస్--2026 సందర్భంగా మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ( ఎం ఎం సి ) ఆధ్వర్యంలో సోమవారం కార్పొరేషన్ పరిధిలోని 14 సర్కిళ్లలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలు, పారిశుద్ధ్య సిబ్బంది, సంబంధిత విభాగాల అధికారులు, ఇతర భాగస్వాములు పాల్గొని స్వచ్ఛమైన గాలి, పరిశుభ్రమైన పరిసరాలు,బాధ్యతాయుత మైన వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ముఖ్యంగా మున్సిపల్ ఘన వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో దహనం చేయకుండా నివారించడం, వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, వాయు కాలుష్యాన్ని తగ్గించడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రతి ఒక్కరూ తమ పరిసరాల్లో చెత్తను బహిరంగం గా కాల్చకుండా,తడి--పొడి వ్యర్థాలను వేరు చేసి మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని సూచించారు. వ్యర్థాలను బాధ్యతారహితంగా పారవేయడం, బహిరంగంగా దహనం చేయడం వల్ల వాయు కాలుష్యం పెరగడంతో పాటు ప్రజల ఆరోగ్యంపై, పర్యావరణం పై ప్రతికూల ప్రభావం చూపుతుందని వివరించారు.

ఇంటర్నేషనల్ డే అఫ్ క్లీన్ ాఅతీ ఫర్ బ్లూ స్కిస్ ను ఐక్యరాజ్యసమితి సాధారణ సభ 2019 డిసెంబర్ 19న రిజల్యూషన్ 74/212 ద్వారా ప్రకటించింది. 2020 నుంచి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 7న ఈ దినోత్సవాన్ని పాటిస్తున్నారు. వాయు కాలుష్యం నివారించ గలిగినప్పటికీ మానవ ఆరోగ్యానికి, ముఖ్యంగా అత్యంత సున్నితమైన వర్గాలకు, పర్యావరణ వ్యవస్థలకు జీవనోపాధులకు తీవ్ర ముప్పుగా పరిణమిస్తోందనే అంశంపై ఈ దినోత్సవం అవగాహన కల్పిస్తుంది."బ్లూ స్కైస్" అనేది ప్రతి ఒక్కరికీ స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన గాలి అందేలా చేయాలనే లక్ష్యానికి ప్రతీకగా నిలుస్తుందని అధికారులు తెలిపారు. స్వచ్ఛమైన గాలి కోసం ప్రభుత్వ విభాగాలు, స్థానిక సంస్థలు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, పౌర సమాజం మరియు ప్రతి వ్యక్తి సమిష్టిగా బాధ్యత తీసుకుని ఆచరణాత్మక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.స్వచ్ఛ వాయు దివస్ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాల ద్వారా బాధ్యతాయుతమైన వ్యర్థాల నిర్వహణ, బహిరంగ చెత్త దహనం నివారణ, పరిశుభ్రత మరియు ప్రజల భాగస్వామ్యం ద్వారా వాయు నాణ్యతనుమెరుగుపరిచేందుకు ఎం ఎం సి తన నిబద్ధతను మరోసారి చాటుకుంది.

"హోల్ అఫ్ గవర్నమెంట్ -- హోల్ అఫ్ సొసైటీ " విధానంతో అన్ని ప్రభుత్వ విభాగాలు, ప్రజలు మరియు ఇతర భాగస్వాముల సమిష్టి భాగస్వామ్యంతో పరిశుభ్రమైన ఆరోగ్యకరమైన, పచ్చదనంతో కూడిన, స్థిరమైన మల్కాజిగిరి నిర్మాణానికి కృషి కొనసాగుతుందని ఎం ఎం సి అధికారులు తెలిపారు.

# పారిశ్రామిక పార్కుకు భూసేకరణ

## ఆలూరులో ఆర్అండ్ఆర్ భేటీ.. రైతులకు పరిహారం, పునరావాసంపై క్లారిటీ

## పాల్గొన్న చేవెళ్ల ఆర్డిఓ పార్థసింహారెడ్డి

**చేవెళ్ల సెప్టెంబరు 7(ప్రజా జ్యోతి):** పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు అడుగులు పడుతున్నాయి. తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీజీఐఐసీ) ప్రతిపాదించిన భూసేకరణపై సోమవారం ఆలూరు గ్రామంలో అధికారులు ఆర్అండ్ఆర్ సమావేశం నిర్వహించారు.ఆర్డీవో పార్థసింహారెడ్డి, గ్రామ సర్పంచ్ భాగ్యమ్మ శేఖర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి భూ యజమానులు, రైతులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రతిపాదిత భూసేకరణ ఎందుకు చేపడుతున్నారు? ప్రక్రియ ఎలా ఉంటుంది? భూములు కోల్పోయే వారికి ఎలాంటి పరిహారం లభిస్తుంది? ప్రభావిత కుటుంబాలకు అందే పునరావాసం, పునరుద్ధరణ (ఆర్అండ్ఆర్) ప్రయోజనాలేంటి? అనే అంశాలపై అధికారులు రైతులకు వివరంగా అవగాహన కల్పించారు. భూసేకరణ అనంతరం చేపట్టనున్న తదుపరి చర్యలను కూడా వివరించారు.

**చట్టం ప్రకారం ప్రయోజనాలు**

ఆర్ఎఫ్ సిటిఎల్ ఏఆర్ఆర్ యాక్ట్- 2013 ప్రకారం అర్హులైన భూ యజమానులు, ప్రభావిత కుటుంబాలకు కల్పించే హక్కులు, పరిహారం, ఆర్అండ్ఆర్ ప్రయోజనాలను అధికారులు వివరించారు. రైతులు తమ సందేహాలు, అభిప్రాయాలను అధికారుల దృష్టికి తీసుకురాగా.. వాటిపై స్పష్టత ఇచ్చారు. పారిశ్రామిక పార్కు ఏర్పాటు, భూసేకరణ ప్రక్రియపై రైతులు సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వ తదుపరి ప్రక్రియకు అవసరమైన సహకారం అందిస్తామని వారు తెలిపారు. రైతులు, గ్రామస్థుల భాగస్వామ్యంతో సమావేశం ప్రశాంతంగా



# అంగరంగ వైభావంగా పోచమ్మ తల్లి బోనాల పండుగ.

## సర్పంచ్ కుమ్మరి లావణ్య చెన్నయ్య ఆధ్వర్యంలో

## భక్తిశ్రద్ధలతో నైవేద్యం సమర్పించిన గ్రామ ప్రజలు





**షాబాద్, సెప్టెంబర్ 07(ప్రజాజ్యోతి )** సంకేపల్లి గూడ గ్రామంలో అమ్మవార్ల బోనాల పండుగ అత్యంత వైభవంగా, ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగింది. గ్రామ సర్పంచి కుమారి చెన్నయ్య ఆధ్వర్యంలో గ్రామ ప్రజలందరూ ఏకమై భక్తిశ్రద్ధలతో పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పండుగ సందర్భంగా గ్రామ మహిళలు బోనాలు ఎత్తుకుని, మంగళవాయిద్యాలు పోతు రాజుల ఆటలుపాటలతో సంప్రదాయ బద్ధంగా ఆలయానికి చేరుకున్నారు. అమ్మవార్లకు బోనాలు సమర్పించి, తమ గ్రామ ప్రజలంతా సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని మనసారా వేడుకున్నారు. సర్పంచ్ లావణ్య చెన్నయ్య ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ వేడుకలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, పెద్ద సంఖ్యలో భక్తులు, గ్రామ పెద్దలు, యువకులు,మహిళలు

# భక్తి భావంతో ఘనంగా రాంపూర్ లో పోచమ్మ తల్లి బోనాలు

## డప్పు చప్పుళ్లు,పోతురాజుల ఆటలతో హోరెత్తిన రాంపూర్





**తలకొండపల్లి,సెప్టెంబర్ 07 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలోని రాంపూర్ గ్రామంలో పోచమ్మ తల్లి బోనాల పండుగ సంబరాలు సోమవారం కనుల పండుగగా,అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఉదయం గ్రామంలోని గ్రామదేవతలకు మహిళలు నీళ్లు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం యువతులు,మహిళలు బోనాలతో ఊరేగింపుగా బయలుదేరారు.మేళతాళాలు,డప్పు నృత్యాలు,పోతురాజుల ఆటల మధ్య మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో గ్రామంలో తిరిగి అమ్మవార్లకు పూజలు నిర్వహించారు.గ్రామంలో ఎన్నడూ లేని విధంగా ప్రతి వాడవాడలా భక్తులు బోనాలు సమర్పించడంతో పండుగ అత్యంత భక్తిభావంతో సాగింది.ఇన్నేళ్లలో ఇంత అద్భుతంగా బోనాల పండుగ జరగడం ఇదే మొదటిసారని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ,సహకరించిన గ్రామ సర్పంచ్,గ్రామ పెద్దలను అభినందించారు.తెల్లవారుజాము నుండే గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బోనాలను అందంగా అలంకరించారు. యువతులు భక్తి పాటలతో ఉత్సాహంగా పాల్గొన్నారు.గ్రామ యువకులు ఊరేగింపుకు పూర్తి ఏర్పాట్లు చేశారు.ప్రతి ఇంటి నుండి బోనాలు తీసుకురావడం విశేషం.అమ్మవారి దయతో గ్రామం సుభిక్షంగా ఉండాలని మహిళలు మొక్కుకున్నారు.గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ పాలకవర్గంతో కలిసి భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు.చిన్నపిల్లలు,పెద్దలు అందరూ కలిసి పండుగను ఎంజాయ్ చేశారు.సాయంత్రం వరకు గ్రామమంతా భక్తి పారవశ్యంలో మునిగిపోయింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మలశ్రీశైలం యాదవ్,ఉప సర్పంచ్ సప్పిడి ఆంజనేయులు,వార్డు సభ్యులు కాకి రాము,లాలమ్మ జంగయ్య,సప్పిడి సునీత కృష్ణయ్య,చంద్రకళ సుధాకర్ కటికెల మధు యాదవ్,తిక్కల జంగిలి,మాజీ ప్రజాప్రతినిధులు,ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలి

## రాష్ట్ర ఎస్సీ మోర్చా కోశాధికారి తాండ్ర రవీందర్

## అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న బిజెపి నేతల ముందస్తు అరెస్ట్



**యాచారం, సెప్టెంబర్ 07 (ప్రజాజ్యోతి):** పోలీసుల జులుం నశించాలని బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున నినదించారు. విద్యార్థులకు వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలన్న బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల బిజెపి శ్రేణులంతా అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతున్న వారిని పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి డబిర్ పూర్ పోలీస్ స్టేషన్కు తరలించారు. అరెస్టుల నేపథ్యంలో నాయకుల ఆందోళనలు మిన్నంటాయి. సీఎం డౌన్ డౌన్ అంటూనే కాంగ్రెస్ పాలనలో పోలీసుల జులుం నశించాలి అంటూ కాంగ్రెస్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ మోర్చా కోశాధికారి, మండల బిజెపి మాజీ అధ్యక్షులు తాండ్ర రవీందర్ మాట్లాడారు. శాంతియుతంగా అసెంబ్లీ ముట్టడికి వెళ్తుంటే పోలీసులు అక్రమ నిర్బంధాలకు పాల్పడ్డారని ఆరోపించారు. నిర్బంధాలతో ఉద్యమాలకు అడ్డుకట్ట వేయలేరని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ ఫీజుల రియంబర్స్మెంట్ తో విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనకు రోజులు దగ్గర పడ్డాయని తెలంగాణలో రానున్నది బిజెపి ప్రభుత్వమేనని చెప్పారు. అరెస్ట్ అయిన వారిలో పలువురు నాయకులు ఉన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# జె వి కాలనీ రాఘువేంద్ర కాలనీ లో ఆకాశాన్ని అంటుతున్న అక్రమ నిర్మాణాలు

### చిన్న చిన్న గుడిసెలు కూలుస్తున్న సిఎంసి అధికారులు ఆకాశాన్ని అంటుతున్న భవనాలు కనిపించడం లేదా?

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 07(ప్రజాజ్యోతి):** భవన నిర్మాణా నిబంధనలను మరింత ఖచ్చితంగా అమలు చేయాలని ఓవైపు సిఎంసి కమిషనర్ సృజన ఐఏఎస్ ఆదేశాలు ఇస్తుంటే అందుకు విరుద్ధంగా శేరిలింగంపల్లి సర్కిల్ 49 లో టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గంలో భారీగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న ఒకపక్క భవనాలు కూలిపోతున్న ప్రజలు చనిపోతున్న అక్రమ నిర్మాణాలు మాత్రం అరికట్టలేకపోతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు. తూతూ మంత్రంగా ఒక టీపీఎస్ అధికారిని సస్పెండ్ చేసి చేతులు దులుపుకున్నారు.అక్రమ నిర్మాణాలపై ఎన్నో పత్రికలలో కథనాలు వచ్చిన ప్రజా సంఘాలు ఫిర్యాదు చేసిన అక్రమ నిర్మాణాలపై ప్రజావాణిలో కుప్పలు కుప్పలుగా ఫిర్యాదులు వచ్చిన టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న తీరుపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.శేరిలింగంపల్లి సర్కిల్ 49 లో రాఘవేంద్ర కాలనీ మెయిన్ రోడ్డులో హై టెన్షన్ వైర్ లైన్లో భారీ అక్రమ నిర్మాణం జరుగుతున్న, అదేవిధంగా భారీ షెడ్ రెండుసార్లు అధికారులు కుల్చివేసిన అదే షెడ్డు ఇప్పుడు అద్దాలతో సుందరంగా తీర్చిదిద్దారు. మరి ఇప్పుడు ఆ షెడ్డు లీగల్ అయ్యిందా? అధికారుల చేతులు తడిపారా? అదే విధంగా జె వి కాలనీలో ఆకాశానికి అందేటట్టు ఏడంతస్తుల భవనం నిర్మిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులకు కనబడడం లేదా? ఏదైనా ప్రమాదం జరిగితేనే హడావుడి చేయడం మళ్లీ మామూలే అవుతుంది. సరియైన రోడ్లు లేకుండా నీటి వసతులు లేకుండా పార్కింగ్ సౌకర్యం లేకుండా చిన్న చిన్న గల్లీలలో 6,7 అంతస్తుల భవనాలను నిర్మిస్తున్నారు. ఆ భవనాలు అన్ని కమర్షియల్ కమర్షియల్ భవనాలు హాస్టల్స్, పాఠశాలలు, ఐటీ కంపెనీలు, హోటల్స్, తదితర వ్యాపార సముదాయాన్ని నిర్మిస్తున్నారు.అట్టి నిర్మాణాలకు ఏ సౌకర్యాలు లేవు? కనీసం పార్కింగ్ సౌకర్యం కూడా లేదు చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజలకు చాలా ఇబ్బందికరంగా ఉంటుందని వారు తెలిపారు.




పత్రికల్లో వచ్చిన కథనాలను చూసి కూడా జోనల్ కమిషనర్ డిప్యూటీ కమిషనర్లు ఎటువంటి చర్య తీసుకోకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఇప్పటికైనా సిఎంసి అధికారులు అక్రమ నిర్మాణాలను పర్యవేక్షించి పరిశీలించి అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# హాస్టళ్లకు సొంత భవనాలేవీ?

### 2018 నుంచి అద్దె భవనాల్లోనే
### సొంత స్థలం కేటాయించి నిర్మాణాలు చేపట్టాలి
### పీడీఎస్‌యూ, టీజీ ఎంఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాలు




**చేవెళ్ల సెప్టెంబర్ 07(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ ఎస్సీ బాలుర, బాలికల పోస్ట్‌మెట్రిక్ కళాశాల వసతి గృహాలకు సొంత స్థలం కేటాయించి శాశ్వత భవనాలు నిర్మించాలని పీడీఎస్‌యూ, టీజీ ఎంఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో ఎంపీడీవో బన్సీలాల్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు ఖానాపురం రాజేష్, కవేలి రాములు, ఎం.చందు మాట్లాడుతూ.. రాజకీయ పార్టీల కార్యాలయాలు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలకు వెంటనే నిధులు కేటాయించి నిర్మాణాలు చేపడుతున్న ప్రభుత్వం.. విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే హాస్టల్ భవనాల నిర్మాణాన్ని మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు.

**2018 నుంచి అద్దె భవనాల్లోనే**

చేవెళ్ల మండల కేంద్రంలో 2018లో వసతి గృహాలు ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటివరకు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం నుంచి అద్దె సొమ్ము సకాలంలో రాకపోవడంతో భవన యజమానులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. అద్దె భవనాల్లో విద్యార్థులకు కనీస సౌకర్యాలు కూడా అందడం లేదని ఆరోపించారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని వెంటనే సొంత స్థలం కేటాయించి వసతి గృహాల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుండా నిర్లక్ష్యం చేస్తే మంత్రులు, ఎమ్మెల్యేలను అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ నాయకులు పాల్గొన్నారు.

# కేసీఆర్ గైర్హాజరు కథేంటీ...

**హైదరాబాద్ :** తెలంగాణ శాసనసభ సమావేశాలు ప్రారంభమైనప్పుడల్లా రాజకీయ వర్గాల్లోనూ, సాధారణ ప్రజానీకంలోనూ నలిగే ఏకైక ప్రశ్నకు బీఆర్ఎస్ నుంచి ఇప్పటివరకు స్పష్టమైన సమాధానం లభించలేదు . అసలు కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు వెళ్లరు అనేదే ఆ ప్రశ్న. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సభకు రాని కేసీఆర్ రాజీనామా చేయాలి అంటూ వరుస ధర్నాలు, ఆందోళనలు చేపడుతున్న వేళ.. ఆయన నిర్వహించిన బీఆర్ఎస్ఎల్పీ సమావేశంపై అందరి దృష్టి పడింది. కానీ అక్కడ కూడా రేవంత్‌ను బూతుల రాయుడు అంటూ తీవ్ర పదజాలంతో విమర్శించారే తప్ప, తాను సభకు హాజరుకాకపోవడానికి గల అసలు కారణాలను చెప్పడంలో కేసీఆర్ మళ్లీ విఫలమయ్యారు. త్వరలోనే పాదయాత్ర చేస్తానని ప్రకటించడం ద్వారా తనకు ఆరోగ్య సమస్యలేవీ లేవనే స్పష్టతనిచ్చిన కేసీఆర్, అసెంబ్లీ దాకా అడుగులు పడకపోవడానికి గల సమీకరణాలను మాత్రం గోప్యంగానే ఉంచారు.కేసీఆర్ అసెంబ్లీకి రాకపోవడానికి ప్రధాన కారణం ఆయన భావించే రాజకీయ స్థాయి . దశాబ్దకాలం పాటు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని ఏకఛత్రాధిపత్యంగా ఏలిన తనకు, తానెంతో తేలికగా తీసిపారేసిన రేవంత్ రెడ్డి సభానాయకుడి హోదాలో బెంచీపై కూర్చోవడం కేసీఆర్ మనస్తత్వం అంగీకరించడం లేదనేది బహిరంగ రహస్యం. తనకంటే వయస్సులో, రాజకీయ అనుభవంలో చిన్నవాడైన రేవంత్ ముందు తాను ప్రతిపక్ష నేతగా మైక్ కోసం నిలబడటాన్ని తన స్థాయికి తక్కువగా ఆయన భావిస్తున్నారని భావిస్తున్నారు. అయితే, ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ స్థాయిలు అనేవి స్వయంకృతాపరాధాలు కావు, ప్రజలు తీర్పు ద్వారా కట్టబెట్టే పదవులు మాత్రమే అనే కనీస సత్యాన్ని గులాబీ అధినేత విస్మరిస్తున్నారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.సభకు వెళ్తే రేవంత్ రెడ్డి , కాంగ్రెస్ మంత్రులు తనను వ్యక్తిగతంగా అవమానిస్తారనే భయం కేసీఆర్‌కు ఉందనుకోవడం కూడా పొరపాటే. ఒకవేళ ప్రతిపక్ష నేత స్థాయి వ్యక్తిని సభలో అధికార పక్షం అనుచితంగా అవమానిస్తే, అది రాజకీయంగా సానుభూతిని తెచ్చిపెట్టి కేసీఆర్‌కే మేలు చేస్తుంది. పైగా



కేసీఆర్ సభకు వస్తే పూర్తి స్థాయి గౌరవం ఇస్తాం అని రేవంత్ రెడ్డి స్వయంగా ఒకటిరెండు సార్లు ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌మోహన్ రెడ్డి తనకు ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదనే సాంకేతిక కారణాన్ని చూపి సభను బహిష్కరిస్తున్నారు. కానీ కేసీఆర్‌కు ఆ సమస్య లేదు. ఆయనను అసెంబ్లీ రికార్డులు అధికారిక ప్రతిపక్ష నేత గా గుర్తించాయి, ఆ పదవికి ఉండే క్యాబినెట్ హోదా, సదుపాయాలు కూడా ఆయన ఖాతాలోనే ఉన్నాయి. ఇన్ని అనుకూలతలు ఉండి కూడా కారణం చెప్పకుండా సభకు దూరంగా ఉండటం తీవ్ర అస్పష్టతకు దారితీస్తోంది.బీఆర్ఎస్ నాయకత్వం కేసీఆర్ సభకు వస్తే రేవంత్ తట్టుకోలేడు అంటూ పైపైన చేసే వ్యాఖ్యలు కేవలం కేడర్‌లో ధైర్యాన్ని నింపేందుకు ఉపయోగపడతాయే తప్ప, సాధారణ ఓటరును మెప్పించలేవు. శాసనసభ అనేది ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసే అత్యున్నత వేదిక. అటువంటి వేదికను వదిలేసి, రాజ్యాంగబద్ధమైన ప్రతిపక్ష నేత బాధ్యతను పక్కనబెట్టి ఇతర రాజకీయాలు చేయడం సభా బాధ్యతల నుంచి పారిపోతున్నారనే సంకేతాలు ప్రజల్లోకి వెళ్తున్నాయి. తాను పాల్గొనని సభకు ప్రతిపక్ష నేతగా కొనసాగడం కంటే, ఆ బాధ్యతలను సభకు క్రమం తప్పకుండా వచ్చే కెటిఆర్ లేదా హరీష్ రావు లాంటి క్రియాశీల నేతలకు అప్పగించి ఉంటే బాధ్యతాయుతంగా ఉండేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మొత్తానికి, కేసీఆర్ అనుసరిస్తున్న ఈ సైలెంట్ బాయ్‌కాట్ వ్యూహం కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా పెద్ద ఆయుధంగా మారింది. ప్రజలు ఇచ్చిన ప్రతిపక్ష హోదాను గౌరవించని నేత అంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రచారం రోజురోజుకూ బలాన్ని పుంజుకుంటోంది. డీఎస్సీ, రైతు రుణమాఫీ, కాళేశ్వరం లాంటి కీలక అంశాలపై సభలో నేరుగా ముఖ్యమంత్రితో తలపడి ప్రభుత్వాన్ని డిఫెన్స్‌లో పడేసే అవకాశం స్పష్టంగా ఉన్నప్పటికీ, కేవలం వ్యక్తిగత పట్టింపుల వల్ల ఆ అవకాశాన్ని బీఆర్ఎస్ చేజార్చుకుంటోందని అనుకోవచ్చు.

## అంగరంగ వైభావంగా పోచమ్మ తల్లి బోనాల పండుగ.

### సర్పంచ్ కుమ్మరి లావణ్య చెన్నయ్య ఆధ్వర్యంలో
### భక్తిశ్రద్ధలతో నైవేద్యం సమర్పించిన గ్రామ ప్రజలు



**షాబాద్, సెప్టెంబర్ 07(ప్రజాజ్యోతి )** సంకేపల్లి గూడ గ్రామంలో అమ్మవార్ల బోనాల పండుగ అత్యంత వైభవంగా, ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగింది. గ్రామ సర్పంచి కుమారి చెన్నయ్య ఆధ్వర్యంలో గ్రామ ప్రజలందరూ ఏకమై భక్తిశ్రద్ధలతో పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పండుగ సందర్భంగా గ్రామ మహిళలు బోనాలు ఎత్తుకుని, మంగళవాయిద్యాలు పోతు రాజుల ఆటలుపాటలతో సంప్రదాయ బద్ధంగా ఆలయానికి చేరుకున్నారు. అమ్మవార్లకు బోనాలు సమర్పించి, తమ గ్రామ ప్రజలంతా సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని మనసారా వేడుకున్నారు. సర్పంచ్ లావణ్య చెన్నయ్య ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ వేడుకలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, పెద్ద సంఖ్యలో భక్తులు, గ్రామ పెద్దలు, యువకులు,మహిళలు పాల్గొన్నారు.

## అల్వాల్‌లో ఘనంగా శ్రీ అయ్యప్ప ఫుడ్ కోర్ట్ ప్రారంభం

### ఆదోని సాయినాథ్ - డైరెక్టర్ - సి ఎం ఎస్ విద్యా సంస్థలు




**అల్వాల్, సెప్టెంబర్ 7 ప్రజా జ్యోతి** అల్వాల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ అయ్యప్ప ఫుడ్ కోర్ట్ సోమవారం ఘనంగా ప్రారంభమైంది. 100 శాతం స్వచ్ఛమైన శాకాహార వంటకాలతో ఏర్పాటు చేసిన ఈ ఫుడ్ కోర్ట్ స్థానికులకు, ఆహార ప్రియులకు మరో కొత్త డైనింగ్ వేదికగా అందుబాటులోకి వచ్చింది.సంప్రదాయబద్ధమైన, పండుగ వాతావరణంలో జరిగిన ప్రారంభోత్సవానికి నిర్వాహకులు అతిథులు, శ్రేయోభిలాషులు, స్థానికులను ఆహ్వానించారు. స్వచ్ఛమైన శాకాహారం, తాజా ఆహారం, నాణ్యమైన రుచులు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.ఫుడ్ కోర్ట్‌లో దోశ, ఇడ్లీ తదితర దక్షిణ భారతీయ శాకాహార వంటకాలతో పాటు వివిధ రకాల రుచికరమైన వంటకాలు అందుబాటులో ఉండనున్నాయి. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ఆహ్లాదకరమైన వాతావరణంలో భోజనం ఆస్వాదించేలా సౌకర్యవంతమైన వేదికగా దీనిని తీర్చిదిద్దినట్లు తెలిపారు. ఆదోని సాయినాథ్ - డైరెక్టర్ -జమీూ విద్యా సంస్థలు, బింగి వెంకటేష్ ,సంపత్ నవీన్ హజారు హోయి తమను ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. “మంచి ఆహారం ప్రజలను ఒక్కటిగా కలుపుతుంది” అనే సందేశంతో ప్రారంభమైన శ్రీ అయ్యప్ప ఫుడ్ కోర్ట్ అల్వాల్ పరిసర ప్రాంతాల శాకాహార ప్రియులకు ఆకర్షణీయమైన ఆహార కేంద్రంగా నిలవాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

## దళిత స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

### బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ క్షమాపణ చెప్పాలి
### కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ కే.మాణిక్యం



**చేవెళ్ల సెప్టెంబర్ 07(ప్రజా జ్యోతి):** రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిలో ఉన్న దళిత నాయకుడిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ కే. మాణిక్యం ఖండించారు. రాజకీయ విమర్శలు చేసే సమయంలో రాజ్యాంగ పదవుల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి రాజకీయ నాయకుడిపైనా ఉందని పేర్కొన్నారు. స్పీకర్ పదవికి ప్రజాస్వామ్యంలో ప్రత్యేక గౌరవం, ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. అటువంటి పదవిలో ఉన్న వ్యక్తిపై అసభ్యకరమైన భాషను ఉపయోగించడం బాధ్యతారాహిత్యమని అన్నారు. దళిత వర్గానికి చెందిన స్పీకర్‌ను లక్ష్యంగా చేసుకుని అవమానకర వ్యాఖ్యలు చేయడం ఆ వర్గం ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని పేర్కొన్నారు. “కేసీఆర్ దళితులను రెచ్చగొడుతున్నారు” అని కే. మాణిక్యం ఆరోపించారు. రాజకీయ విమర్శల పేరుతో హద్దులు దాటడం సరికాదన్నారు. తాతా మధుసూదన్ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని స్పీకర్‌కు, దళిత సమాజానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కే. మాణిక్యం డిమాండ్ చేశారు. ఆయన ఎమ్మెల్సీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరారు. ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ గౌరవం, దళితుల ఆత్మగౌరవ పరిరక్షణకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

## బీజేవైఎం రాష్ట్ర నాయకులు తెలంగాణ సంపత్ ను అసెంబ్లీ సాక్షిగా అరెస్టు



**ఉప్పల్,సెప్టెంబర్ 7,ప్రజాజ్యోతి:** బిజెపి పార్టీ చలో అసెంబ్లీ పిలుపుమేరకు బీజేవైఎం రాష్ట్ర నాయకులు తెలంగాణ సంపత్ అసెంబ్లీ సాక్షిగా అరెస్టు చేసిన తెలంగాణ పోలీసులు,15000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకుండా 40 లక్షల మంది తెలంగాణ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కర్రు కాల్చి వాత పెట్టాల్సిందే అని సోమవారం బిజెపి పార్టీ పిలుపు మేరకు ఛలో అసెంబ్లీ కార్యక్రమంలో భాగంగా అసెంబ్లీ ని ముట్టడించిన బీజేవైఎం రాష్ట్ర నాయకులు తెలంగాణ సంపత్ ను బిజెపి నాయకులను కార్యకర్తలను అరెస్టు చేసిన పోలీసులు

## హామీల అమలులో కాంగ్రెస్ విఫలం: బీఆర్ఎస్



**అల్వాల్, సెప్టెంబర్ 7 ప్రజా జ్యోతి** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1,000 రోజులు పూర్తయినా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం అల్వాల్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వం ప్రకటించిన 420 హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ డిప్యూటీ కమిషనర్లు, తహసీల్దార్లకు బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నందికంటి శ్రీధర్, మాజీ కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయడంతో పాటు అర్హులైన కుటుంబాలకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించాలని డిమాండ్ చేశారు. హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీధర్ గౌడ్, డోలి రమేష్, డిల్లీ పరమేష్, అరవింద్, రాజు యాదవ్, లక్ష్మణ్ యాదవ్, వెంకటేష్ యాదవ్, సందీప్, సురేష్, నార్ల సురేష్, ప్రశాంత్, శివ గౌడ్, సాయి గౌడ్, చిన్నం శ్రీనివాస్, శోభ, హేమంత్ పటేల్, వంశీ, ముదిరాజ్, మారుతి ప్రసాద్, మురళి నాయుడు, ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్న బైక్.. వ్యక్తి మృతి

మరొకరికి గాయాలు.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు



**మొయినాబాద్, సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది .సోమవారం సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో ప్రమాదం జరిగింది, ఈ ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా, మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కృష్ణ, నరసింహ అనే ఇద్దరు వ్యక్తులు 1692 నంబర్ గల ద్విచక్ర వాహనంపై అప్పా జంక్షన్ వైపు నుంచి మొయినాబాద్ వైపు ప్రయాణిస్తున్నారు. రాణి మద్రాస్ లిమిటెడ్ కంపెనీ సమీపానికి చేరుకున్న సమయంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డు డివైడర్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ఉన్న కృష్ణకు తీవ్ర గాయాలు కావడంతో ఘటనాస్థలంలోనే మృతి చెందాడు. నరసింహకు గాయాలు కావడంతో వెంటనే ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. మృతుడు కృష్ణ (50) వెంకటయ్య కుమారుడు. నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తిగా పోలీసులు తెలిపారు. గాయపడిన నరసింహ (27) హన్మంతు కుమారుడు, అదే గ్రామానికి చెందినవాడని పేర్కొన్నారు. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. ఘటనపై కేసు నమోదు ప్రక్రియ కొనసాగుతుండగా, ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## శేరిలింగంపల్లి జోనల్ అధికారులతో సమీక్షా సమావేశం:

పెండింగ్ పనులను వేగవంతం చేయాలని అధికారులకు జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ ఐఏఎస్ ఆదేశం



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 07 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి జోన్ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు,పౌర సేవలు,రాబోయే వినాయక చవితి ఉత్సవాల ఏర్పాట్లపై జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ (ఐఏఎస్) అధికారులతో సమగ్ర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.జోనల్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఇంజనీరింగ్,అర్బన్ యోడైవర్సిటీ,శానిటేషన్ ఇతర విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్ మాట్లాడుతూ... జోన్ పరిధిలో కొనసాగుతున్న అన్ని రకాల ఇంజనీరింగ్ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల నాణ్యతలో ఎలాంటి లోపాలు ఉండకూడదని, అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. నగర సుందరీకరణలో భాగంగా అర్బన్ బయోడైవర్సిటీ విభాగానికి చెందిన ప్లాంటేషన్, పార్కుల నిర్వహణ పనులను మరింత వేగవంతం చేయాలన్నారు.ముఖ్యంగా,రాబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని జోన్ వ్యాప్తంగా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని కమిషనర్ ఆదేశించారు.వినాయక విగ్రహాల నిమజ్జనం జరిగే చెరువుల వద్ద లైటింగ్, రోడ్ల మరమ్మతులు,పారిశుధ్యం,తాగునీటి సౌకర్యాలను కల్పించాలన్నారు. పండుగ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు.ప్రజా సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, పౌర సేవలను మరింత మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు.

## దళిత స్పీకర్‌ను అవమానించడం సరికాదు 12 వ వర్డ్ కౌన్సిలర్ అవురం విక్రమ్ రెడ్డి

తాతా మధుసూదన్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విక్రమ్ రెడ్డి
స్పీకర్‌కు, దళిత సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలి డిమాండ్



**మొయినాబాద్, సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి)** గౌరవప్రదమైన రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న దళిత స్పీకర్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అనుచిత వ్యాఖ్యలు, అసభ్య పదజాలం ఉపయోగించడాన్ని మొయినాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, 12వ వార్డు కౌన్సిలర్ అవురం విక్రమ్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో స్పీకర్ పదవికి ప్రత్యేకమైన గౌరవం ఉందని ఆయన పేర్కొన్నారు. దళిత వర్గానికి చెందిన స్పీకర్‌ను ఉద్దేశించి అసభ్య పదజాలంతో మాట్లాడటం బీఆర్ఎస్ నాయకుల అహంకారానికి, దళిత వ్యతిరేక వైఖరికి నిదర్శనమని విక్రమ్ రెడ్డి మండిపడ్డారు. పదవుల అహంకారంతో ప్రతిపక్ష నాయకులు విచక్షణ కోల్పోయి మాట్లాడటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు.
రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్న వారిని గౌరవించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. స్పీకర్‌ను అవమానించడం ఒక వ్యక్తిని అవమానించడం మాత్రమే కాదని, దళిత సమాజం ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యగా భావించాల్సి ఉంటుందని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, స్పీకర్‌కు, దళిత సమాజానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని అవురం విక్రమ్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో హుందాతనం, పరస్పర గౌరవం పాటించాలని సూచించారు. లేనిపక్షంలో ప్రజలే బీఆర్ఎస్ నాయకులకు తగిన బుద్ధి చెబుతారని అవురం విక్రమ్ రెడ్డి హెచ్చరించారు. రాజ్యాంగ విలువలు, సామాజిక గౌరవాన్ని కాపాడే విషయంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ ముందుంటుందని ఆయన స్పష్టం చేశారు.

## గురువులకు ఘన సన్మానం.. విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యం



**అల్వాల్, సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి)** ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని అల్వాల్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గొట్టిముక్కుల అఖిల్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ మాజీ కోఆప్షన్ సభ్యురాలు గొట్టిముక్కుల జ్యోతి శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి అభినందించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అల్వాల్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ భోగేశ్వర్, మండల విద్యాధికారి మురళీకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. తల్లిదండ్రుల తర్వాత విద్యార్థులకు జ్ఞానాన్ని అందించి, వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లేది గురువులేనని పేర్కొన్నారు.కార్యక్రమంలో బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శకుంతల, బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇందిర, సెయింట్ అల్ఫోన్సా పాఠశాల హెచ్ఎం-కరస్పాండెంట్ చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.విద్యార్థులు నేలపై కూర్చోవడాన్ని గమనించిన రంగారెడ్డి జిల్లా డీసీసీ వైస్ ప్రెసిడెంట్ పెంటా రెడ్డి, విద్యార్థుల సౌకర్యార్థం తనవంతు సహాయంగా పాఠశాలకు గ్రీన్ కార్పెట్‌ను అందజేశారు. కార్యక్రమంలో గొట్టిముక్కుల శ్రీనివాస్ గౌడ్, గోవింద్ రెడ్డి, మురళీ గుప్తా, శ్యామయ్య, జగన్నాథం, శశిధర్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశిత గడువులోగా ఫిర్యాదులను పరిష్కరించాలి

ఎంపీడీవో రాధారాణి, తహసిల్దార్ అయ్యప్ప
రెవెన్యూ సమస్యలపై ప్రజావాణిలో 3 ఫిర్యాదులు




**యాచారం, సెప్టెంబర్ 07 (ప్రజాజ్యోతి):** ప్రజావాణిలో ప్రజలు తమ సమస్యలపై సమర్పించిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని ప్రజావాణి నోడల్ అధికారి ఎంపీడీవో రాధా రాణి, తహసిల్దార్ అయ్యప్ప అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల స్థాయి ప్రజావాణి నిర్వహించి ప్రజల వద్ద నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. వివిధ శాఖల నుంచి 17 మంది అధికారులు పాల్గొన్న ప్రజావాణిలో ఆయా గ్రామాల నుంచి రెవెన్యూ సమస్యలపై మూడు ఫిర్యాదులు అందినట్లు చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రజావాణి నిర్వహిస్తుందని చెప్పారు. ఫిర్యాదులు పెండింగ్లో ఉంచకుండా సంబంధిత అధికారులు ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇస్తూనే వాటిని పరిశీలించి నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు.

## దళిత స్పీకర్‌ను అవమానిస్తే సహించేది లేదు

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం...
మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లారం వెంకట్ రెడ్డి



**శంకర్ పల్లి సెప్టెంబర్ 07( ప్రజా జ్యోతి)** రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న దళిత స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని శంకర్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లారం వెంకట్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. స్పీకర్ పదవికి ఉన్న గౌరవాన్ని మరిచి అసభ్య పదజాలంతో మాట్లాడటం బీఆర్ఎస్ నాయకుల అహంకారానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. దళిత స్పీకర్‌ను అవమానించడం అంటే యావత్ దళిత సమాజాన్ని అవమానించడమేనని అన్నారు. తాతా మధుసూదన్ వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, స్పీకర్‌కు, దళిత సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలే బీఆర్ఎస్ నాయకులకు తగిన గుణపాఠం చెబుతారని బొల్లారం వెంకట్ రెడ్డి హెచ్చరించారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్ పై బిఆర్ఎస్ ఏం ల్ సి తాతా మధు వ్యాఖ్యలు దళిత ద్రోహానికి పరాకాష్ట

మందుముల పరమేశ్వర్ రెడ్డి ఫైర్



ఉప్పల్,సెప్టెంబర్7,ప్రజాజ్యోతి: స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బి ఆర్ ఎస్ ఎం ఎల్ సి తాతా మధు చేసిన నీచమైన అసభ్య కర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను.అందరి తో సౌమ్యంగా,గౌరవంగా వ్యవహరించే స్పీకర్ ను , వారి తల్లిని కూడా కించపరిచేలా మాట్లాడటం బి ఆర్ ఎస్ సంస్కృతికి నిదర్శనం.ఇది కేవలం వ్యక్తిగత దూషణ కాదు, దళితులపై ఉన్న కుల అహంకారానికి నిదర్శనం. దళితులంటే కెసిఆర్ కుటుంబానికి మొదటి నుండీ చిన్నచూపే. దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేశారు, దళితుడిని డిప్యూటీ సీఎం చేసి అవమానించి తొలగించారు. నేడు దళితు డైన స్పీకర్ ఉన్నత పీఠంపై ఉంటే ఓర్వలేక ఇలాంటి దాడులకు దిగుతున్నారు కారంచేడు ఘటన మరకలు ఇంకా మరువకముందే, అదే దుర్మార్గపు వారసత్వంతో తాతా మధు మాట్లాడటం సిగ్గుచేటు.డిమాండ్:

1.తాతా మధుపై వెంటనే ఎస్సీ / ఎస్ టి అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలి.
2.అతని ఎమ్మెల్సీ సభ్యత్వాన్ని తక్షణమే రద్దు చేయాలి. స్పీకర్ ను దూషించినా కెసిఆర్, కేటీఆర్ క్షమాపణ చెప్పకపోవడం వారి అహంకారానికి నిదర్శనం. దళిత ద్రోహిబి ఆర్ ఎస్ పార్టీని దళిత సమాజం ఎప్పుడో దూరం పెట్టింది అని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి అన్నారు.

## రెడీమిక్స్ ప్లాంట్‌కు అనుమతివ్వొద్దు

ఇబ్రహీంపల్లి వార్డు ప్రజలు డిమాండ్..
కమిషనర్, తహసీల్దార్‌కు వినతిపత్రాలు



**చేవెళ్ల సెప్టెంబర్ 07(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపల్లి వార్డు రెవెన్యూ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న రెడీమిక్స్ సిమెంట్ ప్లాంట్‌కు అనుమతులు ఇవ్వొద్దని వార్డు ప్రజలు డిమాండ్ చేశారు. ఈ మేరకు చేవెళ్ల మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్‌కు, తహసీల్దార్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ.. రెడీమిక్స్ సిమెంట్ ప్లాంట్ ఏర్పాటుతో పరిసర ప్రాంతాల్లో కాలుష్యం పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్లాంట్ నుంచి వెలువడే దుమ్ము, కాలుష్యం కారణంగా పంట పొలాలకు ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. ప్రజల ఆరోగ్యం, పంటల పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ప్లాంట్ నిర్మాణానికి అనుమతి ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, మహమ్మద్ జహీద్, ఖలీం, మహమ్మద్, ఖాలీద్, హైమద్, చాన్ పాషా, గౌస్ పాషా, దశరథ్, జగన్ గౌడ్, రవీందర్ గౌడ్, దథార్ తదితరులు పాల్గొన్నారు.

## కళింగ ఎన్‌క్లేవ్ నివాసి వెంకట సుబ్బమ్మ మృతి

. పార్థివదేహానికి నివాళులర్పించిన మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్



**బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 7 (ప్రజాజ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి 262 డివిజన్ పరిధిలోని ఆర్.ఆర్. నగర్ కళింగ ఎన్‌క్లేవ్ నివాసి అశోక్ కుమార్ సతీమణి వెంకట సుబ్బమ్మ ఆదివారం మధ్యాహ్నం మృతి చెందారు. ఆమె మృతి విషయం తెలుసుకున్న ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ కళింగ ఎన్‌క్లేవ్‌లోని వారి స్వగృహానికి వెళ్లి వెంకట సుబ్బమ్మ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వెంకట సుబ్బమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆమె కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల అశోక్ కుమార్, మల్లేష్ యాదవ్, సుబ్బారావు, విజయ, పవన్ తదితరులతో పాటు హెచ్ఏఎల్ పార్క్ సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక పాలనను ప్రశ్నించేందుకు అసెంబ్లీకి వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అరెస్ట్ చేయడం దుర్మార్గం

### కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 7(ప్రజా జ్యోతి )** కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక పాలనను అసెంబ్లీ వేదికగా ప్రశ్నించేందుకు వర్షాకాల అసెంబ్లీ సమావేశాలకు వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ దుండిగల్ సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ పరిధిలోని దుండిగల్ గండిమైసమ్మ సర్కిల్ కార్యాలయం వద్ద ఈరోజు ఉదయం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమం చేపట్టారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి, ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించేందుకు వెళ్తున్న ప్రతిపక్ష బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అరెస్ట్ చేయడం దుర్మార్గమని అన్నారు. ప్రతిపక్ష ప్రజాప్రతినిధులు ప్రజల తరపున ప్రశ్నించకుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని మండిపడ్డారు. కేవలం నల్ల దుస్తులు ధరించారనే సాకుతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అరెస్ట్ చేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించడం ప్రతిపక్షాల హక్కు మాత్రమే కాకుండా ప్రజల తరపున ఎన్నికైన ప్రజాప్రతినిధుల బాధ్యత అని తెలిపారు. ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించకుండా బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను అడ్డుకోవడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవాలని చూస్తోందని విమర్శించారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజల సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ప్రజల గొంతుకగా బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ నిలుస్తుందని, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# అర్హులకు సంక్షేమ పథకాలు ఎప్పుడు అందిస్తారు?

### కాంగ్రెస్ దగా పాలనపై బీఆర్ఎస్ శ్రేణుల నిరసన

**కత్బుల్లాపూర్ సెప్టెంబర్ 7(ప్రజాజ్యోతి )** అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ శ్రేణులు నిరసనకు దిగారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు, 13 డిక్లరేషన్లు, 420 హామీలను అమలు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చి 1000 రోజులు గడుస్తున్నా హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో వారం రోజుల పాటు చేపడుతున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా సోమవారం ఆరో రోజు అధికారులకు వినతిపత్రాల సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కొంపల్లి, మున్సిపల్ సర్కిల్ కార్యాలయాల ఎదుట బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ ఉన్నతాధికారులకు వినతిపత్రాలు అందజేశారు.



కొంపల్లి సర్కిల్ కార్యాలయంలో..

కొంపల్లి మున్సిపల్ సర్కిల్ కార్యాలయంలో కొంపల్లి, దూలపల్లి, సుభాష్‌నగర్ డివిజన్లకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉప కమిషనర్ లావణ్యను కలిసి వినతిపత్రం సమర్పించారు. అర్హత ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలకు దూరంగా ఉన్న ప్రతి కుటుంబాన్ని గుర్తించి, ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను కాగితాలకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో అమలు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించడంలో నిర్లక్ష్యం చేస్తే ప్రజల తరపున మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, మాజీ కౌన్సిలర్లు చింతల దేవేందర్, డప్పు కిరణ్, బూర్గుబావి సత్యనారాయణ, గంగయోల వెంకటేష్, మంత్రి రఘు, మహేష్, మధు, నరేష్ తదితరులు పాల్గొన్నారు

# అసెంబ్లీలోకి వెళ్లకుండా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అడ్డుకోవడం అప్రజాస్వామికం

### కాంగ్రెస్ 1000 రోజుల విఫల పాలనపై బీఆర్ఎస్ శ్రేణుల నిరసన

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 7(ప్రజాజ్యోతి)** గాజులరామారం: అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకుని అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ తెలంగాణ వ్యాప్తంగా చేపట్టిన ఆందోళనల్లో భాగంగా గాజులరామారం మహాదేవపురం చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించేందుకు వెళు_న్న ప్రజాప్రతినిధులను అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని నాయకులు మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల విఫల పాలనపై నల్ల దుస్తులు ధరించి నిరసన తెలిపేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేయడం



అన్యాయమనివారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన 420 హామీలను అమలు చేయాలని, అసెంబ్లీ సమావేశాలను మరో 30 రోజులు పొడిగించి ప్రజా సమస్యలపై సమగ్రంగా చర్చించాలని డిమాండ్ చేశారు. అనంతరం గాజులరామారం జీహెచ్ఎంసీ కార్యాలయంలో సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, కస్తూరి బాలరాజ్, పెద్దబల్ అంజన్ గౌడ్, హేమలత రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దొడ్ల శ్రీనివాస్, పర్ష శ్రీనివాస్, లావణ్య, ధనలక్ష్మి, భాగ్య తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతును అణచివేయడం కాదు.. ఇచ్చిన హామీలను అమలు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ బాధ్యత అని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు.

# కౌకూర్‌లో పెండింగ్ సీసీ రోడ్డు పనులకు కదలిక

### తుడిమెళ్ల మల్లికార్జున్‌మల్కాజ్‌గిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సామాజిక కార్యకర్త

**అల్వాల్, సెప్టెంబర్ 7 ( ప్రజా జ్యోతి ):** కౌకూర్, యాప్రాల్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులకు సంబంధించి కదలిక వచ్చింది. మల్కాజ్‌గిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సామాజిక కార్యకర్త తుడిమెళ్ల మల్లికార్జున్ ఆధ్వర్యంలో మల్కాజ్‌గిరి జోన్ జోనల్ కమిషనర్ సాంచిత్ గంగ్వార్, ఐఏఎస్‌ను కలిసి కాలనీల్లో నెలకొన్న సమస్యలను వివరించారు. సమాల లక్ష్మీనగర్‌లో ప్రతిపాదిత సీసీ రోడ్డు పనులకు జూన్‌లోనే తనిఖీలు పూర్తయినప్పటికీ ఇప్పటివరకు మంజూరు కాలేదని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా మహదేవ్‌పూర్‌లో ప్రతిపాదించిన సీసీ రోడ్డు పనులకు ఏప్రిల్‌లో తనిఖీలు పూర్తయినా మంజూరు పెండింగ్‌లో ఉందని తెలిపారు. రోడ్లు అధ్వానంగా ఉండటంతో సమాల లక్ష్మీనగర్, మల్లికార్జున్‌నగర్, మహదేవ్‌పూర్ కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పెండింగ్ పనులకు వెంటనే అనుమతులు మంజూరు చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ సాంచిత్ గంగ్వార్ సంబంధిత అధికారులకు లిఖితపూర్వక ఆదేశాలు జారీ చేసి, పెండింగ్ సీసీ రోడ్డు పనుల మంజూరుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం కౌకూర్ మోడల్ మార్కెట్ భవనం వినియోగంపై కూడా కమిషనర్‌తో చర్చించారు. ప్రజల సౌకర్యార్థం నిర్మించిన ఈ భవనాన్ని ఇతర అవసరాలకు మళ్లించకుండా వార్డు కార్యాలయంగా, ఇతర ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు వినియోగించాలని మల్లికార్జున్ కోరారు. ఈ సమావేశంలో ప్రవీణ్‌రెడ్డి, సయ్యద్ అబ్బు నజర్, మహ్మద్ వాజహత్ తదితరులు పాల్గొన్నారు.



# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలకు బీజేపీ ఆందోళన

### అసెంబ్లీ ముట్టడికి పిలుపు.. షాబాద్‌లో బీజేపీ నేతల ముందస్తు అరెస్టులు

### విద్యార్థుల ఫీజు బకాయిలపై బీజేపీ రోడ్డెక్కింది

### ముందస్తు అరెస్టులతో ఆగని ఆందోళన




**షాబాద్, సెప్టెంబర్ 07 ( ప్రజాజ్యోతి )** తెలంగాణలో విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) పోరుబాట పట్టింది. ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ సెప్టెంబర్ 7న అసెంబ్లీ ముట్టడికి బీజేపీ పిలుపునిచ్చిన నేపథ్యంలో షాబాద్ మండలంలో పోలీసులు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలను ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. ప్రివెంటివ్ కస్టడీ కింద అదుపులోకి తీసుకున్న వారిలో బీజేపీ మండల అధ్యక్షుడు మద్దూరి మానయ్య, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కూతురు మహేందర్, మాజీ మండల అధ్యక్షుడు కిరణ్, సీనియర్ నాయకులు లంబడి రాము, రమేష్, నవీన్ గౌడ్, శ్యామ్ సుందర్, ఉపాధ్యక్షుడు శేఖర్, సీనియర్ నాయకులు రాకేష్, శ్రీకాంత్, వివేక్ లను ముందస్తు అరెస్ట్ చేసారు. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడకుండా, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఫీజు బకాయిల కారణంగా విద్యార్థులు, కళాశాలల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వారు విమర్శించారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం బీజేపీ ఆధ్వర్యంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు స్పష్టం చేశారు.

# హలో మాదిగ.. చలో వరంగల్

### ఎమ్మార్పీఎస్ జాతీయ సమావేశాన్ని విజయవంతం చేయాలి

### చేవెళ్ల ఇన్‌చార్జి బ్యాతల శివశంకర్ మాదిగ



**చేవెళ్ల, సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి):** మాదిగ జాతి సమగ్ర అభివృద్ధి, పీడిత వర్గాల హక్కులు, వారి విముక్తి కోసం మరో పోరాటానికి సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులకు చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి బ్యాతల శివశంకర్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ నెల 9న వరంగల్‌లో నిర్వహించనున్న జాతీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. మూడు దశాబ్దాలుగా సాగుతున్న ఉద్యమం సాధించిన విజయాలను సమీక్షించడంతో పాటు, భవిష్యత్ ఉద్యమ కార్యాచరణపై జాతీయ సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల ఇన్‌చార్జిలతో పాటు గతంలో ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసి వివిధ కారణాలతో దూరమైన నాయకులు కూడా రేపు సాయంత్రానికే వరంగల్‌కు చేరుకోవాలని సూచించారు. సమావేశానికి హాజరయ్యే నాయకులంతా తప్పనిసరిగా డ్రెస్‌కోడ్ పాటించాలని, ఉదయం 10 గంటలలోపే సభా హాల్‌కు చేరుకోవాలని తెలిపారు. సభకు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రతి ఒక్కరూ అత్యంత క్రమశిక్షణతో వ్యవహరించాలని కోరారు. జాతీయ సమావేశాన్ని విజయవంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని బ్యాతల శివశంకర్ మాదిగ పిలుపునిచ్చారు.

# అంజయ్య నగర్‌లో వీధిదీపాల ఏర్పాటు

### ముద్దం నర్సింహా యాదవ్ చొరవతో సమస్యకు పరిష్కారం.. హర్షం వ్యక్తం చేసిన స్థానికులు






**బోయిన్ పల్లి, సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి):** హస్మత్‌పేట్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్‌లో పలు ప్రాంతాల్లో వీధిదీపాల సమస్యకు పరిష్కారం లభించింది. మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ చొరవతో సుబ్బారెడ్డి బిల్డింగ్ బ్యాక్‌సైడ్ లైన్, మజీద్ గల్లి, మూసవి చౌరస్తా, అబ్రార్ నగర్, అబ్రార్ నగర్ మజీద్ ప్రాంతాల్లో నూతనంగా వీధిదీపాలను ఏర్పాటు చేశారు. వీధిదీపాలు లేక రాత్రివేళల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్థానికులు సమస్యను ముద్దం నర్సింహా యాదవ్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపారు. దీంతో ఆయా ప్రాంతాల్లో నూతన వీధిదీపాలను ఏర్పాటు చేశారు. వీధిదీపాలు ఏర్పాటు చేయడంతో రాత్రివేళల్లో తమకు ఎదురవుతున్న ఇబ్బందులు తొలగిపోయాయని స్థానికులు తెలిపారు. సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపిన ముద్దం నర్సింహా యాదవ్‌కు వారు కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. స్థానికుల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని ముద్దం నర్సింహా యాదవ్ తెలిపారు.

# నొప్పికి చెక్.. కదలికలకు కొత్త ఊపిరి!

**డాక్టర్ ఆస. లక్ష్మీనరసింహులు**
**ఎంపీటీ ఆర్థోపెడిక్స్ డైరెక్టర్, సహస్ర ఫిజియో రేహాబ్ ఇన్స్టిట్యూట్**
**వరల్డ్ ఫిజియోథెరపీ డే స్పెషల్ స్టోరీ**




**అబ్దుల్లాపూర్మెట్ సెప్టెంబర్ 8 (ప్రజాజ్యోతి):** ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవనశైలిలో శారీరక శ్రమ తగ్గిపోవడం, గంటల తరబడి కంప్యూటర్లు, సెల్‌ఫోన్ల వినియోగం, సరైన భంగిమలో కూర్చోకపోవడం వంటి కారణాలతో మెడ, వెన్ను, భుజాలు, మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. మరోవైపు ప్రమాదాలు, క్రీడా గాయాలు, శస్త్రచికిత్సలు, పక్షవాతం తదితర సమస్యల అనంతరం శరీర కదలికలను తిరిగి పొందేందుకు ఫిజియోథెరపీ ఎంతో కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 8న నిర్వహించే వరల్డ్ ఫిజియోథెరపీ డే సందర్భంగా ఫిజియోథెరపీ ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని రాగల ఎన్నేవ్ రోడ్, సహారా ఎక్స్ రోడ్,మన్సురాబాద్ ఎల్బీనగర్ కు చెందిన ఎంపీటీ ఆర్థోపెడిక్స్ డైరెక్టర్, సహస్ర ఫిజియో రేహాబ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్ ఫిజియోథెరపీ రేహాబిలేషన్స్ అండ్ ఫిట్నెస్ డాక్టర్.ఆస లక్ష్మీ నరసింహులు తెలిపారు.

**మందులతో పాటు పునరావాసం కూడా ముఖ్యం**

ఫిజియోథెరపీ అనేది కేవలం నొప్పిని తగ్గించే చికిత్స మాత్రమే కాదని, శరీర కదలికలు, కండరాల బలం, సమతుల్యత, శారీరక సామర్థ్యాన్ని మెరుగుపరిచి వ్యక్తిని సాధారణ జీవనానికి తీసుకురావడమే ప్రధాన లక్ష్యమని సహస్ర ఫిజియో రేహాబ్ ఇన్స్టిట్యూట్ ఫిజియోథెరపీ సెంటర్ నిర్వాహకులు డాక్టర్ ఆస లక్ష్మీనరసింహులు తెలిపారు.ఆయన మాట్లాడుతూ.. "వెన్నునొప్పి, మెడనొప్పి, మోకాళ్ల సమస్యలు, భుజాల నొప్పులు, క్రీడా గాయాలు, ఎముకల శస్త్రచికిత్సల అనంతర సమస్యలు వంటి అనేక సందర్భాల్లో ఫిజియోథెరపీ ఉపయోగపడుతుంది. అయితే ప్రతి ఒక్కరికీ ఒకే విధమైన వ్యాయామాలు సరిపోవు. రోగి సమస్యను పూర్తిగా అంచనా వేసి, వారి వయస్సు, శారీరక పరిస్థితికి అనుగుణంగా చికిత్స, వ్యాయామాలను సూచించాలి" అని వివరించారు.

**వృద్ధులు.. క్రీడాకారులకు ఎంతో ఉపయోగం**

వృద్ధాప్యంలో కండరాల బలం తగ్గడం, నడకలో ఇబ్బందులు, బ్యాలెన్స్ సమస్యలు ఏర్పడే అవకాశం ఉందని, సరైన పునరావాస కార్యక్రమాల ద్వారా వారి శారీరక చురుకుదనాన్ని మెరుగుపరచవచ్చని డాక్టర్ తెలిపారు. అలాగే క్రీడాకారులకు గాయాల అనంతరం తిరిగి మైదానంలోకి రావడానికి ఫిజియోథెరపీ కీలకంగా పనిచేస్తుందన్నారు.పక్షవాతం వంటి నరాల సంబంధిత సమస్యల అనంతరం కూడా రోగి కోల్పోయిన కదలికలను క్రమంగా మెరుగుపరిచేందుకు



పునరావాస చికిత్స అవసరమవుతుందని పేర్కొన్నారు.

**స్వయంగా వ్యాయామాలు చేయడం సరికాదు**

"ఇంటర్నెట్, సోషల్ మీడియాలో చూసిన ప్రతి వ్యాయామాన్ని నొప్పి ఉన్నవారు స్వయంగా చేయడం సరికాదు. కొన్నిసార్లు తప్పుగా చేసే వ్యాయామాలు సమస్యను మరింత తీవ్రతరం చేసే అవకాశం ఉంది. కాబట్టి నిరంతర నొప్పి, కదలికల్లో ఇబ్బంది లేదా గాయం ఉన్నప్పుడు అర్హత కలిగిన వైద్యుడు, ఫిజియోథెరపిస్టును సంప్రదించి సరైన చికిత్స పొందాలి" అని డాక్టర్ సూచించారు.

**ప్రజల్లో మరింత అవగాహన అవసరం**

ఫిజియోథెరపీపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించేందుకు మరింత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని నిపుణులు పేర్కొన్నారు. క్రమం తప్పకుండా శారీరక చలనం, సరైన వ్యాయామం, సమతుల ఆహారం, సరైన భంగిమను పాటించడం ద్వారా అనేక శారీరక సమస్యలను నియంత్రించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు."కదలికే జీవితం.. కదలికను కాపాడుకోవడమే ఆరోగ్యకరమైన జీవితానికి తొలి అడుగు" అని వరల్డ్ ఫిజియోథెరపీ డే సందర్భంగా డాక్టరు ఆస లక్ష్మీనరసింహులు ప్రజలకు సందేశం ఇచ్చారు.

# న్యూ బోయిన్‌పల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసుకున్న హైదరాబాద్ కలెక్టర్ ప్రియాంక ఆలా**

**బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 7 (ప్రజాజ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గం న్యూ బోయిన్‌పల్లిలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలా సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులతో ఆమె నేరుగా మాట్లాడి, కేంద్రంలో అందుతున్న వైద్య సేవలు, వైద్య పరీక్షలు, మందుల పంపిణీ తదితర అంశాలపై ఆరా తీశారు.అనంతరం ఆరోగ్య కేంద్రంలోని వివిధ విభాగాలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు.రోగులకు వైద్యులు, ఏఎన్ఎంలు అందిస్తున్న సేవల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో అందుతున్న వైద్య సేవలు సంతృప్తికరంగా ఉన్నాయని ఆమె పేర్కొన్నారు.

**మందుల కొరత లేకుండా చూడాలి..**

పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలతో పాటు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారని, రోగులకు



అందించాల్సిన మందులు కూడా అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. వైద్యులు సకాలంలో కేంద్రంలో అందుబాటులో ఉంటూ రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారని చెప్పారు.మందుల కొరతఏర్పడకుండా చర్యలు తీసుకుంటూ, రోగులకు అవసరమైన మందులను సకాలంలో అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.



**జూనియర్ కళాశాల నిర్మాణానికి చర్యలు..**

బోయిన్‌పల్లిలో జూనియర్ కళాశాల నిర్మాణానికి సంబంధించి స్థల సేకరణ ప్రక్రియను చేపట్టి, త్వరితగతిన నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ప్రియాంక ఆలా తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సుష్మ, ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 10న చలో హైదరాబాద్ మహా ధర్నా ను విజయవంతం చేయాలి

**టీజీ ఈ జె ఏ సి హైదరాబాద్ సిటీ ఆధ్వర్యంలో వివిధ శాఖల్లో సన్నాహక సభలు -- చైర్మన్ కట్కూరి శ్రీకాంత్**

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 07 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న న్యాయమైన డిమాండ్ల సాధన కోసం తెలంగాణ గవర్నమెంట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10, 2026న నిర్వహించనున్న చలో హైదరాబాద్ -- మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీజీఈజెఎసి రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది.ఈ పిలుపు మేరకు టీజీఇజేఏసీ హైదరాబాద్ సిటీ చైర్మన్ కట్కూరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నగరంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో సన్నాహక సభలు నిర్వహించారు.సన్నాహక సభలు నిర్వహించిన శాఖలు:

1. నీటిపారుదల శాఖ
2. వాణిజ్య పన్నుల శాఖ -- హెచ్ ఓ డి
3. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్
4. మీడియా అకాడమీ

ఈ సన్నాహక సభల్లో ఉద్యోగులకు సెప్టెంబర్ 10న నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమం యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చలో హైదరాబాద్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

**ఉద్యోగుల హక్కుల సాధన కోసమే పోరాటం**

ఈ సందర్భంగా టీజీఇజేఏసీ హైదరాబాద్ సిటీ చైర్మన్ కట్కూరి శ్రీకాంత్ మాట్లాడుతూ, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల




సాధన కోసం చేపడుతున్న ఈ నిరసన కార్యక్రమం ప్రభుత్వానికి, ప్రజలకు లేదా మరే ఇతర వర్గానికి వ్యతిరేకంగా కాదని, ఉద్యోగుల హక్కులు, న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహిస్తున్న పోరాటమని తెలిపారు.సెప్టెంబర్ 10న నిర్వహించనున్న భారీ "చలో హైదరాబాద్ -- మహా ధర్నా" కార్యక్రమానికి ఈ సన్నాహక సభలు ఒక ముందడుగని పేర్కొన్నారు. ఉద్యోగులంతా ఐక్యంగా, సంఘటితంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఉద్యోగుల ఐక్యత, సంఘటిత పోరాటంతోనే న్యాయమైన డిమాండ్లను సాధించుకోగలమని శ్రీకాంత్ తెలిపారు.

ఉద్యోగులంతా ఐక్యంగా పాల్గొనాలి -- గండూరి వెంకట్

టీజీఈజేఏసీ హైదరాబాద్ సిటీ కన్వీనర్ గండూరి వెంకట్ మాట్లాడుతూ.. టీజీఈజేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ నాయకత్వంలో ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా పనిచేయాలని కోరారు. సెప్టెంబర్ 10న నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని



విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాల్లో హైదరాబాద్ జిల్లా కన్వీనర్ కృష్ణ యాదవ్, నజీర్ అహ్మద్ వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ సెక్రెటరీ టిఎన్జీవోస్ భీమ్ సింగ్, అర్మని రాజు, నీటిపారుదల శాఖ అధ్యక్షులు మన సెక్రెటరీ శిరీష గణేష్ వాణిజ్య పనుల శాఖ అధ్యక్షులు చిన్నన్న కార్యదర్శి, సర్వీస్ కమిషన్ శివకుమార్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. వివిధ శాఖలకు చెందిన గెజిటెడ్ అధికారులు, నాన్-గెజిటెడ్ అధికారులు డీఈవో ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజ్యాంగ పదవిలో ఉన్న స్పీకర్‌ను అవమానించడం ప్రజాస్వామ్యాన్ని అవమానించడమే

**తాతా మధుపై చర్యలు తీసుకోవాలి.. వెంటనే సస్పెండ్ చేయాలి**
**తాత మధు వెంటనే స్పీకర్ గారికి బహిరంగ క్షమాపణ చెప్పాలి**
**తాత మధు పై ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి**
**కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్**



**కొత్తూరు సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి)** గౌరవప్రదమైన రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న దళిత స్పీకర్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అనుచిత వ్యాఖ్యలు మరియు అసభ్య పదజాలం ఉపయోగించడానీ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో స్పీకర్ స్థానానికి ఒక ప్రత్యేకమైన గౌరవం ఉంటుందని,అలాంటిది ఒక దళిత వర్గానికి చెందిన స్పీకర్‌ను పట్టుకొని అంతటి అసభ్య పదజాలంతో దూషించడం బీఆర్ఎస్ పార్టీ యొక్క అహంకారానికి, దళిత వ్యతిరేక వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు,అధికారం పోయే సారికి అహంకారంతో ప్రతిపక్ష నాయకులు విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నారని విమర్శించారు,రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్న వారిని గౌరవించడం కనీస బాధ్యత అని,దళిత స్పీకర్‌ను అవమానించడం అంటే మొత్తం దళిత సమాజాన్ని అవమానించడమేనని స్పష్టం చేశారు.తక్షణమే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, స్పీకర్‌కు మరియు దళిత సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.స్పీకర్‌పై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం కేవలం ఒక వ్యక్తిని అవమానించడం కాదు..రాజ్యాంగ వ్యవస్థను, శాసనసభ గౌరవాన్ని అవమానించడమే.తక్షణమే తాత మధు సుధన్ స్పీకర్ కీ క్షమాపణ చెప్పాలి వెంటనే అతని పైన ౨జ ౨౨ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్ అన్నారు.

# కేటీఆర్ పిలుపుకు నాయకుల కరువు

**బీఆర్ఎస్ నాయకుల కోసం కార్యకర్తల ఎదురుచూపులు**



**శామీర్ పేట్, సెప్టెంబర్ 7,(ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల విఫల పాలనకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమలు చేపట్టాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. దీనిలో భాగంగానే సోమవారం మూడుచింతలపల్లిమున్సిపాలిటీ కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. నిరసన కార్యక్రమాల్లో కార్యకర్తల కంటే నాయకుల కోసం కార్యకర్తలే ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొందని చర్చ సాగుతోంది.పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన నిరసన పిలుపుకు స్థానికంగా ఆశించిన స్థాయిలో స్పందన కనిపించలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా మహిళా కౌన్సిలర్లు, వైస్ చైర్‌పర్సన్ వంటి ప్రజాప్రతినిధుల గైర్హాజరు పార్టీ శ్రేణుల్లో చర్చకు దారితీసింది.పదేళ్ల అధికారంలో ఉన్న సమయంలో హడావుడిగా కనిపించిన నాయకత్వం, ఇప్పుడు కార్యకర్తలను సమీకరించడంలో విఫలమవుతోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేటీఆర్ పిలుపుతో రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నిరసనలు చేపడుతున్న వేళ, స్థానికంగా మాత్రం కార్యక్రమాలు తూతూ మంత్రంగా సాగుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి.ఒకప్పుడు గులాబీ జెండాలతో కళకళలాడిన ప్రాంతంలో ఇప్పుడు కార్యకర్తల సందడి తగ్గిపోవడం పార్టీకి హెచ్చరికగా మారింది. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాల్సిన బాధ్యత ఉన్న నాయకులు ప్రజల్లోకి ఎంతవరకు వెళ్తున్నారనే చర్చ మొదలైంది.ఇదే పరిస్థితి కొనసాగితే మూడు చింతలపల్లిలో బీఆర్ఎస్ ఉనికి ప్రశ్నార్థకంగా మారుతుందా.....? అని మున్సిపాలిటీ ప్రజల్లో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# యెన్కెపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో కమల మోహన్ సార్‌కు ఘన సన్మానం

**విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన ఉపాధ్యాయుడికి వీడ్కోలు**
**పూర్వ విద్యార్థులు, 11వ వార్డు కౌన్సిలర్ మహేష్ ఆధ్వర్యంలో సత్కారం**




**మొయినాబాద్, సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి):** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా ఎన్నో సంవత్సరాలుగా విద్యార్థులకు విద్యాబోధన అందించిన కమల మోహన్ సార్ పదవీ విరమణ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానికులు ఆయనను ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. కమల మోహన్ సార్ తన సేవా కాలంలో ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడంతో పాటు వారి భవిష్యత్తుకు బాటలు వేశారని పూర్వ విద్యార్థులు కొనియాడారు. విద్యార్థుల పట్ల ప్రేమ, అంకితభావంతో పనిచేస్తూ పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. ఆయన సేవలను స్మరించుకుంటూ పూర్వ విద్యార్థులు శాలువాతో సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో యెన్కెపల్లి 11వ వార్డు కౌన్సిలర్ మహేష్ పాల్గొని కమల మోహన్ సార్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సేవలు సమాజ నిర్మాణంలో ఎంతో కీలకమని అన్నారు. విద్యార్థులకు మంచి మార్గనిర్దేశం చేసిన కమల మోహన్ సార్ సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, స్థానికులు పాల్గొని కమల మోహన్ సార్‌కు శుభాకాంక్షలు తెలిపారు,

# నిబంధనలు పాటిస్తూ వ్యాపారాలు నిర్వహించాలి: సైబరాబాద్ సీపీ డా ఎం రమేష్





**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 07 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హోటల్స్,బార్ అండ్ రెస్టారెంట్లు, పబ్స్, హుక్కా సెంటర్ల యజమానులతో సోమవారం సైబరాబాద్ సీపీ కార్యాలయ ఆడిటోరియంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్,ఐపీఎస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, వ్యాపార సంస్థల యజమానులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సైబరాబాద్ సీపీ డా. ఎం.రమేష్ మాట్లాడుతూ... వ్యాపార సంస్థలు చట్టబద్ధంగా,ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ తమ కార్యకలాపాలను నిర్వహించాలని సూచించారు.ప్రతి వ్యాపార సంస్థకు అవసరమైన అన్ని అనుమతులు,లైసెన్సులు తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఫైర్ డిపార్ట్‌మెంట్ ఎన్ఓసీ, సీఎంపీ ఎన్ఓసీ, చీఫ్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ ఎన్ఓసీ, టౌన్ ప్లానింగ్ ఎన్ఓసీ తదితర అవసరమైన అనుమతులను పొందాలని సూచించారు.

సిపిపిఎంఎస్ పోర్టల్ ద్వారా జారీ చేసిన లైసెన్సుల గడువు ముగిసిన వెంటనే వాటిని సకాలంలో రెన్యువల్ చేసుకోవాలని తెలిపారు.సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో లైసెన్సులు పొందిన సంస్థల సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ, పెద్ద సంఖ్యలో హోటల్స్, రెస్టారెంట్లు, పబ్స్ తదితర వ్యాపార సంస్థలు నిర్వహిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని సీపీ తెలిపారు. కొన్ని సంస్థలు సరైన లైసెన్సులు లేకుండానే కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించామని పేర్కొన్నారు.చెల్లుబాటు అయ్యే లైసెన్సులు, అనుమతులు లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

సమావేశంలో వ్యాపార యజమానులు తమ సమస్యలను సీపీ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా వివిధ శాఖలకు సంబంధించిన లైసెన్సులు, అనుమతుల సమయాలు వేర్వేరుగా ఉండటం వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను వివరించారు.దీనిపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని, నిబంధనలకు లోబడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సీపీ అధికారులను సూచించారు.పబ్స్,బార్లు తదితర సంస్థల్లో అనుమతించిన సమయం ముగిసిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ కార్యకలాపాలు కొనసాగించరాదని సీపీ స్పష్టం చేశారు. నిర్ణీత సమయాలను ఖచ్చితంగా పాటించాలని, సమయం ముగిసిన తర్వాత మద్యం విక్రయాలు లేదా ఇతర కార్యకలాపాలు నిర్వహించడం వంటి నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడరాదని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లో బార్ అండ్ రెస్టారెంట్లు లోకి మైనర్లు ను అనుమతించవద్దని సూచించారు.వ్యాపార సంస్థల్లో పనిచేస్తున్న సిబ్బందికి సరైన ఆధార్ ధృవీకరణ,గుర్తింపు పత్రాలు, వయస్సు నిర్ధారణకు సంబంధించిన వివరాలు తప్పనిసరిగా ఉండేలా యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని సూచించారు. మైనర్లను నిబంధనలకు విరుద్ధంగా పనిలోకి తీసుకోవద్దని స్పష్టం చేశారు.హోటల్స్, పబ్స్, రెస్టారెంట్లలో వినియోగదారుల ప్రవర్తనపై కూడా యాజమాన్యాలు ప్రత్యేక దృష్టి పెట్టాలని సీపీ సూచించారు. ఎవరైనా రాజకీయ నాయకుల కుటుంబ సభ్యులు లేదా ఇతర ప్రముఖుల బంధువులమని చెప్పుకుని సిబ్బంది పట్ల దురుసుగా ప్రవర్తించినా, నిబంధనలు ఉల్లంఘించినా వారికి ఎలాంటి ప్రత్యేక మినహాయింపులు ఉండవని స్పష్టం చేశారు. చట్టం అందరికీ సమానమేనని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.బార్లు, పబ్స్‌లలో గ్యాంగ్‌ల మధ్య గొడవలు,ఘర్షణలు జరిగే పరిస్థితులకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వకూడదని సీపీ సూచించారు. ఇటువంటి ఘటనలు ప్రజలకు ఇబ్బందులు కలిగించడంతో పాటు శాంతిభద్రతల సమస్యలకు దారితీస్తాయని తెలిపారు.మాదకద్రవ్యాలు, ఇతర నిషేధిత పదార్థాల వినియోగం, విక్రయాలను పూర్తిగా అరికట్టేందుకు వ్యాపార సంస్థల యాజమాన్యాలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. తెలంగాణలో హుక్కా కార్యకలాపాలు నిషేధించబడిన నేపథ్యంలో,ఎట్టి పరిస్థితుల్లోనూ హుక్కా సెంటర్లను నిర్వహించరాదని సీపీ స్పష్టం చేశారు. సిఓటిపిఎ చట్టంలోని నిబంధనలను ఉల్లంఘిస్తూ హుక్కా కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనల ప్రకారం ఉల్లంఘనలకు పాల్పడితే గరిష్టంగా 7 సంవత్సరాల వరకు జైలు శిక్షతో పాటు రూ.2 లక్షల వరకు జరిమానా విధించే అవకాశం ఉందని తెలిపారు.సైబరాబాద్ పోలీసుల లక్ష్యం వ్యాపారాలను అడ్డుకోవడం కాదని, చట్టబద్ధంగా, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వ్యాపారాలు నిర్వహించే వారికి సైబరాబాద్ పోలీసులు పూర్తి సహకారం అందిస్తారని సీపీ తెలిపారు.అయితే చట్టాలు,నిబంధనలు ఉల్లంఘిస్తూ వ్యాపారాలు నిర్వహించే సంస్థలపై మాత్రం కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.హోటల్స్, రెస్టారెంట్లు, పబ్స్ తదితర సంస్థల యజమానులు పోలీసులకు సహకరిస్తూ నిర్ణీత సమయాలు, లైసెన్సింగ్ నిబంధనలు,సిబ్బంది వయస్సు ధృవీకరణ, మాదకద్రవ్యాల నియంత్రణ, ప్రజా భద్రతకు సంబంధించిన అన్ని నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్, ఐపీఎస్ సూచించారు.ఈ సమావేశంలో అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, ఐపీఎస్, కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, ఐపీఎస్, కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, ఐపీఎస్, శేరిలింగంపల్లి డీసీపీ సీ.హెచ్. శ్రీనివాస్, ఐపీఎస్, ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ నాయకుల పై అక్రమ కేసులు

**నిరసనల లో పాల్గొనని వ్యక్తులపై కూడా కేసులు నమోదు**

**అక్రమ కేసులు పెడితే సహించేది లేదన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**




**ఉప్పల్,సెప్టెంబర్7,ప్రజాజ్యోతి:**ఎన్నికల హామీల అమలును డిమాండ్ చేస్తూ నిర్వహించిన నిరసనలో గాడిదపై హామీల పోస్టర్లు ఏర్పాటు చేసిన ఘటన లో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మేకల మధుసూదన్‌రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసి మల్కాజిగిరి కోర్టులో హాజరుపరచడంపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.మధుసూదన్‌రెడ్డికి కోర్టు బెయిల్ మంజూరు చేసిన అనంతరం ఎమ్మెల్యే ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని నిరసన తెలిపారు.ఈ సందర్భం గా స్టేషన్ హౌస్ ఆఫీసర్ రామలింగారెడ్డిని ఘటనకు సంబంధించిన వివరాలపై ఎమ్మెల్యే ప్రశ్నించారు.నిరసనలో పాల్గొన్న వారిపై కేసులు నమోదు చేయడంపై అభ్యంతరం లేదని, అయితే కార్యక్రమంలో లేని వ్యక్తుల పేర్లను కూడా కేసులో చేర్చడం సరికాదని అన్నారు.బీఆర్ఎస్ పిలుపు మేరకు ఉప్పల్ చౌరస్తా లో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలును ప్రశ్నిస్తూ నిరసన చేపట్టామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భం గా గాడిదలకు ప్రభుత్వ హామీలకు సంబంధించిన పోస్టర్లు అంటించారని చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదు చేయాలనుకుంటే వాస్తవంగా పాల్గొన్న వారిపైనే కేసులు పెట్టాలని కోరారు.నిరసనలో పాల్గొనని వ్యక్తుల పేర్లు కేసులో చేర్చారని, ఒక పెళ్లికొడుకు పేరును సైతం నమోదు చేశారని ఎమ్మెల్యే ఆరోపించారు.హామీలపై ప్రజల తరఫున పోరాడుతామని, ఇలాంటి కేసులపై భయపడేది లేదు.అక్రమ కేసులపై పోరాడుతాం.వీడియోలను పరిశీలించి వాస్తవాలు నిర్ధారించుకోవాలని పోలీసులను కోరారు. "తప్పు ఉంటే తప్పు అని రాయండి.. నిజం ఉంటే నిజం అని కేసు పెట్టండి. అన్యాయం గా కేసులు పెట్టొద్దు"అని ఎమ్మెల్యే పోలీసులను హెచ్చరించారు. రాజకీయ ఒత్తిళ్లకు లోనుకాకుండా నిజాయితీగా విధులు నిర్వహించాలని కోరారు. తమ కార్యకర్తలపైనే కాకుండా నిరసనలో పాల్గొనని వ్యక్తులపైనా అనవసరంగా కేసులు నమోదు చేస్తే ఊరుకునేది లేదని ఎమ్మెల్యే వ్యక్తం చేశారు.అవసరమైతే చట్టపరంగా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే నిరసన నేపథ్యంలో పోలీస్‌స్టేషన్ వద్ద కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# దామరగిద్ద రోడ్డు బురదమయం

**అడుగడుగునా గుంతలు. వాహనదారులకు అవస్థలు**

**రోడ్డు వేయాలని గ్రామస్థుల ఆవేదన**





**చేవెళ్ల, సెప్టెంబర్ 7(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని దామరగిద్ద వార్డుకు వెళ్లే ప్రధాన రహదారి వర్షం పడితే బురదమయంగా మారుతోంది. ఆదివారం రాత్రి కురిసిన వర్షంతో రోడ్డుపై బురద పేరుకుపోవడంతో ద్విచక్ర వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అడుగడుగునా గుంతలు ఉండటంతో గ్రామస్థులు వాటిలో మట్టి పోశారు. అయితే వర్షానికి ఆ మట్టి కూడా బురదగా మారడంతో సమస్య మరింత తీవ్రమైంది. వార్డుకు వెళ్లే ప్రధాన రహదారి కావడంతో విద్యార్థులు సైతం ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర పనులపై వెళ్లేవారికి కూడా రాకపోకలు కష్టంగా మారాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, నాయకులు, అధికారులు స్పందించి నూతన రోడ్డు మంజూరు చేయాలని కోరుతున్నారు.

### ఎమ్మెల్యేకు కనిపించని రోడ్డు

'స్థానిక ఎమ్మెల్యే మా వార్డుకు చాలాసార్లు వచ్చారు. కానీ రోడ్డుపై ఉన్న గుంతలు కనిపించకపోవడం విడ్డూరంగా ఉంది. అభివృద్ధి కోసం పార్టీ మారిన మా ఎమ్మెల్యే సారు.. మా వార్డుకు నూతనంగా రోడ్డు మంజూరు చేయండి" అని బీఆర్ఎస్ పార్టీ వార్డు అధ్యక్షుడు కృష్ణారెడ్డి కోరారు.

### మా గ్రామానికి రోడ్డు వేయండి సారు

"చేవెళ్ల నుంచి మా గ్రామానికి వచ్చే ప్రధాన రహదారి ఇదే. ఈ రోడ్డుపై అడుగుకు ఒక గుంత ఉంది. స్థానికంగా గెలిచిన నాయకులకు కనీసం గుంతలు పూడ్చడానికి కూడా మనసు రావడం లేదు. ఇప్పటికైనా అధికారులు, స్థానిక నాయకులు స్పందించి రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి" అని గ్రామ యువత కోరింది.

# ఎన్ని అడ్డంకులు ఎదురైనా... విద్యార్థుల కోసం పోరాటం ఆపేది లేదు

**నెత్తురు చిందుతుంది కానీ... మా పోరాటం ఆగదు**

**విద్యార్థుల హక్కుల కోసం ఎంతకైనా తెగిస్తాం... ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాం**

**అసెంబ్లీ ముట్టడిలో మొయినాబాద్ బీజేవైఎం నాయకుడు శాపురం శ్రీకాంత్‌కు గాయం**





**మొయినాబాద్, సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి)** పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేవైఎం, బీజేపీ ఆధ్వర్యంలో గత నెల రోజులుగా వివిధ రూపాల్లో ఆందోళనలు నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని నాయకులు ఆరోపించారు. ప్రభుత్వం నుంచి సరైన స్పందన లేకపోవడంతో సోమవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు.ఫీజు బకాయిలు విడుదల కాకపోవడంతో విద్యార్థులు, కళాశాలల యాజమాన్యాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని నాయకులు పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వెంటనే పెండింగ్ ఫీజు బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ముట్టడి సందర్భంగా పోలీసులు, ఆందోళనకారుల మధ్య తోపులాట చోటుచేసుకున్నట్లు నాయకులు తెలిపారు. ఈ ఘటనలో మొయినాబాద్ బీజేవైఎం నాయకుడు శాపురం శ్రీకాంత్‌కు గాయాలయ్యాయి. అనంతరం ఆయనకు చికిత్స అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొయినాబాద్‌కు చెందిన బీజేపీ, బీజేవైఎం నాయకులు మేకగూడెం మహేశ్, చేగురి ఎల్లేష్ గౌడ్, కోరే రామకృష్ణ, జగన్మోహన్, సురేందర్ రెడ్డి, సాయి, వికాస్, రాంచరణ్, ఓంప్రకాష్, వంశీ తదితరులు పాల్గొన్నారు. ఫీజు బకాయిల విషయంలో ప్రభుత్వం ఇకనైనా స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలని నాయకులు డిమాండ్ చేశారు,

# పంట నమోదు చేసుకోవాలి

**డిజిటల్ క్రాప్ సర్వేపై చేవెళ్ల మండల వ్యవసాయ శాఖ సూచన**

**వరి ప్రాధాన్యత రకాలకు క్వింటాకు రూ.500 బోనస్..**

**దరఖాస్తుకు 10వ తేదీ ఆఖరు**



**చేవెళ్ల, సెప్టెంబర్ 7 (ప్రజాజ్యోతి):** రైతులు సాగు చేసిన పంటల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేసే డిజిటల్ క్రాప్ సర్వే కార్యక్రమం చేవెళ్ల మండలంలో కొనసాగుతోందని మండల వ్యవసాయ అధికారి శంకర్‌లాల్ తెలిపారు. మండలంలోని 36 రెవెన్యూ గ్రామాల్లో ప్రభుత్వం నియమించిన వాలంటీర్లు, సిబ్బంది రైతుల పొలాల వద్దకు వెళ్లి పంటల వివరాలను నమోదు చేస్తున్నారని పేర్కొన్నారు. పంట నమోదు ఆధారంగానే పత్తి, మొక్కజొన్న, కందులు, వరి తదితర పంటల ఉత్పత్తులను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. వాలంటీర్లు, సిబ్బంది గ్రామాల్లోని రైతుల పొలాల వద్దకు వచ్చినప్పుడు రైతులు అందుబాటులో ఉండి సాగు చేసిన పంట వివరాలను సరిగ్గా తెలియజేసి నమోదు చేయించుకోవాలని సూచించారు. పంట నమోదు విషయంలో సందేహాలు ఉంటే సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని కోరారు.

### వాలంటీర్ల కొరత

చేవెళ్ల, మల్కాపూర్, గుండాల, అల్లవాడ, పామేనా, కందవాడ, రేగడిగంపూర్, అంతారం, ఈర్లపల్లి, హస్తపూర్ గ్రామాల్లో వాలంటీర్ల కొరత కారణంగా డిజిటల్ క్రాప్ సర్వే పురోగతి మందగించిందని అధికారులు తెలిపారు. చదువుకున్న యువత వాలంటీర్లుగా ముందుకు వచ్చి కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తిచేయడానికి సహకరించాలని కోరారు.

### సన్న వడ్లకు రూ.500 బోనస్

తెలంగాణ ప్రభుత్వం సన్న వరి సాగును ప్రోత్సహించేందుకు ప్రాధాన్యత రకాల వరిని సాగు చేసిన రైతులకు క్వింటాలుకు రూ.500 బోనస్ అందించనుంది. తెలంగాణ సోనా), సాంబా మసూరి, సోనా, జై శ్రీరామ్, మరిన్ని రకాలను సాగు చేసిన రైతులు బోనస్ పొందేందుకు తమ పంట వివరాలను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు.

### 10వ తేదీ వరకు అవకాశం

వరి విత్తనాలు కొనుగోలు చేసిన డీలర్ వద్ద పట్టాదారు పాస్‌బుక్ వివరాలు, మొబైల్ నంబర్‌తో పంట వివరాలను నమోదు చేసుకోవాలి. సొంత విత్తనాలతో సాగు చేసిన రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) వద్ద స్వీయ ధ్రువీకరణ పత్రంతో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. నమోదు చేసుకున్న రైతుల వివరాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని, పంట కొనుగోలు సమయంలో బోనస్ మొత్తాన్ని నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తుందని పేర్కొన్నారు. బోనస్ కోసం దరఖాస్తు చేసుకోని రైతులకు బోనస్ అందదని శంకర్ లాల్ స్పష్టం చేశారు.

# మరణించిన కుటుంబాలకు అండగా.. కేసారం సర్పంచ్ కిష్టయ్య



**మోమిన్ పేట్: సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి)** వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండల పరిధిలోని కేసారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దప్పు ఆనందం తల్లి సుగుణమ్మ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న కేసారం గ్రామ సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.5,000 ఆర్థిక సహాయం అందించారు. గ్రామంలో ఎవరైనా మృతి చెందిన సందర్భంలో కులమత భేదాలు లేకుండా రూ.5,000 చొప్పున ఆర్థిక సాయం అందిస్తూ బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తున్న సర్పంచ్ కిష్టయ్య సేవాభావాన్ని గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు. కష్టకాలంలో ప్రజలకు తోడుగా నిలుస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్న ఆయనను పలువురు ప్రశంసించారు.

# కంటోన్మెంట్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

## సీఈవోకు వినతిపత్రం అందజేసిన బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్



**బోయిన్ పల్లి, సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో కంటోన్మెంట్ ప్రాంతంలోని ప్రజా సమస్యలు మరింత తీవ్రమయ్యాయని బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్ ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనకు నిరసనగా చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా ఆరో రోజు కంటోన్మెంట్ ప్రాంతంలోని వివిధ సమస్యలపై ఆయన ఆధ్వర్యంలో కంటోన్మెంట్ సీఈవో అరవింద్ కుమార్ ద్వివేదికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మన్నె క్రిశాంక్ మాట్లాడుతూ.. కంటోన్మెంట్ ప్రాంతంలో ప్రజలు అనేక మౌలిక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కంటోన్మెంట్‌లో ప్రజావాణి కార్యక్రమం లేకపోవడం, గత ఆరు సంవత్సరాలుగా బోర్డు ఎన్నికలు నిర్వహించక పోవడంతో ప్రజల సమస్యలను పరిష్కరించే వేదిక లేకుండా పోయిందని విమర్శించారు.

**గుంతల రహదారులు అస్తవ్యస్త డ్రైనేజీ..**

కంటోన్మెంట్ పరిధిలో రహదారులు గుంతలమయంగా మారడంతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని క్రిశాంక్ అన్నారు. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో ఈగలు, దోమల సమస్య పెరిగి ప్రజలు అనారోగ్యానికి గురయ్యే పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. మౌలిక వసతులను మెరుగుపరిచి ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని కోరారు.

**.'బ్లాక్ టీషర్ట్ వేస్తే తప్పేంటి?'..**

రాహుల్ గాంధీ అదానీ, అంబానీల ఫొటోలు ఉన్న టీషర్ట్ ధరించి పార్లమెంట్‌కు వెళ్లొచ్చని, తెలంగాణకు చెందిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు బ్లాక్ టీషర్ట్ ధరించి అసెంబ్లీకి వెళితే తప్పేంటని మన్నె క్రిశాంక్ ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందన్నారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ బీఆర్ఎస్ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమంలో శ్రీగణేష్ పాత్ర ఏమిటో ప్రజలకు వివరించాలని ప్రశ్నించారు.

**. 'ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి'..**

వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలన విఫలమైందని ఆరోపించిన క్రిశాంక్.. పాలనలో వైఫల్యాలకు బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌కు రాజీనామాలు కొత్తేమీ కాదని



వ్యాఖ్యానించారు. కంటోన్మెంట్ ప్రాంతంలోని సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ప్రజల తరఫున మరింత ఉధృతంగా పోరాటాలు చేపడతామని ఆయన స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని మన్నె క్రిశాంక్ పేర్కొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు వెంటనే అమలు చేయాలి

## ప్రజావాణిలో తహసిల్దార్ కు విజ్ఞాపన పత్రం అందించిన బిఆర్ఎస్

## పేదలను మోసం చేస్తే ఊరుకోం

## ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేయాల్సిందే

## బిఆర్ఎస్ తాండూర్ ఇంచార్జి శ్రీశైల్ రెడ్డి




**తాండూరు సెప్టెంబర్ 7 ప్రజా జ్యోతి :-** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన ఎన్నికల హామీలలో ముఖ్యం గా 13 డిక్లరేషన్లు ఉన్నాయన్నారు. తాండూరు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి లో మండల బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వీరేందర్ రెడ్డి సమక్షంలో విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీశైల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అమలు చేస్తానన్న సంక్షేమ పథకాలలో ప్రధానంగా 6 గ్యారెంటీలు ఉన్నాయని చెప్పారు. అప్పట్లో ప్రజలకు ఇచ్చిన హామీలు 1000 రోజులు పూర్తి అయినప్పటికి ఒక్క హామీ కూడ పూర్తి స్థాయిలో అమలు కాలేదన్నారు. అదేవిదంగా
ప్రతి ఆడబిడ్డకు మహాలక్ష్మి పథకం ద్వారా నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం, వివాహం అనంతరం తులం బంగారం, స్కూటీ అందించాల్సి ఉందన్నారు. రైతన్నలందరికీ ప్రతి పంటకు రైతు భరోసా, కొరత లేకుండా ఎరువుల పంపిణీ, పంటలకు రూ 500ల బోనస్, 24 గంటల నిరంతర ఉచిత విద్యుత్,రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12 వేల సహాయం,ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు ఇలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. అర్హులైన నిరుద్యోగ యువతకు, నిరుద్యోగ భృతి, ఉద్యోగం, జాబ్ క్యాలెండర్ అమలు. విద్యార్థులకు విద్యా భరోసా, పెండింగ్ ఫీజు బకాయిల చెల్లింపు,వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు, బీడీ కార్మికులకు పెంచిన 4 వేల పింఛన్.ఆటో అన్నలకి ఏడాదికి రూ 12వేల రూపాయలు అందించాలన్నారు. బిసి,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ, విద్యార్థి, యువజన, రైతు వంటి వర్గాలకు ఇచ్చిన అన్ని డిక్లరేషన్ల హామీలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఉమా శంకర్, నారాయణపూర్ యాదప్ప, రామలింగారెడ్డి, మహిళ నాయకురాలు శకుంతల,వేణు గౌడ్,గుర్రంపల్లి మొగులప్ప, ఉదయ్ భాస్కర్ రెడ్డి,రాములు, కేశవ్ రావ్,జే శ్రీనివాస్,ప్రభాకర్ రెడ్డి,రాజేందర్ రెడ్డి,గోపాల్, తదితరులు ఉన్నారు.

# జనగణన, ఎస్ఐఆర్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలి




## తహసీల్దార్లకు కలెక్టర్ దీపక్ తివారి ఆదేశాలు

**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 7( ప్రజా జ్యోతి):** జనగణన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి తహసీల్దార్లతో జూమ్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనగణన ప్రక్రియ అత్యంత ప్రాధాన్యత కలిగినదని, ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. జనగణనపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించడంతో పాటు, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. జనగణన విధులు నిర్వహించే సిబ్బందికి అవసరమైన శిక్షణ, మౌలిక సదుపాయాలు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. నిర్ణీత మార్గదర్శకాలు, గడువులను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో జాప్యం వద్దు: ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా ప్రతి దశను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. మ్యాపింగ్ లేని ఓటర్లు, వివిధ రకాల అనామలీస్ గుర్తించిన ఓటర్లకు తప్పనిసరిగా నోటీసులు జనరేట్ చేసి, సంబంధిత ఓటర్లకు జారీ చేయాలని ఆదేశించారు. నోటీసులు అందుకున్న ఓటర్లకు ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం తగిన సమయం ఇచ్చి విచారణ నిర్వహించాలని సూచించారు.
22ఎ భూములపై ప్రత్యేక దృష్టి: జిల్లాలోని 22ఎ భూముల వివరాలు, పెండింగ్ దరఖాస్తులు, రికార్డుల పరిశీలన తదితర అంశాలపై తహసీల్దార్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. భూముల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. 22ఎ భూములకు సంబంధించి ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని, రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న అంశాల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటాచారి, జెడ్పీ సీఈఓ సుధీర్, ఆర్డీఓ వాసుచంద్ర, సీపీఓ వెంకటేశ్వర్లు, డీపీఓ జయసుధ, ఈ-సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై బిఆర్ఎస్ శాంతియుత ర్యాలీ.





**మోమిన్ పేట సెప్టెంబర్ 7 ప్రజా జ్యోతి )** మోమిన్‌పేట మండల కేంద్రములో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనను నిరసిస్తూ మోమిన్‌పేటలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం శాంతియుత ర్యాలీ నిర్వహించారు.అంబేద్కర్ విగ్రహం నుంచి పాత బస్టాండ్ వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ నినాదాలు చేశారు. అనంతరం పాత బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని, ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు.కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం బిఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని మెతుకు ఆనంద్ పేర్కొన్నారు. రాష్ట్ర నాయకులు రామచంద్రరావు, జెడ్పి మాజీ వైస్ చైర్మన్ బైండ్ల విజయకుమార్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు నరసింహారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దబ్బాని వెంకట్, సర్పంచులు విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, కిష్టయ్య, మాజీ రైతుబంధు అధ్యక్షుడు మహమ్మద్ ఆజీజ్, బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు తిరుపతిరెడ్డి, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, అంజయ్య, ఆయా గ్రామాల టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు ,తదితరులు పాల్గొన్నారు

# ఏకాంబిరి రామలింగేశ్వర జాతరలో ఘనంగా రథోత్సవం

## పూలతో ముస్తాబైన రథం.. ప్రత్యేక పూజలు

## భక్తిశ్రద్ధలతో రథోత్సవంలో పాల్గొన్న గ్రామస్తులు, భక్తులు





**బషీరాబాద్, సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం నీళ్లపల్లి, జలాల్‌పూర్, ఇస్మాయిల్‌పూర్ గ్రామాల మధ్య కొండలలోవెలసినఏకాంబిరిరామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలు రెండు రోజులపాటు ఘనంగా నిర్వహించారు. సోమవారం నిర్వహించిన రథోత్సవానికి వివిధ గ్రామాలతో పాటు కర్ణాటక ప్రాంతం నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.రథోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రథాన్ని పూలతో అందంగా అలంకరించి, అయ్యవారిచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ పెద్దలు, గ్రామస్తులు, యువకులు, భక్తులు కలిసి రథాన్ని లాగారు. రథోత్సవంలో భక్తులు ఉత్సాహంగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దీంతో ఆలయ పరిసరాలు భక్తుల సందడితో కళకళలాడాయి. ఇట్టి జాతరకు ఉత్సవాన్ని పోలీసు వారు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పట్లోళ్ల శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, సర్పంచ్ వేణుగోపాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రుక్మారెడ్డి, గోపాల్ రెడ్డి, ముకుంద, పెంటప్ప, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ ధర్నా




**ధారూర్, సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి):** దళిత స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ టి.పీ.సీ.సీ పిలుపు మేరకు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ విజయభాస్కర్ నాయకత్వం వహించగా, మాజీ జెడ్పీటీసీ కుక్కింద రాములు, మాజీ పి.ఏ.సి.ఎస్ చైర్మన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు ప్రజాస్వామ్య వ్యవస్థలో గౌరవనీయమైన స్పీకర్ పదవిని కించపరిచే విధంగా అసభ్య పదజాలంతో వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండనీయమని అన్నారు. దళిత సమాజ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్న ఇటువంటి వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని పేర్కొన్నారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ లో సీఐకి ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. సంబంధిత వ్యక్తిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చాకల్‌పల్లిలో ఎస్ఐఆర్ ఫేజ్--2 ఓటర్ల సవరణ కార్యక్రమం

చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం చంద్రశేఖర్



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 07** : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని చాకల్‌పల్లి గ్రామ పంచాయతీలో ఎస్ఐఆర్ ఫేజ్--2 ఓటర్ల సవరణ కార్యక్రమంలో భాగంగా నోటీసులు అందుకున్న ఓటర్ల హాజరు కార్యక్రమాన్ని నిర్వహించారు.నోటీసులు అందుకున్న ఓటర్లు ఏఈఆర్ఓ సోమలింగం ఎదుట హాజరై,తమ ఓటు హక్కు తొలగిపోకుండా అవసరమైన ప్రక్రియను పూర్తి చేసుకునేలా అధికారులు సూచనలు అందించారు.ఈ సందర్భంగా చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ నోటీసులు అందుకున్న ప్రతి ఓటరు తప్పనిసరిగా సంబంధిత రెండు గుర్తింపు లేదా అర్హత పత్రాలను సమర్పించి తమ ఓటు హక్కును కాపాడుకోవాలని కోరారు.ఓటు హక్కు ప్రతి పౌరుడి హక్కు అని,దాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా కాపాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాలరాజు నర్సిములు,గ్రామ సర్పంచ్ చెన్నయ్య,నిర్సబ్ తండా సర్పంచ్ నారాయణ,గాజుల చంద్రశేఖర్,చెంచు వెంకటయ్యతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చౌడాపూర్ మండల పీఆర్టీయూ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక





**చౌడాపూర్ మండల (ప్రజా జ్యోతి)** సెప్టెంబర్ 07 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల పీఆర్టీయూ నూతన మండల శాఖ కార్యవర్గాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల శాఖ అధ్యక్షులుగా గులాం మహమూద్,గౌరవ అధ్యక్షులుగా నర్సింలు,ప్రధాన కార్యదర్శిగా ప్రసాద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కార్యవర్గ సభ్యులుగా మండల ఉపాధ్యక్షులుగా కృష్ణ ను ఎన్నుకున్నారు.అదేవిధంగా పీఆర్టీయూ జిల్లా,మహిళా విభాగాలకు సంబంధించిన పలువురిని వివిధ బాధ్యతలకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ వికారాబాద్ జిల్లా కార్యదర్శి అమర్నాథ్,జిల్లా సహాయ అధ్యక్షులు దస్తయ్య,రాష్ట్ర మహిళా సహాయ అధ్యక్షురాలు సర్వమంగళ,జిల్లా ఉపాధ్యక్షులు ఆయూబ్ ఖాన్,జిల్లా కార్యదర్శులు రమేష్,రాజు,వెంకటయ్య,దశరథం,మహిళా సహాయ అధ్యక్షురాలు మంజుల,మహిళా ఉపాధ్యక్షురాలు సమత,మహిళా కార్యదర్శి సునీత తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు పలువురు ఉపాధ్యాయులు,పీఆర్టీయూ నాయకులు అభినందనలు తెలిపారు.ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నూతన కార్యవర్గం కృషి చేయాలని ఆకాంక్షించారు.

# ఎమ్మెల్సీ తాత మధును సస్పెండ్ చేయాలి

దళిత స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పరిగి చందు



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 07** : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలం దళిత స్పీకర్‌పై ఎమ్మెల్సీ తాత మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పరిగి చందు తీవ్రంగా ఖండించారు.సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉన్న ఈ వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు,శాసన వ్యవస్థ గౌరవానికి విరుద్ధమని ఆయన అన్నారు.శాసనసభ స్పీకర్ పదవి అత్యంత గౌరవప్రదమైనదని,ఆ పదవిలో ఉన్న వ్యక్తిపై కులపరమైన లేదా అవమానకర వ్యాఖ్యలు చేయడం ఏమాత్రం సమర్థనీయం కాదని పరిగి చందు పేర్కొన్నారు.బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న ఎమ్మెల్సీ తాత మధు తన వ్యాఖ్యలకు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఇలాంటి వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించి శాసన మండలి నిబంధనల ప్రకారం తాత మధుపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ఆయనను సస్పెండ్ చేయాలని కోరారు.దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని స్పష్టం చేశారు.ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలకు స్థానం ఉన్నప్పటికీ వ్యక్తిగత అవమానాలకు,కుల వివక్షకు తావులేదని పరిగి చందు అన్నారు.ఈ ఘటనపై ప్రతిపక్ష నేత,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ స్పందించి ఎమ్మెల్సీ తాత మధు వ్యాఖ్యలను ఖండించడంతో పాటు దళిత సమాజానికి,స్పీకర్‌కు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.శాసన వ్యవస్థ ప్రతిష్టను కాపాడేందుకు అన్ని రాజకీయ పార్టీలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పరిగి చందు సూచించారు.

# శాసనసభ గౌరవాన్ని కాపాడాలి.. అనుచిత వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పాలి: ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి

స్పీకర్‌ను అవమానించడం బాధాకరం -- బీఆర్ఎస్ నాయకత్వం వైఖరి వెల్లడించాలి.. ప్రజా సమస్యలపై చర్చకు ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధమే

**పరిగి/హైదరాబాద్, సెప్టెంబర్ 07 (ప్రజాజ్యోతి)**: శాసనసభ ప్రజాస్వామ్యానికి అత్యున్నత వేదిక అని, సభా గౌరవాన్ని కాపాడటం ప్రతి సభ్యుడి బాధ్యత అని పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ (ఎస్ఐఆర్) డా. టి. రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గౌరవ స్పీకర్ ప్రసాద్ కుమార్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలు బాధాకరమని, సంబంధిత సభ్యులు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై బీఆర్ఎస్ పార్టీ అగ్రనాయకులు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు స్పందించి తమ వైఖరిని స్పష్టం చేయాలని కోరారు. దళిత స్పీకర్‌ను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం అత్యంత బాధాకరమని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీకి దళితులు,




మహిళలు, బలహీన వర్గాల పట్ల అత్యంత గౌరవం ఉందని స్పష్టం చేశారు. శాసనసభ, శాసన మండలి కార్యకలాపాల నిర్వహణలో స్పీకర్, చైర్మన్‌లకు రాజ్యాంగబద్ధమైన అధికారాలు ఉన్నాయని, వారి నిర్ణయాలను ప్రతి సభ్యుడు గౌరవించాలని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై చర్చించేందుకు ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉందని, బిజినెస్ అడ్వైజరీ కమిటీ నిర్ణయించినన్ని రోజులు సభను నిర్వహించేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉందని తెలిపారు. ప్రజాస్వామ్య విలువలు, సభా సంప్రదాయాలు, రాజ్యాంగబద్ధమైన సంస్థల గౌరవాన్ని కాపాడటం ప్రతి రాజకీయ పార్టీ, ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత అని డా. రామ్మోహన్ రెడ్డి అన్నారు.

# అంత్యక్రియల కోసం రాములు కుటుంబానికి బిఆర్ఎస్ కార్యకర్తల ఆర్థిక భరోసా

కొత్తపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 07** : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రం పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త పెంటల రాములు అకాల మరణం పట్ల గ్రామ బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తీవ్ర దిగ్భ్రాంతి,విచారం వ్యక్తం చేశారు.ఆయన మృతి పార్టీకి,గ్రామానికి తీరని లోటని పేర్కొంటూ,రాములు సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ కార్యకర్తలు పెంటల రాములు కుటుంబ సభ్యులను పరామర్శించి,వారి దుఃఖంలో భాగస్వాములయ్యారు.బాధిత కుటుంబానికి తమ వంతు సహాయంగా ఆర్థిక సాయం అందజేసి,కుటుంబానికి అండగా నిలిచారు.రాములు కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని,భవిష్యత్తులోనూ అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.పార్టీ కోసం రాములు చేసిన సేవలు,కార్యకర్తలతో ఆయనకు ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా నాయకులు గుర్తుచేసుకున్నారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని,కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని వారు ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు,గ్రామ ఉప సర్పంచ్ ఎడ్ల రాములమ్మ శ్రీనివాస్,పల్లెమోని హనుమంతు,ఎడ్ల రమేష్,ఇప్పపల్లి రామచందర్,వివో నర్సింలు,సున్నాల రామచందర్,పెంటల చెన్నయ్య,జోగు రాములు,పెంటల చంద్రయ్య, జోగు శ్రీనివాస్,కుమ్మరి ఆటో ఆంజనేయులు,కర్నే నర్సింలు,గోటూరు వెంకటయ్య,పెంటల కేశవులు మరియు బంధుమిత్రులు బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనుచిత వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి

**యాలాల్ సెప్టెంబర్ 7 ప్రజా జ్యోతి**

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత, అవమానకర వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీని వెంటనే అరెస్టు చేయాలని తాండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉప్పలి నర్సిములు డిమాండ్ చేశారు. సోమవారం యాలాల మండల కేంద్రములో వారు మాట్లాడుతూ.... రాజ్యాంగబద్ధమైన స్థానంలో ఉంటూ,దళిత సామాజిక వర్గానికి చెందిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బాధ్యతారాహిత్యంగా మాట్లాడటం బిఆర్ఎస్ పార్టీ అహంకారానికి నిదర్శనమన్నారు. దళిత నాయకత్వాన్ని,భారత రాజ్యాంగ వ్యవస్థలను గౌరవించడం చేతకాక ఇలాంటి చౌకబారు విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు.



ఎమ్మెల్సీ తాతా మధు వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని, స్పీకర్ కు, దళిత సమాజానికి బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఎవరు వ్యవహరించినా కాంగ్రెస్ పార్టీ, తరఫున తగిన రీతిలో బుద్ధి చెబుతామని హెచ్చరిస్తున్నామన్నారు.

# దళిత బిడ్డ గడ్డం ప్రసాద్ కుమార్‌పై వ్యాఖ్యలు ఖండనీయం

రాజ్యాంగ పదవులను అవమానించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

జిల్లా ఉప సర్పంచ్ల ఫోరం గౌరవ అధ్యక్షులు ఏనుగుల శ్రీనివాస్



**ధారూర్, సెప్టెంబర్ 7 ( ప్రజా జ్యోతి)**: తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై ఎమ్మెల్సీ తాత మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు వికారాబాద్ జిల్లా ఉప సర్పంచ్ల ఫోరం గౌరవ అధ్యక్షులు ఏనుగుల శ్రీనివాస్ తెలిపారు. స్పీకర్ పదవికి ఉన్న గౌరవాన్ని, ప్రజాస్వామ్య విలువలను కించపరిచే విధంగా తాత మధు వ్యవహరించడం బాధాకరమని అన్నారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, స్పీకర్ కుటుంబ సభ్యులను ఉద్దేశించి అవమానకర వ్యాఖ్యలు చేయడం మరింత దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ విషయంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే శాసనమండలిలో తాత మధు సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగబద్ధమైన పదవులకు గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# శ్రీ ఏకాంబరి రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి.







**బషీరాబాద్ సెప్టెంబర్ 7 ప్రజాజ్యోతి** బషీరాబాద్ మండలంలోని నీళ్లపల్లి , జలాల్పూర్, ఇస్మాయిల్పూర్, గ్రామ అడవి ప్రాంతంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం దక్షిణ కాశీగా పేరు గాంచినశ్రీఏకాంబరేశ్వరరామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా రామలింగేశ్వర స్వామి వారిని సోమవారం రోజు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి వారికి ఆలయ కమిటీవారు అర్చకులు ఘనంగా శాలువ పూలమాలతో సన్మానించారు ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ అడవి ప్రాంతంలో సప్త కోణాల నడుమ వెలసిన శ్రీ ఏకాంబరి రామలింగేశ్వర స్వామి శ్రావణమాసం ముగింపు సందర్భంగా తాండూర్ నియోజకవర్గం కొడంగల్ నియోజకవర్గం బషీరాబాద్ మండలం వివిధ గ్రామాల నుంచి కర్ణాటక నుంచి భారీ ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకోవడం జరిగింది, రైతులందరికీ మంచి పంటలు పండి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరుకుంటున్నామని అన్నారు. ఈ సందర్భంలో ఆలయ కమిటీ చెందిన యువకులు ఎమ్మెల్యేను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో, ఆలయ కమిటీ చైర్మన్ పట్టోల్ల శ్రీనివాస్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ శంకర్ రెడ్డి,దేవాలయ పూజారులు ఆలయ కమిటీ సభ్యులు, సర్పంచ్ వేణుగోపాల్ రెడ్డి,గ్రామ పెద్దలు సుధాకర్ రెడ్డి,ముకిందం, సర్పంచ్ వెంకటేష్ మహారాజ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజ వర్ధన్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ చైర్మన్ చందర్ నాయక్ ,పెంటప్ప, శ్రీనివాస్, విష్ణువర్ధన్ రెడ్డి,గ్రామస్తులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహిద్దాం

గణేష్ మంటపాల నిర్వాహకులు పోలీసుల అనుమతి తీసుకోవాలి

మంటపాలు ఏర్పాటు చేసే ప్రాంత వివరాలు తెలియజేయాలి

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

ఊరేగింపులలో డీజేలు నిషేధం

తాండూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి

**తాండూరు, సెప్టెంబర్ 4, ప్రజా జ్యోతి:-** ఈ నెల 14 న జరుపుకునే వినాయక చవితి ఉత్సవాలను శాంతి యుత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులే కుండా నిర్వహించుకోవాలని తాండూర్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి నిర్వాహకులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూ ర్,బషీరాబాద్, యాలాల, పెద్దేముల్ మండలాల పరిధిలోని పలు గ్రామాలలో ఈ నెల 14న వినాయక చవితి వేడుకలు నిర్వహించనున్న నేపథ్యం లో గణేష్ మంటపాల నిర్వాహకులు ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో స్థానిక పోలీసుల సూచనలు,




నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. అదేవిదంగా మంటపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు ముందుగా పోలీసులను సంప్రదించి, మంటపం ఏర్పాటు చేసే ప్రాంతం వివరాలను తెలియజేసి అనుమతి పొందాలని సూచించారు. మంటపాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవా లని సూచించారు. అదేవి దంగా నిమజ్జనోత్సవం పూర్తయ్యే వరకు నిర్వాహకులు బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. ఆయా ప్రాంతాల వద్ద శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడకుండా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించా లని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవ్వరైనా వ్యవహరిస్తే అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. నిమజ్జనం చేసే రోజున పోలీసులను సంప్రదిస్తే ఏ విధమైన భద్రత చర్యలు చేపట్టాలో సూచనలు చేస్తామని చెప్పారు. ఊరేగింపు నిర్వహించే రోజున డీజే లు ఉపయోగించడం వంటి వాటికీ ఎట్టి పరిస్థితిలోనూ అనుమతి ఇవ్వడం లేదని నిబంధనల ప్రకారం పూర్తి నిషేధమని హెచ్చరించారు.